

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

2

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కడప

16

గురువారం 4 జనవరి 2018

ఉష్ణోగ్రత	గరిష్ఠం : 33	కనిష్ఠం : 17



పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, మంత్రులు, జిల్లా నేతలు తదితరులు

సీఎం పర్యటన చిత్రాలు మధ్య పేజీలలో

పులివెందులకు చంద్రన్న వరాల జల్లు



కుప్పం కంటే ముందు పులివెందులకు నీళ్లు ఇస్తామని సీఎం ఇచ్చిన హామీని అమలు చేశారు.

- మంత్రి దేవినేని ఉమ



పోలవరం పూర్తయితే మరిన్ని ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుంది.

-మంత్రి ఆదినారాయణరెడ్డి



2009 నుంచి 2014 వరకు చిత్రావతికి నీరు రాకపోతే అప్పుడు ఏమీ చేయలేని వారు, ఇప్పుడుమేం కష్టపడి పనులు చేసి చిత్రావతిలో 6.5 టీఎంసీల నీరు నిల్వ ఉంచితే ప్రాజెక్టులు మేమే పూర్తి చేశాం, మేమే నీరిచ్చాం అంటూ డప్పులు కొట్టుకుంటున్నారు.

- పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న సభకు హాజరైన జనం

- 1600 అదనపు పింఛన్లు మంజూరు
- రూ.41.33 కోట్లతో అభివృద్ధి పనులు
- కోల్డ్‌స్టోరేజీ ఏర్పాటు చేస్తా
- ప్రపంచంలో బెస్ట్ సంస్థలను తెస్తా
- బ్రహ్మాండమైన హార్టికల్చర్ హబ్‌గా మారుస్తా
- పులివెందుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 6లో

సంక్షిప్తం



మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు అందుకుంటున్న సుభద్రమ్మ

భవిత ఐఈఆర్‌టీకి ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డు

చెన్నూరు జనవరి 3 : స్థానిక ఐదవ వార్డు పాఠశాల భవిత కేంద్రంలో ఐఈ ఆర్‌టీగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సుభద్రమ్మ ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డు అందుకుంది. బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్శిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ తదితరులు ఆమెకు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో దేవేంద్రరెడ్డి

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెండ్లిమర్రి జనవరి 3 : పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కడప ఆర్డీవో దేవేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పాత సంగటిపల్లె, మొయిల్లకాల్వ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. పాతసంగటిపల్లెలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆర్డీవో మాట్లాడుతూ ఆర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. జన్మభూమిలో వచ్చిన ఆర్జీలను అధికారులు స్వీకరించి రశీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో మలిరెడ్డి, జడ్పీటీసీ భాస్కర్, మండల స్థాయి అధికారులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రారంభం

మొదటిరోజు అనంతపురం - ప్రకాశం జిల్లాలు

4-5వేల మందికి పైగా అభ్యర్థులు



ఎంపికకు హాజరైన అభ్యర్థులు



లాంగ్ జంప్ చేస్తున్న అభ్యర్థులు



జిగ్‌జాగ్ పద్దతిలో అభ్యర్థులు





పరుగుపందెంలో అభ్యర్థులు, పులప్స్ చేస్తున్న అభ్యర్థులు

కడప స్పోర్ట్స్, జనవరి 3 : ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు కడప నగరంలోని మున్సిపల్ మైదానంలో జోనల్ రిక్రూట్‌మెంట్, చెన్నై, గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ బుధవారం ప్రారంభం అయింది. జేసీ-2 శివారెడ్డి, స్టెప్‌సీఈవో మమత, ఆర్మీ అధికారుల అధ్యక్షతన మొదటి రోజు అనంతపురం, ప్రకాశంజిల్లాల సోల్జర్ జనరల్ డ్యూటీ కేటగిరిలో ఎంపికలు జరిగాయి. ఇందులో 4-5 వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారు. అభ్యర్థులకు సంబంధించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన జిరాక్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం ఫిజికల్ ఫిట్‌నెస్‌కు సంబంధించి ఎత్తు, బరువు, చెస్ట్, రన్నింగ్, జిగ్ జాగ్, వాకింగ్, లాంగ్‌జంప్ (పిచ్)లలో పరీక్ష నిర్వహించారు.

ఎంపికల విధానం : ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ బుధవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి ప్రారంభమై ఉదయం 10గంటల వరకు ప్రాధమిక, ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షించి, ఉదయం 10 నుంచి 2గంల వరకు విద్యార్హత సర్టిఫికెట్లను పరిశీలించారు.

తడబడిన అభ్యర్థులు : మంగళవారం రాత్రి డీఎఫ్‌ఏ మున్సిపల్ మైదానం సమీపానికి చేరుకున్న అభ్యర్థులు ఇతర జిల్లాల నుంచి రావడంతో సరైన భోజనం అందుబాటులో లేక ఫాస్ట్‌ఫుడ్ తినడం వల్ల అభ్యర్థులు ఫిట్‌నెస్ పరీక్షల్లో తడబడ్డారు. అయితే మిగిలిన రోజు పాల్గొనే అభ్యర్థులు రాత్రి సమయాల్లో ప్రొటీన్‌లు గల శక్తినిచ్చే ఆహారం తినడం వల్ల ఫిట్‌గా ఉంటారని గమనించాలి. లేని పక్షంలో అభ్యర్థులు ఎంపికల్లో వెనుదిరగక తప్పదు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, సీఐ భాస్కర్ రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకొండ్రాయుడు, సిబ్బంది, ఎలక్ట్రిసిటి, మున్సిపల్ సిబ్బంది, స్టెప్ మేనేజరు సుబ్బరాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత ఛైర్మన్‌నని ప్రోటోకాల్ పాటించడం లేదు

- కావాలనే అగౌర పరుస్తున్నారు
- జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలి
- లేకపోతే అంబేద్కర్ విగ్రహం ఎదుట దీక్ష
- అప్పటికీ స్పందించకపోతే ఆమరణ దీక్ష
- విలేకరుల సమావేశంలో జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి హెచ్చరిక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి

కడప రూరల్, జనవరి 3: దళిత ఛైర్మన్‌నని తన విషయంలో జిల్లా యంత్రాంగం ప్రోటోకాల్ పాటించకుండా అగౌరవపరుస్తోందని జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి మండిపడ్డారు. బుధవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనవరి 3న చేపట్టిన గండికోట శ్రీ పెంచికల బసిరెడ్డి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ విషయమై జిల్లా యంత్రాంగం ముద్రించిన ఆహ్వాన పత్రికలో జడ్పీ ఛైర్మన్ హోదాలో ఉన్న తన పేరును చివరన 23వ స్థానంలో ముద్రించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తన పేరును ఎక్కడ ఉంచాలో అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. తనకు ఆహ్వాన పత్రిక అందలేదని ప్రకటన ద్వారా పత్రికల్లో వెలువరించిన మేరకు ఆహ్వాన పత్రికను ప్రారంభం రోజు అయిన బుధవారం ఉదయం 7 గంటలకు తనకు ఎర్రగుంట్ల తహసీల్దార్ తెచ్చి ఇచ్చారే కానీ లేకపోతే అది కూడా అందేది కాదన్నారు. ఇలా తనను కావాలనే ప్రోటోకాల్ విషయంలో అవమానపరుస్తూ మనస్థాపానికి గురి చేస్తున్నట్లు భావిస్తున్నానన్నారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం నాకు ఇవ్వవలసిన గౌరవం ఎందుకు ఇవ్వడం లేదో...ఇలా ఎందుకు చేస్తున్నారో జిల్లా యంత్రాంగం 4వ తేదీ లోపు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 5వ తేదీ (శుక్రవారం నాడు) కడప నగరం కొత్తబస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దీక్ష చేపడతానని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే ఆమరణ దీక్షకు దిగుతానన్నారు. గతంలో కూడా పలుమార్లు ప్రోటోకాల్ విషయంలో అగౌరవపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణ శాఖలో హిజ్రాకు ఉద్యోగం



రఘునాథరెడ్డికి బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్న జానకి

కడప, మారుతీనగర్ : సమాజంలో హిజ్రాలు గౌరవంగా జీవించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి ఉద్యోగ నియామకాలు, పెన్షన్లు, ఇళ్ల పట్టాలు, రేషన్‌కార్డులు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా కడపలో మొట్టమొదటిసారిగా పెనుగొండ శివ ఉరఫ్ జానకికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఉద్యోగం ఇచ్చారు. ఈ మేరకు నియామకపత్రాన్ని జి.రఘునాథరెడ్డి కన్సల్టెన్సీ సర్వీసెస్ అధినేత జి.రఘునాథరెడ్డి నియామకపత్రాన్ని బుధవారం జానకికి అందచేశారు. పులివెందులలో జరిగిన జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా కడపలో హిజ్రాకు ఒక ఉద్యోగాన్ని ఇచ్చామని ఇదే విషయాన్ని ప్రకటించారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. బుధవారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వస తి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు :** జనవరి 9వ తేదీన 80, 10న 360, 11న 130, 21న 200, 22న 360 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.
- **రూ.100 రూములు :** ఫిబ్రవరి 14న 67, 15న 57, 21న 40, 27న 46, 28న 90 రూములు ఖాళీ వున్నాయి.

రూ.500 రూములు : ఫిబ్రవరి 14న 2, 15న 2, 27న 6, 28న 12, మార్చి 1న 65 ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో :** జనవరి 31న తేదిన 11, ఫిబ్రవరి 1న 17, 5న 4, 8న 14, 13న 17 ఖాళీగా వున్నాయి.

నగర చిత్రం

సేద్యపు కమతాల్లో 'తెల్ల' కలువలు





కడప నగర శివారులోని పొలాల్లో ఆహారం కోసం వాలిన కొంగలు రోడ్డుపై వెళతున్న వారిని ఆహ్లాదపరుస్తున్నాయి. **ఫొటో : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, కడప**



మాట ఇచ్చాం.. నెరవేర్చాం...

» ఒక్క మొక్కనూ ఎండనివ్వం » తలసరి ఆదాయంలో లింగాలకు మొదటిస్థానం
» రాయలసీమకు 123 టీఎంసీలు అందించాం » పార్నపల్లె చిత్రావతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

లింగాల, జనవరి 3: పులివెందుల ప్రాంతంలో ఒక్క మొక్కనూ ఎండిపోనివ్వమని మాటిచ్చాం. ప్రస్తుతం దాన్ని నెరవేరుస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిరునవ్వుతో వివరించారు. బుధవారం ఆయన లింగాల మండలం పార్నపల్లె వద్దనున్న చిత్రావతి జలాశయం ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పట్టిసీమ, శ్రీశైలం నుంచి పులివెందుల ప్రాంతానికి సాగునీరు సరఫరా చేసి చీనీ, అరటి తోటలు ఎండిపోకుండా కాపాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. కార్యక్రమానికి ముందుగా శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమ, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి సభ వద్దకు చేరుకోగానే పార్నపల్లె గ్రామ మహిళలు చంద్రబాబుకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ఫొటో ప్రదర్శన, చిత్రావతికి వచ్చే ప్రాజెక్టుల నమూనా, గండికోట నుంచి చిత్రావతికి వచ్చే నీటిని పరిశీలించి సంప్రదాయపద్ధతిలో పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. అనంతర సభలో ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో ఉద్యానవన పంటలు సాగులో ఉన్నాయి. అయితే వీటికి సాగునీరు అందించేందుకు 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను మొదలు పెట్టారు. ఇన్నాళ్లకు ఆయన కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏటా ఇక్కడికి నీరు ఇచ్చి సాగులో ఉన్న చీనీ, అరటి పంటలను కాపాడుకుంటూ వస్తున్నాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయంలో లింగాల రూ. 3.92లక్షలతో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇక్కడి భూములు ఎటువంటి పంటలనైనా పండించేందుకు అనువుగా ఉన్నాయన్నారు. సీమలో ప్రాజెక్టు పనులు మొదలుపెడితే అడుగడుగునా అడ్డుపడ్డారు. అయినా వెనక్కి తగ్గలేదు. కాల్వ వద్ద, ప్రాజెక్టుల వద్ద నిద్ర చేసి పనులు పూర్తిచేయించాను. ఏడాదిలోపు పట్టిసీమ పూర్తిచేసి గోదావరి నుంచి రాయలసీమకు 123టీఎంసీల నీటిని సరఫరా చేశామన్నారు. అప్పట్లో కోర్టుకెళ్లి అడ్డుపడిన వారిని, మొండికేసిన కాంట్రాక్టర్లను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి పనులు పూర్తిచేయించాం. పట్టిసీమ పూర్తిచేసి కడపకు 40టీఎంసీలు తీసుకొచ్చాం. జీఎన్ఎస్ఎస్‌కు 17.5టీఎంసీ, కేసికెనాల్‌కు 7.5టీఎంసీ, తెలుగుంగకు 12.5టీఎంసీ, గోరుకల్లుకు 6.9టీఎంసీ, అవుకు 2.3టీఎంసీ, గండికోటకు 8.2టీఎంసీ, పైడిపాళెంకు 3.5టీఎంసీ, మైలవరానికి 6.3టీఎంసీ, చిత్రావతికి 4.9టీఎంసీ, వెలిగొండకు 10.9టీఎంసీ, బ్రహ్మసాగర్‌కు 8.4టీఎంసీ, వామికొండకు 0.5టీఎంసీల నీటిని నిల్వ ఉంచాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తానని, కోస్తాకంటే ఇక్కడ ఆదాయం వచ్చేవిధంగా తయారుచేస్తానని అప్పట్లో చెప్పాను. ప్రస్తుతం చిత్రావతికి 5 లిఫ్టుల ద్వారా గండికోట నుంచి నీరు తీసుకొస్తున్నాం. పట్టిసీమ ప్రాజెక్టుతో నీరు ఎక్కడకు వచ్చిందని కొందరు అన్నారు. ఇప్పుడు వచ్చిన నీరు చరిత్రలో చిత్రావతిలో ఎప్పుడైనా చూశారా అని సభకు వచ్చిన వారిని అడిగారు. ఇక్కడకు నీరు ఇచ్చాం, కొత్త కోల్డ్‌స్టోరేజీలు ఇస్తాం, ప్రపంచంలో ఉండే మంచి మంచి కంపెనీలను ఇక్కడకు తీసుకొస్తాం. ఇంత వరకు పులివెందులలో టీడీపీని గెలిపించలేదు, అయినా నేను ఏనాడు బాధపడలేదు. ఇప్పుడు అభివృద్ధి పనులే ఏనాటికైనా పులివెందులలో సతీష్‌రెడ్డిని గెలిపిస్తారని ఆశిస్తున్నాను.



పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్న చిత్రావతి నీరు

పనులు పూర్తిచేయించాలి : సతీష్‌రెడ్డి

లింగాల కుడికాల్వ పనులు ప్రస్తుతం కొన్ని చోట్ల సిమెంటు లైనింగ్ లేక నీరు కిందిభాగానికి వెళ్లడం లేదు. కాల్వ పనులు పూర్తయ్యేందుకు తగిన నిధులు కేటాయిస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలుచేసిన వారవుతారని ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి సతీష్‌రెడ్డి అన్నారు. 2009 నుంచి 2014 వరకు చిత్రావతికి నీరు రాకపోతే అప్పుడు ఏమీ చేయలేని వారు, ఇప్పుడుమేం పనులు చేసి చిత్రావతిలో 6.5టీఎంసీల నీరు నిల్వ ఉంచితే ప్రాజెక్టులు మేమే పూర్తిచేశాం, మేమే నీరిచ్చాం అంటూ డప్పులు కొట్టుకుంటున్నారన్నారు. గెలిపించిన ప్రజలను వదలి ఓదార్పుయాత్ర, సంకల్ప యాత్ర అంటూ దొంగయాత్రలు చేస్తున్నావ్. ఈ రోజు నేను వైసీపీ నేతలను పిలుస్తున్నాను, పైడిపాళెంకు వచ్చినీటిని ఎవరిచ్చారో చర్చకు రావాలన్నారు. రైతులకు రుణమాఫీ కాదని అబద్దాలు చెబుతున్న జగన్, పులివెందుల నియోజకవర్గంలో 65వేల మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదా అని ప్రశ్నించారు. చిత్రావతి కింది భాగాన ఉన్న ఏటికి ఏటా 0.5టీఎంసీ నీటిని విడుదల చేసే విధంగా సీఎం జీఓ విడుదల చేయాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి సభ విజయవంతం

» పులివెందుల కార్యకర్తల్లో నూతనోత్సాహం » జన్మభూమికి భారీగా జనం భారీగా బైకుర్యాలీ
» వీధుల్లో చిందులేసిన కార్యకర్తలు





కాంబల్లె సర్పంచు బి. ఉమాదేవి ఆధ్వర్యంలో జన్మభూమి సభకు తరలివస్తున్న జనసమూహం, పులివెందుల ప్రజలు, అభిమానులు



పులివెందుల టౌన్, జనవరి 3: పులివెందులలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టిన జన్మభూమి - మాఊరు గ్రామసభ విజయవంతమైంది. స్థానిక ధ్యాన్‌చాంద్ క్రీడా మైదానంలో జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు అధ్యక్షతన 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరయ్యారు. గ్రామసభకు ముఖ్యమంత్రి హాజరవుతున్నారని టీడీపీ నేతలు ఏర్పాట్లు చేశారు. అందుకు తగ్గట్లే సభకు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. చంద్రబాబునాయుడు సభ 2గంటలకు ప్రారంభం కానుండగా జనం 11 నుంచే మైదానంలోకి తరలివచ్చారు. పులివెందుల ప్రాంతీయులు, పరిసర ప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. ఉదయం 11 నుంచి వేదిక వద్ద వేచి ఉన్న జనం ముఖ్యమంత్రి సభ 4:45గంటలకు ముగిసేవరకు ఓపిగ్గా అక్కడే ఉండడం విశేషం. పులివెందుల పట్టణంలో కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీలు చేపట్టి, ఉత్సాహంగా చిందులు వేస్తూ ఆనందంతో మునిగి తేలారు. పట్టణంలో చంద్రబాబు సభ భారీగా విజయవంతం కావడం కార్యకర్తలు, నేతల్లో ఆనందం కనిపిస్తోంది. నియోకవర్గ ఇన్‌చార్జి, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి సీఎం సభ విజయవంతం కోసం కొద్దిరోజులుగా పులివెందుల్లోనే మకాం వేసి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారిక కార్యక్రమం కావడంతో జిల్లా అధికారులు కూడా ఈ కార్యక్రమంపై దృష్టిపెట్టారు. సభకు వచ్చిన వారిలో మహిళలు పెద్దసంఖ్యలో కనిపించారు. గతేడాది జనవరి 11న పులివెందుల నియోజకవర్గంలోని పైడిపాళెంకు వచ్చిన చంద్రబాబు అప్పుడు గండికోట ఎత్తిపోతల నుంచి పైడిపాళెంకు నీటిని విడుదల చేశారు. ఏడాదికి తిరిగి పులివెందులకు వచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు గండికోట నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఎత్తిపోతల పథకం నుంచి వస్తున్న నీటిని పరిశీలించి జలహారతి ఇచ్చారు. కృష్ణాజలాలు జిల్లాకు రావడం పులివెందుల ప్రాంతానికి రావడంతో ఇక్కడి వాసుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతేడాది పైడిపాళెంకు వచ్చినప్పుడు ఆనందం వ్యక్తమైనా వచ్చే ఏడాది కూడా ఈ ప్రాజెక్టుకు, ఈ ప్రాంతానికి నీరిస్తే ఆయనపై నమ్మకం ఏర్పడుతుందని మాట్లాడుకోవడం జరిగింది. గతేడాది కంటే ఎక్కువగా పైడిపాళెంకు 3.4టీఎంసీలు నీరు ఇవ్వడం, చిత్రావతికి కూడా 4.8టీఎంసీల నీరు రావడంతో పులివెందుల వాసుల్లో కృష్ణాజల ఆనందం కనిపించింది. ఇందుకుతోడు పులివెందుల నియోజకవర్గానికి ఈ పర్యటనలో అదనంగా 1600పింఛన్లు ప్రకటించడం, నియోజకవర్గంలో రూ. 41.33కోట్ల అభివృద్ధి పనులు అక్కడికక్కడే ప్రకటన చేయడంతో ఇక్కడి వాసుల్లో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

భారీ పోలీస్ బందోబస్తు

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరవుతున్న జన్మభూమి గ్రామసభ కార్యక్రమానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా పోలీసులు పులివెందులకు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 1000 మంది పోలీసులు ఈ బందోబస్తులో పాల్గొన్నారు. పట్టణ చుట్టుపక్కల ఉన్న రింగు రోడ్డు వద్ద నుంచే పోలీసులను మోహరించారు. ముఖ్యమంత్రి సభ జరిగే సమయం దగ్గరపడేకొద్దీ వాహనాలను రూటు మళ్లిస్తూ వచ్చారు. ముద్దనూరు రోడ్డులో 11 గంటల నుంచే వాహనాలను నిలిపేశారు. సభ స్థలంలో కూడా పోలీసులు అడుగడుగునా మోహరించారు. రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, దేవినేని ఉమ, ఎమ్మెల్యేలు మేడా మల్లికార్జునరెడ్డి, జయరాములు, ఎమ్మెల్సీలు బీటెక్‌రవి, రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, రమేష్‌రెడ్డి, వీరశివారెడ్డి, బ్రహ్మయ్య, పౌర సరఫరాల శాఖ ఛైర్మన్ లింగారెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి (వాసు), టీడీపీనాయకత్వ శిక్షణా శిబిర డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, విశ్వనాథనాయుడు, దుర్గాప్రసాద్, పీరయ్య, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ, ఏఎస్పీ కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, డీటీసీ బసిరెడ్డి, డీఈఓ శైలజ, హేమాద్రిరెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహబూబ్‌బాష, భాస్కర్‌రెడ్డి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట

జనసేన కార్యాచరణపై సమీక్ష



రాజంపేట, జనవరి.3 : నియోజకవర్గ జనసేన సమావేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన భవిష్యత్తు కార్యచరణపై నాయకులు కె.వెంకటయ్య, శివకుమార్, గల్లా మణిలతో చర్చించారు. జిల్లా సేవాదల్‌నేత రంజిత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



ఉరితాడు వేసుకొని నిరసన తెలుపుతున్న కార్మికులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఉరితాడుతో నిరసన

రాజంపేట టౌన్, జనవరి.3 : సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు బుధవారం ఉరితాడు మెడకు తగిలించుకుని నిరసన తెలియజేశారు. రాజంపేట విద్యుత్ డీఈ ఆఫీసు వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఉరితాడుతో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్, యూఈఈయూ డివిజన్ కార్యదర్శి ఇ.శ్రీహరి, యూఈసీడబ్ల్యూయూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు డి.సుధాకర్, పి.బాలకృష్ణలు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి నేరుగా జీతాలు ఇవ్వాలని, అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు 10లక్షలు బీమా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు జి.చంద్రారెడ్డి, కె.అమర్‌నాథ్‌రాజు, ఎం.రాజా, శివ, మల్లికార్జునరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సుబ్బరాయుడు, మధు, రామచంద్ర, శివ, కుమారస్వామి, లక్ష్మీరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.



జగన్‌ను కలిసిన ఎంపీపీ

సుండుపల్లె, జనవరి3: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం చిత్తూరు జిల్లా కలికిరి వద్ద నిర్వహిస్తున్న ప్రజా సంకల్పయాత్రలో ఎంపీపీ యర్రపురెడ్డి అజంతమ్మ కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా సుండుపల్లె- రాయచోటి డబుల్‌రోడ్డును ఏర్పాటు చేయాలని, అలాగే పించా గేట్లు లీకేజీ అయి ఆయకట్టు దారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జెడ్పీటీసీ హకీంసాబ్, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, చింటురెడ్డి, బాబురెడ్డి, సంజీవరెడ్డి, క్రిష్ణంరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి చంద్రబాబు ఒకే ఒక్కరు

» జన్మభూమి నోడల్ అధికారి, ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి

ఓబులవారిపల్లె, జనవరి.3 : రాష్ట్రాభివృద్ధిలో ఏ మాత్రం వెనుకబడుగు వేయక సంక్షేమ పథకాల అమలులో తనకెవరూ సాటెవ్వరు సాటి రాకూడదన్న సంకల్పంతో రోజూ 18గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకే ఒక్కరని జన్మభూమి-మాఊరు గ్రామ సభలో నోడల్ అధికారి, ఏపీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు. ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం ప్రాధమిక పాఠశాలలో జరిగిన జన్మభూమి 5వ విడత గ్రామసభలో పరిశీలకుడిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి కొత్త రాజధాని ఎంపికయ్యేందుకు అవసరమయ్యే భూములు 40వేల ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాల మెరుగు పరుచుటకు సంక్షేమం పాటిస్తూ అభివృద్ధిలో రాష్ట్రం ముందుకు దూసుకుపోయేలా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రస్తుతం వారం రోజులలోపు మంజూరువుతూ నేరుగా బాధితుని బ్యాంకు అకౌంట్‌లో పడేట్లు ఏర్పాట్లు చేశారన్నారు. ఎన్.టి.ఆర్ వైద్య సేవల ద్వారా 100 రకాల వ్యాధులకు పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతున్నారన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరం ఉన్న చోటు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. దీంతో పాటు సామాజిక బాధ్యతగా ఏపీఎండీసీ ఆసుపత్రి ద్వారా వైద్యసేవలు విస్తరిస్తామన్నారు. బొమ్మవరం పాఠశాలకు డెస్కులు, ఆటస్థలం చదునుకు సుముఖత వ్యక్తం చేశారు. అంతకు ముందు ఉచిత పశువైద్య శిబిరంలో గొర్రెపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం సంక్రాంతి కానుకలు, కొత్త గా మంజూరైన రేషన్‌కార్డులు పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చేసిన దేశభక్తి నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రమణయ్య, ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, మండల ఉపాధ్యక్షు డు గునిపాటి చెన్నరాయుడు, ఎంపీటీసీ చెంగల్‌రాజు, తహశీల్దార్ నరసింహులు, స్పెషల్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి, ఏపీఎండీసీ జనరల్ మేనే జర్ కేధార్‌నాథ్‌రెడ్డి, ఎస్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





గ్రామసభలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ వెంకయ్యచౌదరి, సంక్రాంతి చంద్రన్న కానుకలు అందజేస్తున్న నోడల్ ఆఫీసర్

జన్మభూమి అధికారులకు నోడల్ ఆఫీసర్ వార్నింగ్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాల్సిన మండల స్థాయి అధికారులు రాకపోవడం గమనించిన నోడల్ అధికారి విధులకు నిర్లక్ష్యంగా వస్తే తగదని వార్నింగ్ ఇచ్చారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

రేషన్‌కార్డుల కోసం అధికారుల నిలదీత



కొత్తపేట గ్రామసభలో రేషన్‌కార్డుల కోసం అధికారులను నిలదీస్తున్న మహిళలు

పుల్లంపేట, జనవరి.3 : మండల పరిధిలోని దళవాయిపల్లె, కొత్తపేట పంచాయతీల్లో బుధవారం సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో రేషన్‌కార్డులు దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయకపోవడంపై అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. దళవాయిపల్లెలో 17రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోగా 17వాటికి ఆర్‌సీ నెంబర్లు వచ్చినా కేవలం రెండు మాత్రమే గ్రామసభల్లో పంపిణీ చేయడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కొత్తపేట పంచాయతీలో 41 రేషన్‌కార్డులలో 27కార్డులు మంజూరు కావడంతో శ్రీరాములపేట మహిళలు అధికారులను నిలదీశారు. ఈ రెండు గ్రామసభల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు, వృద్ధులు హాజరై కొత్తగా రేషన్‌కార్డులు పంపిణీ చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.

దళవాయిపల్లె గ్రామసభలో కలగట్ల హసీనా అనే మహిళ తాను పదమూడేళ్ళుగా రేషన్‌కార్డుకు దర ఖాస్తు చేసుకుంటున్నా ఇంత వరకు వచ్చింది లేదన్నారు. సొంత ఇళ్ళు కూడా లేదని, రేషన్ కార్డు లేకపోతే నేనేమి చేయాలన్నారు. నాగూర్‌హుస్సేన్ అనే మహిళ మూడుసార్లుగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ మంజూరు కాలేదన్నారు. ఇదే గ్రా మానికి చెందిన చించాకుల అయ్యవారమ్మకు రేషన్‌కార్డు ఉన్నా నాలుగేళ్ళుగా ఆకార్డుకు బి య్యం ఇవ్వడం లేదన్నారు. ప్రతి జన్మభూమి లో వస్తుందని చెబుతారే కానీ తీరా జన్మభూ మికి వస్తే నిరాశతో వెనుతిరగాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహశీ ల్దార్ గౌరీశంకర్ మాట్లాడుతూ 2వ విడతలో అందరికీ రేషన్‌కార్డులు మంజూరవుతాయన్నారు. ఈ గ్రామసభల్లో స్పెషల్ ఆఫీసర్ సుబ్రమణ్యం, ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, తహశీల్దార్ గౌరీశంకర్, మండల టీడీపీ ఇన్‌చార్జి లింగుట్ల వెంకటరమణయ్యనాయుడు, తెలుగుయు వత అధ్యక్షులు ఆరే సుధాకర్‌నాయుడు, మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సుండుపల్లెలో కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

సుండుపల్లె, జనవరి3: ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయమని స్పెషలాఫీసర్ రంగయ్య, తహసీల్దార్ సుబ్రమణ్యం రెడ్డిలు పేర్కొన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధ వారం పొలిమేరపల్లె, బీజీరాచపల్లెలో సర్పంచు సుబ్బమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పా టు వారికి కావాల్సిన మౌలిక సదు పాయాలు అందిస్తుందన్నారు. అనం తరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ముడుంపాడు గ్రామంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు బల రామరాజు, మహేశ్వర్‌రాజు, పంచాయ తీ కార్యదర్శి సురేష్, పీఆర్‌జేఈ ప్రభాకర్‌రాజు, గ్రామ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

ఒంటిమిట్ట, జనవరి.3 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద లు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణయ్య సూచించారు. మండలంలోని గంగపేరూరులో బుధవారం సర్పంచ్ కట్టా నారాయణ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి పేదకుటుంబానికి ఎన్.టి.ఆర్ పక్కా గృహం, రేషన్‌కార్డులు అందించడం జరుగుతోందన్నారు. అలాగే ప్రతి ఇంటికి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెప్పారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో వెంకటప్రసాద్, ఎంపీటీసీ శ్రీదేవి, టీడీపీ నాయకులు బొబ్బిలి రాయుడు, సుధాకర్‌రాజు, బిల్లా లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.



సీఎంను కలిసిన టీడీపీ మహిళాధ్యక్షురాలు

రాజంపేట, జనవరి.3 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి కడప హెలిప్యాడ్ దగ్గర కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మహిళల ఎదుగుదలకు, మహిళల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎంను కలిసి అడగడం జరిగిందని ఆమె తెలిపారు.

రాజంపేట

సంక్షిప్తం



రాజంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి తీవ్రగాయాలు

రాజంపేట టౌన్, జనవరి.3 :పట్టణ శివారులో మునక్కాయపల్లె క్రాస్ రోడ్డు వద్ద బుధవారం ఏపీ04డిఎన్9717 అనే నెంబరు గల స్కూటీని ఏపీ04ఏజీ7740 అనే నెంబరు గల స్కూటర్ ఢీకొనడంతో దొమ్మిరాజు మాధవి అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిందని మన్నూరు ఎస్ఐ మహేష్ తెలిపారు. మండల పరిధిలోని మిట్టపల్లెకు చెందిన మాధవి రాజంపేట వైష్ణవి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నదని, బుధవారం కాలేజీకి తన స్కూటీలో వస్తూ ఉండగా పుల్లంపేట నుంచి రాజంపేట మీదుగా బైకుపై వెంకటేష్ అనే వ్యక్తి వచ్చి మునక్కాయపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఢీకొన్నారని, దీంతో మాధవి కింద పడి తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన స్థానికులు రాజంపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారన్నారు. అక్కడికి చేరుకున్న వైష్ణవిడిగ్రీ కళాశాల అధినేత పోలా వెంకటరమణారెడ్డి తమ కళాశాల విద్యార్థిని చూసి వెంటనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి కొంత ఆర్థిక సాయం చేసి తిరుపతికి పంపించారు.

రాజంపేటలో ఎంఆర్‌పీఎస్ ఉపవాస దీక్షలు

రాజంపేట, జనవరి.3 : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ మందకృష్ణమాదిగ చేపట్టిన ఉపవాస దీక్షకు మద్దతుగా రాజంపేట పాతబస్టాండులో ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు వెలగచెర్ల శివయ్యమాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఉపవాస దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా శివయ్య మాదిగ మాట్లాడుతూ 24సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న విషయం తెలుగు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలుసని, అయినప్పటికీ ఎస్సీ వర్గీకరణలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు వెంకటేష్‌మాదిగ, పోగు సుబ్బయ్య, మురళీ, రామకృష్ణయ్య, కత్తి కొండయ్య, జడమధు, రాజేష్, హరి, పుల్లయ్య, వినోద్‌కుమార్, రాజా, జయరామయ్య, బాబు, వంశీ తదితరులు ఉపవాస దీక్షలో పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రధాత సావిత్రిభాయిపూలే..

రాజంపేట టౌన్, జనవరి.3 : మహిళా ఉపాధ్యాయులకు స్ఫూర్తిప్రధాత సావిత్రిభాయిపూలే అని రాష్ట్ర కథానిలయం అధ్యక్షుడు అబ్బిగారి రాజేంద్రప్రసాద్ అన్నారు. సావిత్రిభాయి పూలే జన్మదినం సందర్భంగా సరస్వతిపురం పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆమె స్త్రీవిద్య, సమాజ సేవ కోసం ఎంతో కృషి చేశారన్నారు. ధర్మశాస్త్రలను పాటించకుండా స్త్రీలకు అంటరానివారికి విద్యనేర్పుతున్నందుకు ఆమెను సమాజం నుంచి వెలివేయాలని మన ధర్మవాదులు పట్టుబట్టినా ఆమె ధైర్యంగా ముందుకు వెళ్ళారన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ పిల్లి రామకృష్ణ, ఉపాధ్యాయులు ఎస్.రామలక్షుమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, రామ్మోహన్, మైనారిటీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

రీజెన్సీ నలందాలో..

రాజంపేట టౌన్, జనవరి.3 : సావిత్రిభాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రీజెన్సీ నలందా పాఠశాలలో సీఏవో సబ్బినేని ప్రవీణ్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో మహిళాఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఏవో మాట్లాడుతూ సావిత్రిభాయిపూలే విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి దేశం గర్వించదగ్గ మహిళగా నిలిచారన్నారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్‌బాబు, పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాజేంద్రప్రసాద్

మందపల్లె హైస్కూల్‌లో..

రాజంపేట రూరల్, జనవరి.3 : మండల పరిధిలోని మందపల్లె జెడ్పీహైస్కూల్‌లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం ఏ.వి.భాస్కర్ రాజు అధ్యక్షతన సావిత్రిభాయిపూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. అనంతరం మాజీ డిప్యూటీ డీఈవో కృష్ణకుమార్ మాట్లాడుతూ మహిళలు బాగా చదువుకొని వారి ఇంటిని, గ్రామాన్ని తద్వారా దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.చంగల్‌రాజు, జిల్లా కౌన్సిలర్ ప్రతాప్‌దేవవర్మ, మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మందపల్లెలో సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎన్జీవో హోమ్‌లో పూలే జయంతి

రాజంపేట, జనవరి.3 : ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోమ్‌లో సావిత్రిభాయి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి వక్తలు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ సామాజిక విప్లవకారిణి కవియిత్రి సంస్కర్త సావిత్రిభాయిపూలే అన్నారు. కార్యక్రమంలో కవలకుంట్ల పాపయ్య, ఎన్.రాజయ్య, శ్రీనివాసులు, నందకిషోర్, ధర్మరాజానాయక్, సురేంద్ర, బాబు, కృష్ణయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



రీజెన్సీనలందాలో మహిళా దినోత్సవం దృశ్యం

ప్రజా సంక్షేమమే జన్మభూమి లక్ష్యం



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ రమణారెడ్డి

రాజంపేట టౌన్, జనవరి.3 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఉర్దూ హైస్కూల్‌లో 3, 4వవార్డులకు సంబందించి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని కమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ పేదరికం ఆర్థిక అసమానతలు లేని సమా జం ఏర్పాటే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్ ఆచారి మాట్లాడు తూ ప్రజలు కావాల్సిన సదుపాయాలన్నీ సీఎం చంద్రబాబునాయుడు కల్పిస్తున్నారన్నారు. ముందుగా గర్భిణులకు, చిన్నారులకు పోషకా హారాలను అందించారు. అనంతరం రేషన్‌కా ర్డు, పెన్షన్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమం లో డీఈ శ్రీనివాసులు, ఏఈ మోహన్, టౌన్‌ప్లానింగ్ అధికారి బాలాజీ, సూపర్‌వైజర్ శారదాంబ, డాక్టర్ సానె శేఖర్, డాక్టర్ శివకు మార్, పశుసంవర్ధక శాఖ డాక్టర్ తేజశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వడ్డె రమణ, జన్మభూమి కమిటీ మెంబర్లు టీడీపీ పట్టణా ధ్యక్షుడు సంజీవ రావు, కార్యదర్శి మనబోలు వెంకటసుబ్బయ్య, సూరి, హరి, కుమారస్వామి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

-అలాగే మన్నూరులో నీటి సంఘం అధ్యక్షుడు ఇడిమడకల కుమార్, కటారు సుబ్బరామిరెడ్డి అధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా చంద్రన్న సంక్రాంతి కానులకలను పంపిణీ చేశారు.

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలి



విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో వీరబ్రహ్మం

సిద్దవటం, జనవరి.3 : జన్మభూమి ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధించాలని రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిలు కృషి చేస్తున్నారని మండలంలోని టక్కోలు గ్రామంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో అయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు అయితే ప్రతి నవజాతి శిశువుకు కావాల్సిన ఎన్.టి.ఆర్ బేబీకిట్‌ను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. తహశీల్దార్ చంద్రశే ఖర్‌రెడ్డి, ఈవోఆర్‌డి సోమశేఖర్‌రెడ్డిలు మాట్లాడారు. టక్కోలు ఎంపీటీసీ సభ్యులు నాగమునిరెడ్డి, ఆర్డీవో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అలాగే మాచుపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ఆర్డీవో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ ఉపాధ్యా యులు మాచుపల్లెలో పలురకాల పౌష్టిక ఆహార శిబిరాలు ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్ జిల్లా రీసోర్స్ పర్సన్ సురేష్‌బాబు, ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారావు, ఎంపీడీవో జయసింహ, మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లు సంజీవరెడ్డి, ఎంపీపీ ఆర్.నరసింహారెడ్డి, సర్పంచ్‌లు పద్మావతి, వి.రాజా, సింగిల్‌విండో డైరెక్టర్ బాలిరెడ్డి, ఎంఈవో హేమలత, హెచ్‌ఎం సుధాకర్, విస్తరణ అధికారి సుధీర్‌కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

అలరించిన శాస్త్రీయ నృత్యప్రదర్శన

సిద్దవటం, జనవరి.3 : మండల పరిధిలోని మాధవరం-1 వెంకటేశ్వరపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల శాస్త్రీయ నృత్యప్రదర్శన అలరించింది. మండలంలోని మాచుపల్లె గ్రామంలో బుధవారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సుచిత్ర చక్కగా శాస్త్రీయ ప్రదర్శన చేసినందుకు ప్రత్యేక అధికారి వెంకటసుబ్బారావు 500రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

సినిమాగైడ్

రాజంపేట

సమద్ :మళ్లీ రావా

సుదర్శన్ :హల్లో..

పీవై : 2 కంట్రీస్

బీఎస్: ఒక్క క్షణం

ఎన్ఎస్ఆర్: ఎమ్.సి.ఎ (మిడిల్ క్లాస్ అబ్బాయి)






ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రాలు ఇచ్చి మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి, కస్తూరి విశ్వనాథనాయుడు, జీవీఎన్ నాయుడు

పులివెందులకు చంద్రన్న వరాలు

పులివెందుల సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



హిజ్రాలకు చెక్కును అందచేస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో సతీష్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి



పార్నపల్లె వద్ద జరిగిన సభలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, పక్కన ఎస్.వి.సతీష్‌రెడ్డి

పులివెందుల, జనవరి 3: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పులివెందులకు వరాల జల్లు కురిపించారు. బుధవారం పులివెందుల్లోని ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అహర్నిశలు కష్టపడుతున్నానన్నారు. పులివెందుల్లో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికే 2 వేల పింఛన్లు ఇస్తున్నామని, మరో 1600 పింఛన్లు అవసరమని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్ రెడ్డి కోరారన్నారు. ఈ 1600 పింఛన్లను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే పులివెందుల తాగునీటి అవసరాల కోసం రూ. 7.31 కోట్లు అవసరమని అడిగారని, దీనిని కూడా మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే భూగర్భ డ్రైనేజీ వందశాతం పూర్తవడానికి రూ.6.4 కోట్ల నిధులు కావాలని కోరారన్నారు. ఆ నిధులు కూడా మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే రూ. 3.87 కోట్లు మరుగుదొడ్లకు అవసరమన్నారు. అలాగే 155 కిలోమీటర్ల మేర సీసీరోడ్లు నిర్మించామని, అందుకు రూ. 18.18 కోట్లు ఖర్చు చేశామన్నారు. అలాగే ఇండోర్ స్టేడియంకు రూ. 3 కోట్లను మంజూరు చేశామన్నారు. పులివెందుల అభివృద్ధి కోసం రూ.41.33 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. ఎవరో అడిగారని, ఏదో చెప్పారంటే నేను చేయనన్నారు. ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే కష్టపడతామన్నారు. ఒకవేళ ఏదైనా మా దృష్టికి రాకుంటే ప్రజల అభివృద్ధి కోసం ఫలానాది అవసరమని ఎవరైనా చెప్పినా దానిని పరిశీలిస్తామన్నారు. ఈ ప్రాంతంలో వరుస కరువులతో రైతాంగం ఎంతో ఇబ్బందులు పడుతూ వచ్చారన్నారు. కానీ రాబోయే రోజుల్లో వాటికి ఏమాత్రం అవకాశమే లేదన్నారు. ముమ్మందు ఇంకా మంచి రోజులు ఉంటాయన్నారు. ఈ ప్రాంతాన్ని బ్రహ్మాండమైన హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానన్నారు. ఇందుకోసం ప్రపంచంలోనే బెస్ట్ సంస్థలను పులివెందులకు తెస్తామన్నారు. అలాగే ఇక్కడ కోల్డ్‌స్టోరేజీ కూడా నిర్మిస్తామన్నారు. గండికోటకు కృష్ణాజలాలు తెచ్చేందుకు అవుకు వద్ద టన్నెల్ సమస్య ఉత్పన్నమైతే దానికి ప్రత్యామ్నాయంగా మరోదానిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గండికోట నుంచి సీబీఆర్‌కు 5 ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని మళ్లిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని, నీరుంటే ఏమైనా రైతులు పండించేందుకు వీలుగా ఉంటుందన్నారు. రైతులు ఎవరైతే ఆధునిక సాంకేతిక పద్ధతులను అందిపుచ్చుకొని దిగుబడులు సాధిస్తున్న వారి వద్ద నుంచి మిగిలిన వారు సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఒకరు పాటిస్తున్న విధానాలను మరొకరు తెలుసుకోవడం వల్ల దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. వ్యవస్థను ప్రక్షాళన చేసి ప్రతి రైతు కుటుంబానికి నెలకు రూ. 10 వేలు అయినా ఆదాయం వచ్చేలా చూస్తామన్నారు. మీకోసమే సుపరిపాలన సాగించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో స్త్రీనిధి కింద విడుదలైన రూ. 62 కోట్ల చెక్కును సంఘాలకు అందించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి రూ. 6.97 కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందించారు. అలాగే బ్యాంకు లింకేజీకి సంబంధించి రూ. 51.90 కోట్లను, వడ్డీలేని రుణాలకు రూ. 13.11 కోట్లు, బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి రూ. 41.57 కోట్లు, వ్యవసాయానికి రూ. 71.37 కోట్లు తదితర చెక్కులను ఆయన అందించారు.

హిజ్రాలకు పింఛన్లు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దయతో ఆయన చూపుతో మేము మనుషులమయ్యామని రాయలసీమ హిజ్రాల అధ్యక్షురాలు హాసిని పేర్కొన్నారు. పులివెందులలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. హిజ్రాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ. 1500 పింఛన్‌తో పాటు ఇళ్లస్థలాలు, చదువును బట్టి ఉద్యోగం తదితరాలను కల్పించడం ఎంతో ఉన్నతాశయమన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆనాడు రాముని కాలు తగిలి రాయి అహల్యగా మారిందని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి చూపు మాపై పడి మేము మనుషులుగా మారామన్నారు. హిజ్రాలకు 74 ఇళ్లపట్టాలు, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాష్ట్రంలో 3 లక్షల మంది హిజ్రాలు ఉన్నారని, మా ఓట్లను ఆయనకే అన్నారు.



బాలింతలకు ఎన్టీఆర్ కిట్‌లు అందచేస్తున్న సీఎం చంద్రబాబు



చిన్నారికి బాలామృతం పెడుతున్న సీఎం చంద్రబాబు






పులివెందుల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, కలెక్టర్ బాబూరావునాయుడు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

సిద్దవటం, జనవరి.3 : కడప-చెన్నై జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు బంకా రత్నమయ్య (25) అక్కడికక్కడే దుర్మర్మణం చెందగా వెంకటేష్ అనే యువకుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ అరుణ్‌రెడ్డి తెలిపారు.

మండల పరిధిలోని భాకరాపేట చర్చి సమీపంలోని మలుపుల మినీ లారీ కడప నుంచి మద్యం బాటిళ్ళ సరుకుతో బయలుదేరింది. రాజంపేట వైపు నుంచి ద్విచక్రవాహనంలో కడపకు పని నిమిత్తం అట్లూరు మండలం చౌటపల్లె గ్రామానికి చెందిన బంకారత్నమయ్య, నెల్లూరు


మృతి చెందిన బంకారత్నమయ్య, వెంకటేష్

జిల్లా చారిబోలు గ్రామానికి చెందిన వెంకటేష్ బయలుదేరారు. భాకరాపేట సమీపంలోని మలుపు వద్దకు రాగానే ద్విచక్ర వాహనం మినీ లారీని ఢీకొంది. ఈ ఘటనలో బంకా రత్నమయ్య అక్కడికక్కడే మృతి చెందగా వెంకటేష్ రెండు కాళ్ళు విరిగి తీవ్ర గాయాలతో ఉండగా 108 వాహనంలో సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి కడప రిమ్స్‌కు తరలించారు. అయితే అతను అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలను పంచానామా కోసం తరలించారు. ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు అయ్యింది. ఈ ఘటనపై సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారిస్తున్నామని తెలిపారు.



గాయపడ్డ గంగాధర్, బాలాంజనేయులు

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

వేంపల్లె, జనవరి 3: స్థానిక కడప రోడ్డు చెక్‌పోస్టు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగాధర్, బాలాంజనేయులు గాయపడ్డారు. పెండ్లిమర్రి మండలం గోకరాజుపల్లె వాసి గంగాధర్, బాలాంజనేయులు పనినిమిత్తం వేంపల్లెకు బైకులో వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా చెక్‌పోస్టు వద్ద బైకు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గంగాధర్‌కు తీవ్రగాయాలు కాగా బాలాంజనేయులుకు స్వల్పగాయాలయ్యాయి. వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు.

రాష్ట్రంలో ఆరోగ్యపరంగా ఎన్నో పథకాలు

నందలూరు, జనవరి 3 : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోని ఆరోగ్యపరంగా ఎన్నో పథకాలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని డీఎంహెచ్‌వో నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని నూకినేనిపల్లె, కుందానెల్లూరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని దృఢసంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఆరోగ్య రక్ష పథకం ఎన్.టి.ఆర్ వైద్య సేవతో పాటు ప్రధానమంత్రి వందన యోజన పథకం కింద గర్భిణులకు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎంపీపీ మేడా పద్మజ మాట్లాడుతూ రాష్ట్రంలోటు బడ్జెట్‌లో ఉన్నా పథకాల అమలులో మన రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మన రాష్ట్రాన్ని అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ మేడా పద్మజ

జన్మభూమి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎంఆర్‌వో చంద్రశేఖర్, ఈవోఆర్‌డీ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అదుపు తప్పి స్కూటరిస్టు మృతి

రాజుపాళెం, జనవరి 3 : మండలంలోని వెంగళాయపల్లె-పగిడాల మధ్య మంగళవారం రాత్రి స్కూటరు అదుపు తప్పి కిందపడిన సంఘటనలో పల్లవోలు డేవిడ్ (28) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. బంధువుల వివరాల మేరకు 8 సంవత్సరాల క్రితం కర్నూలు జిల్లా నేలంపాడులో వివాహం చేసుకున్నాడని, ఇతనికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నాడని తెలిపారు. మంగళవారం భార్య వద్దకు వెళుతూ స్కూటర్‌మీద నుంచి కిందపడి మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 'ఎన్‌టీఆర్ వైద్యసేవ'

విలేకరుల సమావేశంలో హాస్పిటల్ ఎండీ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 3 : స్థానిక గాంధీ రోడ్డులో ఉన్న శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనవరి 4వ తేదీ గురువారం నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు, వారి కుటుంబ సభ్యులకు, ఈహెచ్‌ఎస్ కింద ఉద్యోగులకు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు, అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద ఉచితంగా వైద్యసేవలను అందించనున్నారు. బుధవారం సాయంత్రం శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీవీ కిరణ్‌కుమార్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ కింద తమ హాస్పిటల్‌లో ఆర్థో, జనరల్ సర్జన్ విభాగంలో తెల్లరేషన్ కార్డుదారులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. అత్యవసర, యాక్సిడెంట్ కేసులు, విరిగిన ఎముకలకు ఉచితంగా శస్త్రచికిత్సలను అందిస్తామన్నారు. జనరల్ సర్జన్ విభాగంలో థైరాయిడ్, హెర్నియా, నరాలు ఉబ్బిన వారికి, పేగులో రంధ్రం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి

ఏర్పడిన వారికి ఉచితంగా పరీక్షలు, శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామన్నారు. ఈహెచ్‌ఎస్ పథకం కింద ఉద్యోగులకు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు, అక్రిడిటేషన్ కల్గి హెల్త్‌కార్డుదారులైన జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు పై పరీక్షలు, శస్త్ర చికిత్సలే కాకుండా అదనంగా కీళ్లమార్పిడి ఆపరేషన్లు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. తమ హాస్పిటల్‌లో అత్యాధునిక సీయామ్ కెమెరా ద్వారా విరిగిన ఎముకలకు ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. అడ్వాన్స్‌డ్ ల్యాబ్, లామినర్ ఎయిర్‌ఫ్లో ఆపరేషన్ థియేటర్, డిజిటల్ ఎక్స్‌రే, ఐసీయు, అంబులెన్స్ సౌకర్యం ఉందన్నారు. హాస్పిటల్‌లో అనుభవం కల్గిన ఆర్థోపెడిక్, జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్ నిపుణులు ఉన్నారని, కార్పొరేట్ స్థాయిలో తెల్లరేషన్ కార్డుదారులకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు, జర్నలిస్టులకు ఎన్‌టీఆర్ వైద్య సేవ కింద అందిస్తున్న సేవలను జిల్లావాసులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీమదన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ, ఆర్థోపెడిక్ వైద్యులు జీవీ కిరణ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ జీవీ మదన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు.


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకకోసం ఎదురుచూస్తున్న టీడీపీ జిల్లా నేతలు


సాగునీటి పథకాలపై సీఎంతో మాట్లాడుతున్న ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్


చిత్రావతికి నీటి విడుదల సందర్భంగా గంగమ్మకు పూజలు నిర్వహించి సారె సమర్పిస్తున్న సీఎం


పైలాన్ వద్ద ముఖ్యమంత్రితో జిల్లా నేతలు


సీఎం చంద్రబాబుకు కవితతో కూడిన చిత్ర పటాన్ని బహూకరిస్తున్న రాంగోపాల్‌రెడ్డి



సీమ సస్యశ్యామలం చేస్తా..

పార్నపల్లె, పులివెందుల పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు

పులివెందులలో జన్మభూమి కార్యక్రమం, లింగాల మండలంలో చిత్రావతి రిజర్వాయర్‌కు నీటి విడుదలకు జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాయలసీమను సస్యశ్యామలం చేస్తా, హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి పరిచి దేశానికే రాయలసీమను మణిహారంలా అభివృద్ధి పరుస్తానని అన్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డిలతో పాటు ఇరిగేషన్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేకాధికారి సునితలతో పాటు, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రముఖ నేతలు హాజరయ్యారు.


శిలాఫలకం వద్ద ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి, చిత్రంలో శ్రీనివాసరెడ్డి తదితరులు


పార్నపల్లెలో వేదికపై ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, వేదికపై మంత్రులు, జిల్లా నేతలు


సీబీఆర్‌లో బిందెతో నీటిని పోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు


పులివెందులలో చంద్రబాబుతో ట్రాన్స్‌జెండర్లు


ముఖ్యమంత్రిని గజమాలతో సత్కరిస్తున్న యువకులు


సీఎం రాకకోసం ఎదురుచూస్తున్న మంత్రి సోమిరెడ్డితో కలిసి రామసుబ్బారెడ్డి, మేడా, సతీష్, దుర్గాప్రసాద్

కల సాకారమైన వేళ.. మంత్రులు





పులివెందుల టౌన్, జనవరి 3: ఎప్పటి నుంచో కలలు కంటున్న ప్రాజెక్టుకు ఇన్నాళ్లకు నీళ్లను వదలడంతో కల సాకారమైందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి సి ఆదినారాయణరెడ్డి అన్నారు. జిల్లాలోని లింగాల మండలం, పార్నపల్లె వద్ద గండికోట శ్రీ పెంచికల బసిరెడ్డి చిత్రావతి జలాశయం ఎత్తిపోతల పథకం ప్రారంభ సభలో వారు మాట్లాడుతూ కుప్పం కంటే ముందు పులివెందులకు నీళ్ల ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఈ హామీ మేరకు జిల్లాలోని అన్ని రిజర్వాయర్‌లలో నీరు నింపామన్నారు. అవుకు టన్నెల్ పనులను కమీషన్లకు కక్కుర్తిపడి పనులు జరగకుండా కొందరు అడ్డుపడ్డారన్నారు. 2018 చివరి నాటికి అన్ని ప్రాజెక్టులు పూర్తిచేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చిత్రావతిలో జలప్రవాహం చూస్తోంటే సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు నీటిపారుదల రైతులపై ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారన్నారు. రూ.46వేలకోట్లు కేవలం నీటికోసమే ఖర్చుపెట్టారన్నారు. ఈ పథకంతో పులివెందుల ప్రాంతం, అనంతపురం జిల్లాలోని కదిరికి కూడా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సర్వరాయసాగర్, వామికొండకు కూడా నీరు వస్తుందన్నారు. పోలవరం పూర్తయితే మరిన్ని ప్రాజెక్టుల ద్వారా రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి సి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు.


ముఖ్యమంత్రికి నాగలి బహూకరిస్తున్న అభిమాని

మట్కా నిర్వాహకుల్లో పరివర్తనకు రుణాలు

పులివెందుల టౌన్, జనవరి 3:జిల్లాలో మట్కా నిర్వాహకుల్లో పరివర్తన రావడంతో బ్యాంకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ అందించారు. బుధవారం గ్రామసభకు హాజరైన ముఖ్యమంత్రితో బీసీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల్లో వచ్చిన రుణాలను ఆరుగురికి చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. గతంలో జిల్లాలో చెన్నూరు, వల్లూరు, పొద్దుటూరు, కడప, వేంపల్లె, యర్రగుంట్ల తదితరప్రాంతాల్లో మట్కా నిర్వహిస్తున్న వారిని గతంలో అరెస్టుచేసి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. వీరు పోలీసుల కౌన్సెలింగ్‌తో పరివర్తన వచ్చింది. ఈ పరివర్తన రావడంతో వీరు జీవనం సాగించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఆరు మందికి రూ. 11.20లక్షలకు సంబంధించిన చెక్కులను అందించారు.


సీఎం చంద్రబాబునాయుడును దానిమ్మకాయల దండతో సన్మానిస్తున్న దృశ్యం


ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మ్యాప్ పరిశీలిస్తున్న చంద్రబాబునాయుడు


ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును చీనీ కాయల దండతో సన్మానిస్తున్న దృశ్యం


జిల్లా ఇరిగేషన్ చిత్రపటాలను గురించి సీఎంకు వివరిస్తున్న సతీష్‌రెడ్డి



ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబునాయుడును దానిమ్మకాయల దండతో సన్మానిస్తున్న దృశ్యం

పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు - వేదికపై కలెక్టర్, మంత్రులు, ఎంపీ, జిల్లా టీడీపీ నేతలు, తదితరులు


పులివెందుల జన్మభూమి కార్యక్రమానికి హాజరైన మహిళలు

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్‌'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు

32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి వర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహీం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రపద్రేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6 ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

రైల్వేకోడూరు

విద్యార్థులకు తిథిభోజనం

రాజంపేట, జనవరి.3 : మన్నూరు హైస్కూల్‌లో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బుధవారం పచ్చిపులుసు ప్రసాద్ మనవడు లలిత్ పుట్టిన రోజు సందర్భంగా వాసవీ సహృదయ సేవా ట్రస్ట్ తరపున తిథి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత శరత్‌బాబు, భవిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



ఉపవాసదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందక్రిష్ణకు ఏదైనా జరిగితే ప్రభుత్వాలదే బాధ్యత

రైల్వేకోడూరు, జనవరి3: ఎమ్మార్పీఎస్ అధినేత మందక్రిష్ణమాదిగకు ఏదైనా జరిగితే రెండుతెలుగురాష్ట్రాలు అగ్నిగుండాలుగా రగిలిపోతాయని అందుకు ప్రభుత్వాలు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వెంబడిరాధాక్రిష్ణ, నగిరిపాటిచెంగయ్యలు హెచ్చరించారు. హైద్రాబాద్‌లో మందక్రిష్ణ మాదిగను అరెస్టుచేసినందుకు నిరసనగా బుధవారం రైల్వేకోడూరులోని టోల్గేట్‌వద్దఉన్న గాంధీవిగ్రహంవద్ద ఒక్కరోజుఉపవాసదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందక్రిష్ణమాదిగను తెలంగాణాముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రపూరితంగా అరెస్టుచేయించారని ఆరోపించారు. ఎస్సీవర్గీకరణ సాధించేవరకు ఉద్యమాలు ఆగవని, అసెంబ్లీలో ఎస్సీవర్గీరకణపెట్టి బిల్లును పార్లమెంటుకుపంపుతామని ఎన్నికలసమయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హామీఇచ్చారని ఇచ్చిన వాగ్దానంను మరిచిపోయి అమరావతిపైపడ్డారన్నారు. ఎస్సీవర్గీకరణ కోసం తమప్రాణాలనుసైతం లెక్కచేయమన్నారు.

పాముకాటుకు బాలిక మృతి

సిద్దవటం, జనవరి.3 : మండల పరిధిలోని టక్కోలు గ్రామంలో పాము కాటుకు మధ్యబోయిన యువలత(12) అనే బాలిక మృతి చెందింది. డిసెంబర్ 26వ తేదీన తన గృహంలో పాటుకాటుకు గురికాగా వెంటనే కడపలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి రిమ్స్ ఆసుపత్రికి తరలించారన్నారు. అదే రోజురాత్రి పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ జనవరి బుధవారం మృతి చెందిందని బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు ఊటుకూరు జన్మభూమికి విప్ మేడా హాజరు

రాజంపేట రూరల్, జనవరి.3 : రాజంపేట మండలం ఊటుకూరులో గురువారం జరిగే జన్మభూమి కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10గంటలకు ఈ జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్న నేపధ్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేయించారు.

మహిళలకు సావిత్రిభాయిపూలే ఆదర్శం



పెనగలూరులో మాట్లాడుతున్న యూటీఎఫ్ నేత హరిప్రసాద్

పెనగలూరు, జనవరి.3 : మహిళా ఉపాధ్యాయ లోకానికి ఆధునిక భారతదేశపు మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయిపూలే ఆదర్శమని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి బి.హరిప్రసాద్ తెలిపారు. సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం కేజీబీవీ పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లి ఒక్కటే సమాజాన్ని మార్చగలరని ఆమె నమ్మి పాటించిన గొప్పవ్యక్తి అన్నారు. సమావేశంలో జిల్లా కౌన్సిలర్ ఎ.శ్రీనివాసులు, మండల గౌరవాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి ఎ.చెన్నయ్య, కోశాధికారి మహమ్మద్‌రఫీ, కేజీబీవీ ఎస్‌వో ఇన్‌చార్జి ఎస్‌వో షాజుదా, ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహ, రెడ్డమ్మ, వనజ, ఉమశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి



పుల్లంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

పుల్లంపేట, జనవరి.3 : మండల పరిధిలోని వత్తలూరు జడ్పీ ఉన్నత పాఠశాల, కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల, జాగువారిపల్లె ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం సావిత్రీభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వత్తలూరు స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ శారదాదేవి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదట మహిళాఉపాధ్యాయురాలు సావిత్రిభాయిపూలే అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి చెన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా ప్రధాత సావిత్రిభాయి పూలే

సుండుపల్లె, జనవరి3: చదువులతోనే స్త్రీకి ఆత్మగౌరవం నింపిన స్త్రీజాతి విముక్తి ప్రధాత సావిత్రిభాయి పూలే అని ఎంకేఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లం నాగేంద్ర, బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మంగిరి రమణయ్యలు తెలిపారు. బుధవారం సావిత్రిభాయి పూలే 187వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. వీరనాగయ్య, బీసీ ఐక్యవేధిక మండల అధ్యక్షులు రమేష్‌ఆచారి, ఎంఎస్‌పీ మండల నాయకులు కె. యల్లయ్య, సుబ్బరామయ్య, క్రిష్ణయ్య, వీరభద్ర డిగ్రీ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

చిట్వేలిలో సావిత్రిబాయిపూలే జయంతి



చిట్వేలిలో మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం



సుండుపల్లెలో సావిత్రిభాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న

చిట్వేలి, జనవరి.3 : భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జన్మదిన వేడుకలను బుధవారం నాగవరం కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగవరం సముదాయ పరిధిలోని సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు రాజ లక్ష్మీస్వర్ణలత, గాయిత్రీలను ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుందరబాబు, ప్రధాన కార్యదర్శి అయ్యావారురెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

చంద్రబాబుకు పేదల కష్టాలు తెలుసు

» రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల సంస్థ ఛైర్మన్ చంద్రదండుప్రకాష్‌నాయుడు



కోడూరు చౌకదుకాణంలో సంక్రాంతికానుకలను పంపిణీచేస్తున్న ప్రకాష్‌నాయుడు

రైల్వేకోడూరు, జనవరి3: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పేదల కష్టాలు తెలుసునని అందుకే సంక్రాంతిపండుగ సందర్భంగా ఉచితంగా నిత్యావసరవస్తువులు చౌకదుకాణాల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల సంస్థ ఛైర్మన్ చంద్రదండుప్రకాష్‌నాయుడు తెలిపారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని బచ్చురేవతి చౌకదుకాణంలో చంద్రన్నసంక్రాంతి కానుకలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడ్జెట్ లోటులో ఉన్నా పేదలకు సంక్రాంతి కానుకలు అందిస్తున్నారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో పేదల సమస్యలు పరిష్కారంచేస్తున్నారని, నేరుగా అధికారులు పల్లెలకు వెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు రేషన్‌కార్డులు, పక్కాగృహాలు, ఇంటిస్థలాలు, వ్యవసాయభూములు, పింఛన్లు తదితరవాటికి వినతులు ఇస్తున్నారన్నారు. ప్రజలకోసమే ముఖ్యమంత్రి నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేదిశగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపొందించారని, గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన పథకాలు, సంక్షేమఫలాలు తదితరవాటిని ఏర్పాటుచేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



పోలిగ్రామంలో జన్మభూమి నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రాజంపేట రూరల్, జనవరి.3 : ప్రభుత్వం అందజేస్తున్న వివిద రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని రాజంపేట తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వాసుదేవ గుప్త పేర్కొన్నారు. రాజంపేట మండల పరిధిలోని పోలి, సీతారామ్‌పురం గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ పంచాయతీకి కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను, ఫెన్షన్‌లను పంపిణీ చేశారు. అదే విధంగా ఆ గ్రామంలోని గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యం, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి, ఏవో వరహరి, హార్టికల్చర్ హెచ్.వో.రాఘవన్‌తో పాటు వీఆర్వో మల్లికార్జున, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పోలిలో జన్మభూమిని బహిష్కరించిన స్థానికులు

రాజంపేట మండల పరిధిలోని పోలి గ్రామ పంచాయతీలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని పోలి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు బహిష్కరించారు. మౌలిక వసతులపై అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన స్థానిక ప్రజలకు నిరాశ ఏర్పడటంతో ఈబహిష్కరణ చేపట్టినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. పార్టీకి ఎటువంటి సంబందం లేని నాయకుల ఇంటికి భోజనానికి వెళ్లడంతో ఈ సమస్య మొదలైందని గ్రామానికి చెందిన రవీంద్రకుమార్, వెంకటేశ్వర్లనాయుడు, రమణరాజు, కృష్ణయ్యనాయుడు, జెన్న పేర్కొన్నారు.



ఆవాసప్రాంత విద్యార్థులను గుర్తించాలి

పెనగలూరు, జనవరి.3 : మండలంలోని పాఠశాల ఆవాసప్రాంతాలలోని విద్యార్థులను గుర్తించాలని సిఆర్‌పి పి.యల్లయ్య తెలిపారు. ఆవాసప్రాంతాలలో డ్రాప్ ఔట్స్ విద్యార్థుల ప్రగతి, మౌళిక వసతుల కల్పన గురించి యాజ మాన్య కమిటీలు గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేయాలని అన్నారు.

సంక్షిప్తం



పార్లమెంట్ స్థాయి కబడ్డీలో పెన్నా హైస్కూల్ ఫస్ట్

నందలూరు, జనవరి.3 : స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ క్రీడామైదానంలో బుధవారం నిర్వహించిన రాజంపేట పార్లమెంట్ స్థాయి బాలికలకు కబడ్డీ పోటీలలో మంటపంపల్లె పెన్నా హైస్కూల్ ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. తొలుత క్రీడామైదానంలో నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం మాట్లాడుతూ నేడు బాలురకు దీటుగా క్రీడల్లో బాలికలు కూడా రాణిస్తున్నారని అందుకు నిదర్శనం మన ఇండియా క్రికెట్ జట్టే అని అన్నారు. సంస్థ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్‌రాజ్ మాట్లాడుతూ ద్వితీయ బహుమతి నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు అందుకోవడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 10గంటలకు రాజంపేట పార్లమెంట్ స్థాయిలో బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సౌభాగ్య, సరస్వతి, పీఈటీలు సుభాషిణి, రామకృష్ణమరాజు, పి.డి.సుబ్బారావు, న్యాయనిర్ణేతలు గ్రీష్మంత్‌రెడ్డి, జగన్, పండు, అభిషేక్ పాల్గొన్నారు.



బ్యాటరీల లారీ బోల్తా

రైల్వేకోడూరు రూరల్, జనవరి.3 : మండలంలోని అనంతరాజుపేట సమీపంలోని కట్టా పుటాలమ్మ ఆలయ సమీపంలో రేణిగుంట నుంచి ముంబాయికి అమరరాజ బ్యాటరీలతో వెళుతున్న ఓ లారీ అదుపు తప్పి బోల్తాపడింది. హైవే రోడ్డుకు అడ్డంగా లారీ పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఓవర్ స్పీడ్ వల్లే లారీ బోల్తాపడినట్లు స్థానికులు తెలిపారు. లారీలో ఉన్న అమరరాజా బ్యాటరీలు చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రమాదం గురించి తెలుసుకున్న ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని లారీని క్రేన్‌తో పక్కకు తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. డ్రైవర్ పరారీ అయ్యాడని పోలీసులు తెలిపారు.

పుష్కలంగా నీరు.. ముమ్మరంగా సాగు



పంట కాలువల్లో పారుతున్న పింఛా ప్రాజెక్టు నీరు



నీటి తడులతో కలకలలాడుతున్న వేరుశనగ పంట

సుండుపల్లె, జనవరి 3: పింఛా ప్రాజెక్టు నీటి కుండలా దర్శనమిస్తుండడంతో సుండుపల్లె మండల రైతులకు ప్రస్తుతం సాగునీటికి పుష్కలంగా నీరు లభిస్తుండడంతో ఆనందంగా రబీ సాగుకు నడుంబిగించారు. కడప-చిత్తూరు జిల్లా సరిహద్దు ప్రాంతంలోని పింఛా సరిహద్దు ప్రాంతంలో నిర్మించిన వై. ఆదినారాయణరెడ్డి ప్రాజెక్టులో ఇటీవల ఎగువ ప్రాంతాలైన తలకోనలలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా నీరు చేరింది. దీంతో ఆయకట్టుదారులు రబీ సీజన్ కింద విస్తారంగా వరి, వేరుశనగ సాగు చేపట్టారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో వర్షాలు లేక పింఛా ప్రాజెక్టులో చుక్కనీరు లేక పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి తరుణంలో ప్రస్తుత రబీ సాగుకు పుష్కలంగా నీటివనరులు ఏర్పడడం ప్రాజెక్టు నీటితో కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుదారుల పొలాలకు నీరందుతుండడంతో పింఛా దిగువ ప్రాంతాల్లోని ముడుంపాడు, పెద్దినేనికాల్వ, మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీల రైతులు భారీ స్థాయిలో వేల ఎకరాల్లో పంటలను సాగుచేశారు. పిల్ల కాలువలు పింఛా నీటి పులకరిస్తున్నాయి. మరికొందరు పంటల సాగులో బిజీబిజీగా ఉన్నారు. నాలుగు సంవత్సరాలు తరువాత పింఛా పూర్తి సామర్థ్యంలో ఉండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఎకరాకు నీరు చేరుతుండడంతో పల్లెలు, పొలాలు పచ్చదనాన్ని నింపుకున్నాయి. కొంత మంది రైతులు భూములు లేని వారు కౌలుకు భూములు తీసుకుని వరి, వేరుశనగ సాగుచేస్తున్నారు. మామిడి తోటల్లో సైతం అంతర్ పంటలుగా వరి, వేరుశనగను సాగుచేశారు. గత కరువుతో అల్లాడిన రైతులకు ఈ ఏటా కురిసిన వర్షాలతో కాస్త ఊరట లభించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

పెనగలూరు, జనవరి.3 : ప్రజా సమస్యల పరిష్కా రం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమికార్యక్రమాన్ని ప్రవేశపెట్టా రని పెనగలూరు-1, 2 ఎం పీటీసీలు తులసిబాలకృష్ణ, కొత్తబాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పెనగలూరు, సింగారెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో ప్రధానంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. పెనగలూరు గ్రామసభ లో తహశీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి బృందం, సింగారెడ్డిపల్లె గ్రామసభలో ఎంపీడీవో ప్రతాప్ బృందం గ్రామ సభలను నిర్వహించారు. పెనగలూరు ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జోనల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన కేజీబీవీ విద్యార్థిని రేవతికి ప్రత్యేక ప్రోత్సాహక బహు మతిని సింగారెడ్డిపల్లె గ్రామసభలో సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.



పెనగలూరు గ్రామ సభలో జోనల్ క్రీడా విజేత రేవతికి ప్రోత్సాహక బహుమతిని అందజేస్తున్న సర్పంచ్

జన్మభూమి రుణం తీర్చుకోవాలి

చిట్వేలి, జనవరి.3 : జన్మనిచ్చిన గ్రామాభివృద్ధికి పాటు పడటం ద్వారా జన్మభూమి రుణం తీర్చుకోవాలని చిట్వేలి ఎంపీపీ కట్టా గుండయ్యనాయుడు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కె.వి.ఆర్.ఆర్.పురంలో సర్పంచ్ చెంచయ్య అధ్యక్షతన బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి భారం అంతా ప్రభుత్వంపై వేయడం సరికాదని ప్రజలు కూడా భాగస్వాములు అయినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. తహశీల్దార్ ప్రభాకర్‌రావు టీమ్ ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. డ్రిప్పు అధికారి నాగేంద్ర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



చిట్వేలిలో మాట్లాడుతున్న ఎంపీపీ తదితరులు

ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి



నందలూరు హైస్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న సిబ్బంది

నందలూరు, జనవరి.3 : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్థానిక నందలూరు హైస్కూల్ యందు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం జేవీవీ సీనియర్ నాయకులు ఉప్పలూరు జయరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమాదేవి, కేక్‌కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో రౌఫ్‌బాషా, రామిరెడ్డి, ఐజయ్య, జయచంద్రరాజు, రామకృష్ణమరాజు, చక్రపాణి, శ్రీను, మూర్తి సరోజిని, పుణ్యవతి, వసంత, రామానుజమ్మ, అరుణ, శివశంకరరెడ్డి పాల్గొన్నారు.

9మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

చిట్వేలి, జనవరి.3 : చిట్వేలి మండలం మైలపల్లె పొలాల్లో పేకాట ఆడుతున్న 9మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 20150రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్‌ఐ శంకరయ్య తెలిపారు. ముందస్తు సమాచారంతో తాను సిబ్బంది దాడి చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు.ఈ దాడిలో కానిస్టేబుళ్ళు నందకిషోర్, మహేష్, రాజేష్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డిగ్రీ కళాశాలల అఫిలియేషన్ పారదర్శకం

ఛార్జెస్ సర్వ్ చేసిన కళాశాలలపై చర్యలు - వీసీ

కడప వైవీయూ, జనవరి 3 : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలకు సంబంధించిన అఫిలియేషన్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టినట్లు వైవీయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛార్జెస్ సర్వ్ చేసిన ఆరు కళాశాలలకు వివిధ కారణాలతో చర్యలు చేపట్టామన్నారు. శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ సీడీసీ డీన్ రామక్రిష్ణ, వైవీయూ నానో టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ శంకర్‌తో కూడిన కమిటీ నిర్ణయం మేరకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. కమిటీ ప్రజెంటింగ్ ఆఫీసర్‌గా వైవీయూ సీడీసీ డీన్ ప్రొఫెసర్ షావల్లిఖాన్‌ను నియమించారు. సంబంధిత కళాశాల యాజమాన్యాలతో ముఖాముఖి మాట్లాడి విచారణ జరిపి వీసీకి నివేదిక అందించారు. కమిటీ సిఫారసు మేరకు ఆరు కళాశాలల్లో తప్పుడు సమాచారం ఇచ్చి వర్సిటీని తప్పుదోవ పట్టించామని, అందుకు ఆ కళాశాలకు రూ.4 లక్షల నుంచి 8 లక్షల రూపాయల వరకు జరిమానా విధించినట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చంద్రయ్య తెలిపారు. 2018-19 విద్యాసంవత్సరం నిర్వహించే అఫిలియేషన్ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని నిబంధన విధించినట్లు రిజిస్ట్రార్ వివరించారు. అఫిలియేషన్ ప్రక్రియ అనేది కేవలం ఒక పరిపాలన సంబంధిత వ్యవహారమని, దీనిలో విద్యార్థులకు ఎటువంటి నష్టం జరగదన్నారు.

ఉచిత కార్పొరేట్ విద్య అభినందనీయం



నోటిఫికేషన్ విడుదల చేస్తున్న జిలానీబాష, తదితరులు

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 3 : ఇంటర్మీడియట్ స్థాయిలో ఉచితంగా కార్పొరేట్ విద్య అందించడం అభినందించదగ్గ విషయమని ఉప విద్యాధికారి జిలానీబాష పేర్కొన్నారు. కడప నగరం ఉర్దూ మున్సిపల్ హైస్కూల్లో బుధవారం ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ బాలురు అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని అన్నారు. సంస్థ జిల్లా ఇన్‌ఛార్జ్ చాంద్‌బాష మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న మైనార్టీ బాలురు తమ పేర్లను ఈ నెల 25వతేదీలోపు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9441988697, 9866556854లను సంప్రదించాలని కోరారు. ఉచిత విద్య కోసం ఈ నెల తేదీన ప్రొద్దుటూరు, రాయచోటిలో ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 4వతేదీన కడప నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కేవీ సుబ్బారెడ్డి, ఎస్టీయూ నాయకులు ఇలియాస్‌బాష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ ఆకస్మిక తనిఖీ

ఆంధ్రజ్యోతి కథనంపై స్పందించిన జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి

కడప రూరల్, జనవరి 3 : జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం...ఇంకా తయారుకాని ఉద్యోగుల హాజరుపట్టిక అన్న శీర్షికతో బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో కథనం వెలువడింది. దీనిపై జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి స్పందించారు. ఈమేరకు ఆయన ఆకస్మికంగా జడ్పీకార్యాలయంలోని ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌ను తనిఖీచేశారు. కథనానికి సంబంధించిన వివరాలపై సెక్షన్ సూపరింటెండెంట్ తాయారమ్మను ప్రశ్నించారు. సదరు అధికారి సమాధానాలపై జడ్పీ ఛైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగుల నిర్లక్ష్యపు చర్యలపై మండిపడ్డారు. ఉద్యోగుల హాజరు పట్టిక చూపించాలంటూ ఛైర్మన్ గట్టిగా మాట్లాడారు. దీంతో తాయారమ్మ జనవరికి సంబంధించిన హాజరుపట్టికను చూపించారు. ఈమేరకు ఛైర్మన్ హాజరు పట్టికను పరిశీలించి అందులోని పలు లోటుపాట్లును గుర్తించారు. హాజరు పట్టికను జనవరి 1 ఎందుకు తయారు చేయలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు తాయారమ్మ తన మాటను ఉద్యోగులు పెడచెవిన పెడుతున్నారని చెప్పారు. బయోమెట్రిక్ పద్ధతి ఉందని అయితే అక్కడ ఉద్యోగులు కార్యాలయ ప్రారంభ సమయానికి ముందే ఉదయం 9 గంటలకే బయోమెట్రిక్‌ను ఉపయోగించుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై ఛైర్మన్ ఎలా కుదురుతుందని బయోమెట్రిక్ లిస్టును కూడా తనకు పంపడంతో పాటు హాజరు పట్టికను కూడా పాటించాలని ఆయన సూచించారు. దీంతో తాయారమ్మ సూపరింటెండెంట్ సీటు కష్టంగా ఉందని తన మాటను ఉద్యోగి మురళీ కృష్ణ వినడంలేదని తనను ఇక్కడ నుంచి మార్చాలని సూచించారు. ఈమె సూచనపై ఛైర్మన్ వెంటనే స్పందిస్తూ సూపరింటెండెంట్ కోరిన ప్రకారంగా వెంటనే ప్రొసెన్‌ను జరిపించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అలాగే మురళీ కృష్ణ సీటును కూడా మార్చాలని పేర్కొన్నారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ పీఎఫ్ విభాగంలోని 1, 2, 3 విభాగాలను, కంప్యూటర్ విభాగాన్ని, అందులో ఏర్పాటుచేసిన బయోమెట్రిక్ పద్ధతిని పరిశీలించారు. జడ్పీ ఆవరణలోని పరిసరాలను పరిశీలించారు. అక్కడ వ్యర్థపదార్థాలు, చెత్తచెదారం ఉండడంతో వెంటనే వాటిని తొలగించాలని ఇకమీదట ఇలా కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జడ్పీలోని ఆయా సెక్షన్ల సూపరింటెండెంట్స్‌తో సమావేశమై పరిపాలనా వ్యవహారాలు, విధినిర్వహణపై చర్చించారు. ఈయన వెంట సీనీయ‌ర్ చాట్ల బాలరాజు, శ్రీనివాసులరెడ్డి, పలువురు సూపరింటెండెంట్లు ఉన్నారు.



హాజరుపట్టికను పరిశీలిస్తున్న జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి

ఫైళ్లు ఇంటికి పోవడమేంటి... జడ్పీలోనే ఉంచాలి

ఫైళ్లు ఇంటికి పోవడమేంటి ....? జడ్పీలోనే ఉండాలి...? కార్యాలయంలోనే పనులను చక్కబెట్టాలి అంటూ జడ్పీ ఛైర్మన్ గూడూరు రవి పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో వచ్చిన కథనం మేరకు ఆయన బుధవారం జడ్పీ కార్యాలయాన్ని తనిఖీచేశారు. అందులో భాగంగా డిప్యూటీ సీఈవో ఛాంబర్‌కు వెళ్లారు. అక్కడ పరిశీలించారు.

7న రెజ్లింగ్ ఎంపికలు

కడప స్పోర్ట్స్, జనవరి 3 :జిల్లా బాడీబిల్డర్ అసోసియేషన్ ఈ నెల 7వతేదీన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బాడీబిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె నగేష్, షేక్ యూనస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలు ఉదయం 9గంటకు ఎన్‌జీవో కాలనీలోని మిస్టర్ ఫిట్ జిమ్ మిద్దెపైన ఉన్న బాడీబిల్డర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెడల్స్, మెమెంటోలు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8099237117, 8309179434 నెంబర్లను, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ రాజును సంప్రదించాలని తెలిపారు.


ఎంఎస్‌డీపీ పథకం కింద జిల్లాకు 22.18 కోట్లు విడుదల

కడప వినాయక్‌నగర్, జనవరి 3 : రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మల్టి సెక్టోరల్ డెవలప్‌మెంట్ (ఎంఎస్‌డీపీ) పథకం కింద 22.18 కోట్ల రూపాయలు విడుదల చేశారు. ఈ నిధులతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాయచోటి పట్టణంలో సద్భావన పనుల నిర్మాణానికి గాను రూ.40.5 లక్షలు, ప్రొద్దుటూరు పట్టణంలో బాలికల మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు సముదాయాల నిర్మాణానికి 9లక్షలు, ప్రొద్దుటూరు పట్టణంలో మైనార్టీ జూనియర్ కళాశాల నిర్మాణానికి 1.90 లక్షలు, రాయచోటి పట్టణంలో బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సముదాయం నిర్మాణానికి 9లక్షలు, రాయచోటి నియోజకవర్గంలో 50 అంగన్‌వాడీ సెంటర్ల నిర్మాణాలకు 187.50 లక్షలు విడుదల చేశారు. ఈ అభివృద్ధి పనుల కోసం జిల్లా అధికార యంత్రాంగం నిధులు విడుదలకు నివేదికలు సమర్పించగా మొదటి విడత కింద కొంత మేరకు నిధులు విడుదల చేయడం జరిగింది. త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి టెండర్లు ఆహ్వానించనున్నారు.

కొండా భార్గవికి సావిత్రిబాయిపూలే అవార్డు

● మంత్రి గంటా చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 3 : సావిత్రీ బాయిపూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాశాఖలో విశేష సేవలందించిన ఖాజీపేట జడ్పీ బాలికోన్నత పాఠశాల జీవశాస్త్రం ఉపాధ్యాయిని కొండా భార్గవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఎంపికయ్యారు. ఈమెకు విశాఖపట్నంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మానవవనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా పురస్కారం స్వీకరించి ఈమెకు జ్ఞాపికతోపాటు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.



పురస్కారం అందుకుంటున్న కొండా భార్గవి

విద్య, వైద్యం అభివృద్ధికి ఎల్లవేళలా సహకారమందిస్తాం...

ఏపీఎండీసీ ఎండీ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 3 : గ్రామీణ ప్రాంతాలలో విద్య, వైద్యం అభివృద్ధికి అన్ని వేళలా తమ వంతు సహకారం అందిస్తామని జన్మభూమి నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ ఏపీఎండీసీ ఎండీ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. బుధవారం మండలంలోని ఓబనపల్లెలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వెంకయ్యచౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి జరిగే గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంగంపేటలో ఏపీఎండీసీ సీఎస్ఆర్ కింద ఆధునిక వసతులలో ఆసుపత్రి, పబ్లిక్ స్కూల్ నిర్మించడం జరిగిందన్నారు. అత్యవసర వైద్యం కోసం అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్యసేవలు కావాల్సిన వారికి రవాణా ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. అంబులెన్స్, ఆసుపత్రి వైద్యసేవలను వినియోగించుకోవాలని కోరారు. చంద్రన్న కానుక, రేషన్ కార్డులు, సామూహిక సీమంతాలను నిర్వహించారు. అదేవిధంగా రెడ్డివారిపల్లెలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు నియోజకవర్గ జన్మభూమి పరిశీలకులుగా పాల్గొన్నారు. జన్మభూమి నిర్వహణను పరిశీలించారు. అదే విధంగా ఓబనపల్లెలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌ను దేశంలో అత్యంత అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాజధాని లేని రాష్ట్రానికి 3 సంవత్సరాలలోపే రాజధాని నిర్మాణం పూర్తి చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. నూతన రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యవసాయం, ప్రాజెక్టులు, విద్య, వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రాయుడు, ఎంపీడీవో శ్రీనివాసులు, టీడీపీ నాయకులు గడికోట సుబ్బరాయుడు, మాచినేని విశ్వేశ్వరనాయుడు, సర్పంచ్‌లు చంద్రకళ, పాళెంకోట సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.




సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న వెంకయ్యచౌదరి, ఏపీఎండీసీ ఎండీని సన్మానిస్తున్న దృశ్యం

బద్వేలు
నియోజకవర్గం
బద్వేలు - పోరుమామిళ్ల - గోపవరం - కలసపాడు

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలు

పోరుమామిళ్ల, జనవరి 3 : పట్టణంలో విద్యుత్తు స్తంభాలు దెబ్బ తిని, తీగలు ప్రమాదకరంగా ఉన్నా విద్యుత్తుశాఖ అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూలవీధి, పూలబజార్, శివప్పబావి వీధుల్లో ఈ పరిస్థితి నెలకొందని, వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



సంక్షిప్తం


సజ్జపంట సాగుకు సిద్ధం చేసిన నారు

ముమ్మరంగా సజ్జసాగు

కలసపాడు జనవరి 3 : మండల వ్యాప్త ంగా సజ్జపంటను ముమ్మరంగా సాగు చేస్తున్నారు. మండలంలోని ఎగువరా మాపురం, తంభళ్లపల్లె, తెల్లపాడు, చెన్నుపల్లె పంచాయతీల్లో మినహా మిగతా 9 పంచాయతీల్లో సజ్జపంటను సాగు చేస్తున్నారు. ఇటీవల తెలుగుగంగ కాలువ ద్వారా నీరు రావడంతో బోర్లకు నీరుపెరిగి సజ్జపంట సాగుపై రైతులు ఆసక్తిచూపుతున్నారు. ఇక్కడ పండించిన పంటలను విత్తనాలు ఇచ్చిన కంపెనీల వారే కొనుగోలు చేస్తుండటంతో రైతన్నలు సాగుపట్ల ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే దాదాపు 3వేల ఎకరాల్లో పంటను సాగు చేశారు. క్వింటాకు రూ. 2400, రూ. 3వేల వరకు కొనుగోలు చేస్తారని చెబుతున్నారు. పెట్టుబడి పోను రూ.20వేలపైన ఆదాయం సమకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


మన్యంవారిపల్లెలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అట్లూరు, జనవరి 3 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ లక్ష్యమని మండల టీడీపీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం మన్యంవారిపల్లెలో జన్మభూమి 5వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ లక్ష్యమన్నారు. బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ రెడ్డెయ్యనాయుడు తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, బీసీవెల్ఫేర్ ఆఫీసర్ రమణారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, గ్రామకార్యదర్శి ఆనందరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బద్వేలు, జనవరి 3 : తెలుగుదేశం పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బయనపల్లెలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పార్టీలకు అతీతంగా ప్రతి పేదవానికి పెన్షన్, ఎన్టీఆర్ గృహాలు, చంద్రన్నకానుకలు, రైతు రుణాలు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, యువతకు ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు, చంద్రన్నబీమా, తదితర సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కరువు జిల్లా అయిన కడపకు కృష్ణాజలాలను తెప్పించడంలో ఏ ముఖ్యమంత్రి చూపించనంత చొరవ చంద్రబాబునాయుడు చూపించారని ఆమె కొనియాడారు. అనంతరం సభలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మురహరిరెడ్డి, ఎంపీడీఓ, ఎంపీపీ బైసాని ప్రతాప్‌రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పార్థసారధి


జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్న సీపీఐ నాయకులు


చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్


బేతాయిపల్లెలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న అధికారులు

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

బద్వేలు, జనవరి 3 : సమాజంలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు ప్రభుత్వం 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్మన్ పార్థసారధి అన్నారు. బుధవారం పట్టణంలోని రాధాకృష్ణ కల్యాణమండపం వద్ద 7, 8, 9 వార్డులకు సంబంధించి జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. పేదలు సుఖసంతోషాలతో పండుగలను జరుపుకునేందుకు ప్రభుత్వం చంద్రన్నకానుకలను అందజేస్తుందన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు బ్రహ్మంసాగర్ ద్వారా రూ.300 పన్ను చెల్లిస్తున్న ప్రతి పేదవాడికి రూ. 5వేలకు కుళాయి కనెక్షన్ ఇస్తుందని, అలాగే 300పైన పన్ను చెల్లించేవారికి రూ.10వేలతో కొళాయి కనెక్షన్ ఇస్తుందని, అదికూడా విడతలవారీగా చెల్లించవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరుచేశామని, ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ సాయిక్రిష్ణ, 8వ వార్డు కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, 7వ వార్డు కౌన్సిలర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించలేనప్పుడు జన్మభూమి కార్యక్రమాలు ఎందుకు?

బద్వేలు టౌన్, జనవరి 3 : ప్రజా సమస్యలను పరిష్కరించలేనప్పుడు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించడం ఎందుకని సీపీఎం పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాధాక్రిష్ణ కల్యాణ మండపం వద్ద జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చిన దరఖాస్తులపై సమస్యలను పరిష్కరించలేనప్పుడు జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో గుర్తించిన 48 స్లమ్ ఏరియాల్లో ఉచితంగా నీటిని సరఫరా చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, అనిల్, ప్రభాకర్, పెంచలయ్య, విజయమ్మ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి - మా ఊరులో ఎస్‌బీవీఆర్ విద్యార్థులు

బద్వేలు, జనవరి 3 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో శ్రీబిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రామలక్ష్మీరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు జననీ సురక్షయోజన, జననీ శిశుసురక్ష కార్యక్రమం ప్రధానమంత్రి మాతృత్వయోజన, ఎన్టీఆర్ బేబీకిట్, తల్లీ, బిడ్డ ఎక్స్‌ప్రెస్, మహిళా మాస్టర్ హెల్త్ చెకప్ తదితర ఆరోగ్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త జీవీ రామవరెడ్డి, ఎన్‌సీసీ సమన్వయకర్త హరిహరనాథ్‌రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

గోపవరం, జనవరి 3 : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ ప్రభాకరరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బేతాయపల్లెలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకర, ఆనంద దాయకమైన సమాజం ఏర్పాటు కావాలంటే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి, సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మజ, హౌసింగ్ ఏఈ రఫికుద్దీన్, పీఆర్ ఏఈ చిట్టిబాబు, వ్యవసాయాధికారి శివరామక్రిష్ణారెడ్డి, పశువైద్యాధికారి నరసింహారెడ్డి, ఏపీఓ నరసింహులు, పంచాయితీ కార్యదర్శి విజయకుమార్, వీఆర్వో నరసింహులు, సర్వేయర్ ఓబయ్య, ఎంపీటీసీ నాగవేణి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

కలసపాడు, , జనవరి 3 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజేంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తెల్లపాడు, పుల్లారెడ్డిపల్లెపంచాయితీల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షన్లను, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అలాగే చంద్రన్నకానుకలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఈశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు శుద్ధ జలాన్ని అందివ్వడం హర్షణీయం


ఆర్వోప్లాంట్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్

గోపవరం, జనవరి 3 : సరస్వతీ శిశుమందిర్‌లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు శుద్ధ జలాన్ని అందించాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని తహసీల్దార్ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం బద్వేలు పట్టణంలోని సరస్వతీశిశుమందిర్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరి తమ సొంత నిధులతో ఆర్వో వాటర్‌ప్లాంట్లను తహసీల్దార్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీహరి మాట్లాడుతూ సరస్వతీ శిశుమందిర్ లోనే తన విద్యాభ్యాసం జరిగిందని, తన వంతు సాయంగా ఆర్వో ప్లాంట్‌ను అందజేశానన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ మెకానిక్ రాఘవ, సరస్వతీ శిశుమందిర్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి



పోరుమామిళ్ల, జనవరి 3 : గత నెల 17వ తేదీ రామాయపల్లెలోని తమ పొలంలో బోరు బావికి విద్యుత్తు కనెక్షన్ కొరకు తీగలులాగుతూ జరిగిన ప్రమాదంలో వీఆర్వో ఎం.చెన్నకేశవులు అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ సంఘటనలో మృతుని సోదరుడు చెన్నక్రిష్ణయ్యకు కూడా శరీరం కాలి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించడంతో ఆ కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతి చెందిన చెన్నక్రిష్ణయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: ఒక్కక్షణం
నౌషాద్	: ఎంసీఏ
లక్ష్మీనరసింహ	: హలో
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: హలో
దేశాయి	: ఎంసీఏ

అంగన్వాడీలకు వస్తువుల పంపిణీ

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 3: మండలంలోని పంచాయతీ కేంద్రమైన పెద్దశెట్టిపల్లె పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు రూ.5 వేలు విలువచేసే వస్తువులను జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు, ఐఏఎస్ అధికారి మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ మేరీలు పంపిణీ చేశారు. పంచాయతీ నిధులతో 5 అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన గ్యాస్‌స్టౌవ్‌లు, చాపలు తదితరవి అందజేశారు.



పథకాల సమాచారం తెలిసిన వారే ధనికులు

జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు మధుసూదన్‌రెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 3: ప్రభుత్వ పథకాల సమాచారం తెలిసినవారే ధనికులు అవుతారని జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు ఐఏఎస్ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దశెట్టిపల్లె గ్రామంలో జన్మభూమి గ్రామసభకు పరిశీలకుడు, ఐఏఎస్ అధికారి మధుసూదన్‌రెడ్డి అతిథిగా విచ్చేశారు. పరిశీలకుడు మాట్లాడుతూ జన్మభూమి అంటే కేవలం పింఛను, రేషన్‌కార్డుల పంపిణీ మాత్రమే కాదన్నారు. వృద్ధులను కొడుకులు కచ్చితంగా ఆసరాగా ఉండి వారి ఆలనా పాలన చూడాలన్నారు. రూ.వెయ్యితో జీవించ లేరన్నారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రతి శాఖాధికారులు చెప్పిన పథకాలను విని అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రతిఒక్కరూ గుర్తించి జన్మభూమిలో వాటి పనితీరును తెలియజెప్పాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బందెల మేరీ, ఎంపీటీసీ సభ్యులు మేరీలతో కలిసి పరిశీలకుడు మధుసూదన్‌రెడ్డి, కానుకలను పంపిణీ చేశారు.


సంక్రాంతి కానుకలు అందజేస్తున్న దృశ్యం

జలాశయం నీటిని వదలాలి

పెన్నానదికి మైలవరం జలాశయం నిర్మించిన తర్వాత తక్కువసార్లే నీరు పారిందని, ఏళ్ల తరబడి నీరు లేక భూగర్భజలాలు అడుగంటిపోయాయని మైలవరం జలాశయ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ బాబుల్‌రెడ్డి, పరిశీలకుడికి వినతిపత్రం అందజేశారు. జలాశయం నీటితో కళకళలాడుతోందని పెన్నానది పరివాహక ప్రాంతాలకు నీటిని వదలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ధనుంజయబాబు తదితర మండలాధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు

తమకు గృహాలు కావాలని, రుణాలు మంజూరు చేయాలని పింఛన్, రేషన్‌కార్డులకై వినతులు అందజేశారు. కొత్తపేటలోని అల్లుళ్లపేటలో కొన్ని గృహాలకు విద్యుత్ సౌకర్యం లేదని, స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

సంక్షిప్తం



చేనేత ఉద్యమం ఫలించబోతున్నది

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3: 77 మంది చేనేతలకు మంజూరైన పింఛన్లు పంపిణీ చేయాలని గత నెల నుంచి చేస్తున్న ఉద్యమం ఫలించబోతున్నదని వైసీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు చిప్పగిరిప్రసాద్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం చేనేత కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష 7వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలను సాయంత్రం పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిప్పగిరిప్రసాద్ పండ్ల రసం ఇచ్చి చేనేతల దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా మురళీ, ప్రసాద్‌లు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా ఉద్యమించక తప్పదన్నారు. నెలరోజులపాటు పింఛన్లకోసం ఉద్యమించిన తరుణంలో గురువారం పంపిణీ చేస్తామని మున్సిపల్ అధికారులు ప్రకటించడం హర్షణీయమన్నారు. చేనేత కార్మికుల కళ్లలో ఆనందం చూడ్డానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి రాజీలేని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు బలిమిడి చిన్నరాజు, నాగభూషణం, పెంచలయ్య దీక్షలో కూర్చున్న కార్మికులు కంభం రామాంజనేయులు, కాటం ఈశ్వరయ్య, చెడవాడ సుబ్రమణ్యం, చెన్నా శేషయ్య, రామచంద్రుడు, లక్ష్మణ్‌స్వామి, సాధు పద్మావతి, వద్ది మహాలక్ష్మి, సుబ్బలక్షుమ్మ, లక్ష్మిదేవి, చౌడం లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

జన్మభూమిలో ఆరోగ్య పథకాల ప్రదర్శన

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 3 : ఆరోగ్యం ఆనందం అంశం కింద ఆరోగ్య పథకాల గురించి అవగాహన కల్గించే దిశగా వైద్య ఆరోగ్యశాఖ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రదర్శన నిర్వహించారు. బుధవారం సంజీవనగర్ ఎస్సీ హాస్టల్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం అందిస్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవ, సీఎంఆరోగ్య కేంద్రాలు, ఉచిత డయాలసిస్ సేవలు, ఆరోగ్యరక్ష, జననీసురక్ష యోజన, ఎన్టీఆర్ బేబీకిట్, పీఎం మాతృత్వ అభియాన్, 108 అంబులెన్స్, మాతాశిశు సంరక్షణ, తదితర వాటిని గురించి వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, వైద్యులు రాజేశ్వరీ, సూర్యకుమారి, ప్రియాంక, సూపర్‌వైజర్ విజయకుమారి, హెచ్ఐవీ, టీబీ, ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేతల సంక్షేమమే టీడీపీ ధ్యేయం : ఛైర్మన్ రఘు


విలేకరులతో మాట్లాడుతున్న ఛైర్మన్ రఘురామిరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3: చేనేతలు టీడీపీకి ఆత్మబంధువులని చేనేతల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మంజూరు చేయని విధంగా చేనేతలకు పింఛన్లు మంజూరు చేసిందన్నారు. జిల్లాకు మూడు వేల పింఛన్లు మంజూరయ్యాయని, ప్రొద్దుటూరులో ఎంత మంది చేనేత కార్మికులు అర్హులు ఉన్నారో అందరికీ పింఛను అందజేస్తామన్నారు. అక్టోబరులో మంజూరైన 77 మందితోపాటు మరో 149 కలిపి మొత్తం 226 చేనేత పింఛన్లు గురువారం మంత్రి ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నామన్నారు. 11వ వార్డులోని కాన్పుల ఆస్పత్రిలో 226 మంది చేనేతలకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా 40 మందికి కుట్టుమిషన్లు పంపిణీ జరుగుతోందన్నారు. చేనేత కార్మికులందరూ ఉదయం 10 గంటలకు శ్రీరాములపేటలోని కాన్పుల ఆస్పత్రి జన్మభూమి సభకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు పుల్లయ్య, మార్కాపురం బాబు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఫరీద్, రాజేష్‌లు పాల్గొన్నారు.

చేనేతల పింఛన్ల పంపిణీ : కమిషనర్

చేనేత కార్మికులకు మంజూరైన 226 పింఛన్లను గురువారం ఉదయం 10 గంటలకు 11వ వార్డులోని శ్రీరామలపేట కాన్పుల ఆస్పత్రిలో జరిగే జన్మభూమి సభలో పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ శేషన్న తెలిపారు. రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులంతా పింఛన్లు తీసుకోవాలన్నారు.

టీవీలలో జన్మభూమి ప్రసారం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు చేపట్టిన జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని అంగన్వాడీ పాఠశాల టీవీలలో ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేశారు. రోజు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జన్మభూమిలో పాల్గొనే సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని ప్రసారం చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ఐసీడీఎస్, అర్బన్ ప్రాజెక్టులో 196 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా 24 సెంటర్లలో టీవీలు ఉన్నాయి. తొమ్మిది మున్సిపల్ పాఠశాలలు, 25 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలు ఉండగా 24 పాఠశాలలో టీవీలు ఉన్నాయి. ఈ పాఠశాలలోని టీవీలకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డిస్ వైర్లు, సెటాఫ్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నారు. సీఎం ప్రసంగాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయు లు, కౌన్సిలర్లు, స్థానికులు వీక్షించే అవకాశం కల్పించారు. సీఎం సందేశాన్ని ఫొటోలతో వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించా రు. ఇప్పటికే 10 టీవీలలో జన్మభూమి ప్రసారాలు చేశామని, మిగిలిన టీవీలకు గురువారం ఏర్పాటు చేస్తామని యూఎల్‌బీ కోఆర్డినేటర్ ఉపేంద్ర పేర్కొన్నారు. సెటాఫ్ బాక్సులు ఉన్న టీవీలో 126వ చానల్‌లో, అన్‌లాగ్‌లో 14వ చాన్‌లో, మనటీవీలో జన్మభూమి కార్యక్రమం ప్రసారమవుతుందని తెలిపారు. దీని వలన ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి విద్యార్థులు, ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటారని తెలిపారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 3 : స్థానిక ఒంటేరు ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘ సంస్కర్త సావిత్రీపూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యాయుడు సుందరం, బీసీ సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళీ, సెన్సార్‌బోర్డు మెంబర్ డాక్టర్ మధుసూదన్, పీడీ సహదేవరెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్ర, కిశోర్, కేరోజీ, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం ముట్టడి

▸▸ ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం సభకు తీసుకెళ్లి మోసం చేశారని ఆవేదన

జమ్మలమడుగు రూరల్, జనవరి 3 : జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయాన్ని బుధవారం రాత్రి 8 గంటలకు ప్రజలు ముట్టడి చేశారు. తమకు ఇండ్లస్థలాల పట్టాలు ఇస్తామని సీఎం సభకు తరలి రావాలని టీడీపీ కార్యకర్తలు ఇంటింటికి వచ్చి ఉదయాన్నే రావాలని చెప్పారన్నారు. ఇండ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలు, రేషన్‌కార్డులు సీఎం సభ వద్ద పంపిణీ చేస్తారని ఆశ కల్పించారన్నారు. సీఎం చంద్రబాబు పార్నపల్లె పర్యటనకు వస్తున్నారని, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడానికి వస్తారని, పులివెందులలో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని చెప్పారన్నారు. ఇండ్ల స్థలాల పట్టాలు ఇస్తామని చెప్పడంతో తామంతా ఆశతో సభకు వెళ్లామన్నారు. సభలో తమను ఎవరూ పట్టించుకోలేదని, ఇండ్లస్థలాల పట్టాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల సభకు వెళ్లి రాత్రి సంబంధిత ప్రజలు తహసీల్దారు కార్యాలయం వద్ద ముట్టడి చేశారు. దీంతో తహసీల్దారు కార్యాలయంలోని అధికారులు ప్రజలకు సర్దిచెప్పలేక వెళ్లిపోయారు. అలాగే తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలను గమనించి ఎవరికి ఏమి చెప్పలేక చల్లగా జారుకున్నారు. తమకు పట్టాలు ఇచ్చేదాకా ఇక్కడి నుంచి కదిలేది లేదని ప్రజలు కూర్చున్నారు. ఉదయం నుంచి రాత్రి దాకా పనిలేక, తిండిలేక కష్టాలు పడ్డామని బాధిత ప్రజలు వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రజలకు సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. ఉదయం తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి వచ్చిన తర్వాత వచ్చి కలవాలని పోలీసులు వారికి చెప్పారు.


జమ్మలమడుగు తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడించిన ప్రజలు

సీపీఐ నూతన కమిటీ ఎన్నిక

సంబేపల్లె, జనవరి 3: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సంబేపల్లె మండల నూతన కమిటీ ఎన్నిక బుధవారం ఏకగ్రీవంగా జరిగింది. మండల కేంద్రంలో జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథ్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శిగా పెనుగొండ శివప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా రమణ, భాస్కర్‌రెడ్డి, ఆంజినేయులు, నాగరాణి, రేణుక, మరో 11 మందిని ఎన్నుకున్నారు.


మాట్లాడుతున్న విశ్వనాథ్

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

▸▸ 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


రాయచోటి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటిటౌన్, జనవరి 3: రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైనవారికి అందాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం పట్టణంలోని కొత్తపల్లె ఉర్దూ పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతోనే పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, నీటిపైపులైన్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరించి పక్కా గృహాలను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

సభలో అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా బయటకు వెళ్లిన అధికారులపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రచార ఆర్భాటాలు మానాలని ఆయన హితవు పలికారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అగ్రికల్చర్ ఏడీ విజయచంద్ర పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం కుర్నూతల పంచాయతీలో సర్పంచు లక్ష్మిదేవమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అందిస్తోందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రమణ, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, స్పెషలాఫీసర్ శివప్రసాద్, ఏవో వెంకట్రమణారెడ్డి, హౌసింగ్ ఏఈ రెడ్డెయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామాపురం మండలంలో...

రామాపురం, జనవరి 3: పేదల సంక్షేమమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లె పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లెలో బుధవారం గ్రామ సర్పంచ్ వెంకట్రమణ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవలా నాయక్, ఎంపీడీవో రహీం, ఎంఈవో రామక్రిష్ణుడు, ఈవోపీఆర్డీ శ్రీనివాసులరెడ్డి, వైద్యాధికారి చంద్రశేఖర్, ఏపీవో పెంచలయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రతాప్‌రెడ్డి, టీడీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు వై. శేఖర్, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'

గాలివీడు, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తూముకుంట, తలముడిపి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమిలో అర్జీల వెల్లువ

చిన్నమండెం, జనవరి 3: చిన్నమండెం మండలంలోని పడమటికోన, చిన్నర్సుపల్లె గ్రామాలలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలలో అర్జీలు వెల్లువెత్తాయి. పడమటికోన సభలో 159 అర్జీలు రాగా, చిన్నర్సుపల్లె 74 అర్జీలు వచ్చాయని మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్లై, ఎంపీడీఓ జీవీ రమణారెడ్డి, తహశీల్దార్ మల్లికార్జున పేర్కొన్నారు. పడమటికోన, చిన్నరుస్పల్లెల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్‌లు జయమ్మ, సునీత, ఎంఈఓ శివనాయక్, ఏఓ నాగమణి, ఈఓపీఆర్‌డి పద్మావతి, డాక్టర్ మధుసూధన్‌రెడ్డి, పశువైద్యాధికారి నాగలింగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


లక్కిరెడ్డిపల్లె కుర్నూతలలో సీమంతాలు చేస్తున్న ఏడీ విజయచంద్ర


రామాపురం వెంకటరెడ్డిగారిపల్లెలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి


చిన్నమండెం చిన్నర్సుపల్లెలో చంద్రన్న బీమా ఉపకార వేతనాలను పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్లై

'జన్మభూమి' సాక్షిగా వితంతు కంట కన్నీరు

▸▸ ఐదేళ్లుగా తిరుగుతున్నా పింఛను రాలేదని కంటతడి

సంబేపల్లె, జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని తెలుగుదేశం ప్రభుత్వం గొప్పలు చెప్పుకొనే జన్మభూమి సాక్షిగా ఓ వితంతువు మహిళ కంట తడిపెట్టుకొన్న సంఘటన బుధవారం సంబేపల్లె మండలం ప్రకాశ్‌నగర్‌కాలనీలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో చోటుచేసుకుంది. ఆ వివరాల్లోకి వెళితే... సంబేపల్లె మండలం పీఎన్‌కాలనీ గ్రామం గొల్లపల్లెకు చెందిన తోట వెంకట్రమణమ్మ భర్త 5 సంవత్సరాల క్రితం గుండెజబ్బుతో మృతి చెందాడు. నాటి నుంచి నేటి వరకు ఆ వితంతువు మహిళ భర్త డెత్ సర్టిఫికెట్ చేతపట్టుకుని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి జన్మభూమి గ్రామసభకు హాజరవుతూ దరఖాస్తు ఇస్తూనే ఉంది. అయితే ఆ వితంతువుకు పింఛన్ మాత్రం రాలేదు. కానీ 5 సంవత్సరాలలో కేవలం దరఖాస్తుల కోసమే రూ.5 వేల వరకు ఖర్చు చేసుకొంది. ప్రతి రోజు కూలి పనులకు వెళ్లి తన ఇరువురు కుమార్తెలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ పేదరాలి గోడు అటు అధికారులకు కానీ, ఇటు ప్రజాప్రతినిధులకు కానీ పట్టడం లేదు. తాజాగా బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభకు వెళ్లిన ఆమెకు మళ్లీ నిరాశే మిగిలింది. దీంతో 5 సంవత్సరాలుగా పింఛన్ కోసం కాళ్లు అరిగేలా తిరిగిన ఆమె బాధను ఆపుకోలేక అధికారుల సాక్షిగా కన్నీరు మున్నీరుగా విలపించింది. అయినా అధికారులకు మాత్రం ఆమెపై కనికరం లేకపోయింది. ఇక నాకు పింఛన్ రాదేమో అనుకుంటూ మనుస్సులోనే కుమిలిపోతూ అధికారులను, ప్రజాప్రతినిధులను నిందిస్తూ గ్రామసభ నుంచి వెళ్లిపోయింది. ఈమే కాదు.. ఇలాంటి అభాగ్యులు ఎంతో మంది పింఛన్‌ల కోసం పడిగాపులు కాస్తూనే ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, స్పెషలాఫీసర్ సావిత్రి, తహసీల్దార్ చంద్రమ్మ, ఈవోఆర్డీ నరసింహులు, ఏవో రమేష్‌బాబురావ్, పీఎన్‌కాలనీ సర్పంచ్ శశిధర్‌రెడ్డి, మోటకట్ల సర్పంచ్ రెడ్డెమ్మ, కాకులపల్లె రమణారెడ్డి, నూరెకరాల రంగారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


జన్మభూమిలో కన్నీటి పర్యంతమవుతున్న బాధితురాలు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గాలివీడు, జనవరి 3: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఎగువ గొట్టివీడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న, శివభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అలియా బేగం, నిర్మలాదేవి, మధుమతి, శేషయ్య, శివలక్ష్మి, దుర్గాదేవి, సుజాతమ్మ, అంజలి, శృతిప్రియతో పాటు శివారెడ్డి, జనార్ధన్, చక్రపాణి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయునులను సన్మానిస్తున్న దృశ్యం

సంక్షిప్తం

12న వికలాంగుల సమావేశం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3: ఈనెల 12వ తేదీన లక్కిరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో రాయలసీమలోని అంధులందరూ సమావేశానికి హాజరుకావాలని జిల్లా అంధుల సొసైటీ ప్రెసిడెంట్ ఓబయ్య తెలిపారు. ఈ సమావేశానికి అంధులశాఖ రాష్ట్ర అధ్యక్షుడు హాజరవుతారని, లూయిబ్రెయిల్ జయంతిని పురష్కరించుకుని అంధుల బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచే కాకుండా రాయలసీమ నుంచి అంధులందరూ హాజరవుతారని ఆయన కోరారు.

చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోండి


సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న శేఖర్

రామాపురం, జనవరి 3: చంద్రన్న సంక్రాంతి కానుకలతో ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు యర్రబోలు శేఖర్ అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీ పక్కీరుపల్లెలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, సర్పంచ్ రమణమ్మ, టీడీపీ నాయకులు భాస్కర్, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన లబ్ధిదారులు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన సభకు ఇంటి పట్టాల లబ్ధిదారులు తరలివెళ్లారు. ఇళ్లపట్టాలు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు, పింఛన్ల కోసం రెవెన్యూశాఖ వారి ఆధ్వర్యంలో సీఎం సభకు తరలివెళ్లారు.


బయలుదేరుతున్న లబ్ధిదారులు



ప్రభుత్వ అబ్జర్వేషన్ హోం తనఖీ

కడప లీగల్, జనవరి 3 : కడప నగరం పాత కలెక్టరేట్ సమీపంలోని ప్రభుత్వ అబ్జర్వేషన్ హోంను బుధవరం లోక్ అదాలత్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యు.యు. ప్రసాద్ ఆకస్మికంగా తనఖీచేశారు. ఉచిత న్యాయసహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్, హోం సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

నేడు ఉచిత ఎముకల సాంద్రత పరీక్ష శిబిరం

కడప మారుతీనగర్, జనవరి 3 ః నగరంలోని పాలెంపాపయ్య వీధిలో ఉన్న డాక్టర్ అమీర్ బాష ఫిజియోథెరపి క్లినిక్ లో ఈ నెల 4వతేది గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉచిత ఎముకల సాంద్రత పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ క్లినిక్ వైద్యుడు అమీర్‌బాష తెలిపారు. అంతేకాకుండా కీళ్లు, మోకాళ్లు, నడుము, మెడ, భుజాల నొప్పులతో బాధపడే వారికి కూడా ఉచిత వైద్యసేవలు అందించనున్నామన్నారు. రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలు, స్టెరాయిడ్ మందులు వాడేవారు, సన్నగా ఉన్నవారు, ఆపరేషన్ ద్వారా గర్భసంచి తీయించుకున్నవారు, మద్యపానం, స్మోకింగ్ ఉన్నవారు తప్పనిసరిగా హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

181వ రోజుకు చేరిన ఉక్కుదీక్షలు



దీక్షలు ప్రారంభిస్తున్న రైతు సంఘం నాయకుడు

కడప రవీంద్రనగర్, జనవరి 3 ః నగరంలో రాయలసీమ హక్కు నినాదంతో ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉక్కు దీక్షలు బుధవారం నాటికి 181వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలను రాయలసీమ రైతు సంఘం నాయకుడు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ దీక్షల్లో తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారిణి సావిత్రిభాయిపూలే



పూలమాల వేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

కడప రవీంద్రనగర్, జనవరి 3 ః సామాజిక విప్లవకారిణి సావిత్రిభాయి పూలే అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.గంగాసురేష్ అన్నారు. బుధవారం సావిత్రిభాయి 187వ జయంతి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంకుశం, క్రాంతి, గంగాధర్, ఈశ్వర్, కళాశాల ప్రిన్సిపల్ మస్తాన్, వాణి, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పాత కడప





అధ్వానంగా ఉన్న మురుగుకాలువ, గవర్నమెంట్ స్కూల్ దగ్గర ఉన్న మురుగు గుంతలు

కడప, రవీంద్రనగర్ జనవరి 2 : కడప నగరంలోని పాతకడప దళితవాడలో అన్నీ సమస్యలే. పాతకడప ప్రభుత్వ పాఠశాల సమీపాన మురుగు కుంటలు అధికంగా ఉన్నాయి. వీటిలో పందులు స్వైర్యవిహారం చేసి అలాగే గృహాల వద్దకు వస్తున్నాయి. దీంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా పాఠశాల సమీపంలో ఉండడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ రోగాలు వ్యాపిస్తాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. స్థానికంగా మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు అంటున్నారు. కాలువల్లో ప్రవహించాల్సిన నీరు పలు ప్రాంతాల్లో నిల్వ ఉండడంతో పరిస్థితి చాలా దారుణంగా ఉందని అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని ఆదుకోవాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మురుగు గుంతలను పూడ్చండి



ఈ మధ్య మా మనవరాలు ఆడుకుంటూ గృహాలకు సమీపంగా ఉన్న మురుగు గుంతలో పడిపోయింది. మేము చూస్తున్నాం కాబట్టి సరిపోయింది. లేదంటే ఎంత ప్రమాదం జరిగి ఉండేదో .

● సూరయ్య, స్థానికుడు

ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఫలితాలు విడుదల

బీఏ 86 శాతం, బీకాం 89 శాతం, బీఎస్సీ 94 శాతం ఉత్తీర్ణత

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 3 ః ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)లో బుధవారం డిగ్రీ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బనరసయ్య ప్రకటించారు. కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో సెమిస్టర్ 1,3,5 పరీక్షల ఫలితాల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తృతీయ సంవత్సరానికి సంబంధించి బీఏలో 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బీకాంలో 89 శాతం, బీఎస్సీలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫలితాల వివరాలు కళాశాల వెబ్‌సైట్‌లో ఉంటాయన్నారు. అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.హరిప్రసాద్, ఎం.రమే ష్, స్టాఫ్ కౌన్సిల్ సభ్యులు, డీటీపీ ఆపరేటర్ ఉదయ్‌కుమార్, అధ్యాపకబృందం తదితరులు పాల్గొన్నారు.



ఫలితాలు విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ సుబ్బనరసయ్య, అధ్యాపకులు

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి

ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 3 ః రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కడప నగరం ఎన్‌జీవో హోంలో బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని కర్నూలులోనూ, హైకోర్టు గుంటూరులో ఉండేదన్నారు. 1956లో ఏపీలో తెలంగాణ కలిసిన తరువాత రాయలసీమ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందన్నారు. 2014లో మళ్లీ తెలంగాణ విడిపోయిన తరువాత శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో ఉండాల్సిన రాజధాని కోస్తాలో ఏర్పాటు చేశారు. కాగా హైకోర్టు రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. రాజధానిని పోగొట్టుకున్న రాయలసీమ హైకోర్టు సాధనకు ఈ నెల 7న కడప నగరం ఎన్‌జీఓ హోంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మహేష్, రాజేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవిశంకర్‌రెడ్డి

'ఉక్కు' నిర్మాణం జరగకపోతే మూల్యం చెల్లించక తప్పదు

సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య

కడప రవీంద్రనగర్, జనవరి 3 ః కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీకి ఏప్రిల్ నాటికి శంకుస్థాపన చేయకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన మూల్యం చెల్లించక తప్పదని, ఏప్రిల్ 7న మహాప్రదర్శన ద్వారా తగిన గుణపాఠం చెబుతామని సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య హెచ్చరించారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి పులివెందుల జన్మభూమిలో ఎక్కడ ప్రశ్నిస్తారో ఉక్కు ఉద్యమంపై నిలదీస్తారని ముందస్తుగా పోలీసులచే ఉక్కుపాదాలతో అక్రమంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం, ఉపాధ్యక్షుడు వెంకట్రామ్‌లను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో జిల్లాపర్యటనలకు వచ్చిన సందర్భంలో హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, రిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని, అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, మూతబడిన పరిశ్రమలను తెరిపిస్తామని, ఇళ్లు లేనివారికి కట్టిస్తామని చెప్పిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించారు.

ఇందిరానగర్‌లో 3 ఫేజ్ కరెంట్‌ను ఏర్పాటు చేయాలి

కడప, రవీంద్రనగర్ జనవరి 3 : కరెంటు దాగుడు మూతలను అరికట్టాలని, విద్యుత్ జీవితాలతో ఆటలు వద్దని సీకేదిన్నె ఏపీ ట్రాన్స్‌కో ఏఈకి ఆర్‌సీపీ నగర కార్యదర్శి సభ్యుడు ప్రసాద్ బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నగర శివారు ప్రాంతమైన 15వ డివిజన్‌లో ఇందిరానగర్ ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ కరెంట్ కష్టాలు తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇందిరానగర్‌లో 3 ఫేజ్ కరెంట్ ఏర్పాటు చేసి కష్టాలను తీరుస్తారన్నారు. ప్రారంభంలో వేసిన ట్రాన్స్‌ఫార్మర్స్ నేటికీ దర్శనమిస్తున్నాయి. రాత్రిపూట ఫీజులు అధికంగా పోతున్నాయని పిల్లలకు ఎగ్జామ్స్‌కు తీవ్ర ఇబ్బందిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు సేల్స్ రెప్రజెంటేటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కడపకలెక్టరేట్, జనవరి 3 ః నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రమంలో వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీలో సేల్స్ రెప్రజెంటేటివ్ ఉద్యోగాల కొరకు 5వతేదిన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి రామమోహన్‌రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్వహించు ఇంటర్వ్యూలు కొత్త కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల పురుష అభ్యర్థులు 19-30 సంవత్సరాల మధ్య ఉండి పదో తరగతి ఆపై పాసైన వారు అర్హులన్నారు. ఎంపికైన వారు జిల్లాలోని అన్ని మండలాల వారీగా సేల్స్ రెప్రంజేటివ్‌లుగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 8790156565కు సంప్రదించాలన్నారు.



695మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

పోరుమామిళ్ల, , జనవరి 3 : మండలంలోని రామాయపల్లె, ముస్లిం కోట, ఈదుళ్లపల్లె, ఇందిరానగర్, ముస్లింకోట పాఠశాలల్లోని 695 మంది విద్యార్థులకు చిత్తా శౌరిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాప కులు డాక్టర్ గీతా తోమాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం 2100 నోటుపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఒత్తిడిని జయిస్తే విజేతలుగా నిలుస్తారు

కాశినాయన, జనవరి 3 : విద్యార్థులు చదువులో ఒత్తిడిని జయిస్తే విజేతలుగా నిలుస్తారని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొడిగుడ్లపాడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు అధ్యక్షతన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులకు అవగా మన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలకు సంబం ధించిన మెలకువలతోపాటుతో పలు సూచనలను కూడా అందించారు. ఉపాధ్యాయులు సన్నపురెడ్డి వెంకటరా మిరెడ్డి, రోశిరెడ్డి, శివకుమార్, హుస్సేన్‌పీ రా, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే మెరుగైన ఫలితాలు

పోరుమామిళ్ల : విద్యార్థులు ప్రణా ళికాబద్ధంగా లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించి మెరుగైన ఫలితాలు సాధించాలని పోరుమామిళ్ల ఎస్‌ఐ పెద్ద ఓబన్న అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక దేశాయి థియేట ర్‌లో దత్తసాయి జూనియర్ కళాశాల వార్షిక వేడుకలు జరిగాయి. ఈ సం దర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమాలతో అలరించారు. డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి, ఏపీజీబీ మేనేజర్ కోటేశ్వరరావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, కరెస్పాండెంట్ ఓబుళరెడ్డి, దశ రథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి

పోరుమామిళ్ల : యాదవ సంఘం ఉద్యో గులు ఐక్యంగా ఉండాలని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ పేర్కొన్నారు. బుధ వారం పోరుమామిళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాదవ ఉద్యోగుల సంఘం సంస్థ ఆధ్వర్యంలో రూపొందిం చిన క్యాలెండర్లను ఆయన ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో స్టేట్ కన్వీనర్ అంకయ్యయాదవ్, బద్వేలు కన్వీనర్ నాగయ్యయాదవ్, గుర్రయ్యయాదవ్, పోరుమామిళ్ల సంఘం నాయకులు వీర య్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణాను అరికడదాం

కాశినాయన, జనవరి 3 : ఎర్రచందనం అక్రమ రవాణాను సమిష్టిగా అరికడదా మని ఫారెస్ట్ టాస్క్‌ఫోర్స్ డిప్యూటీరేంజ్ ఆఫీసర్ దుర్గారాంప్రసాద్ పిలుపుని చ్చారు. బుధవారం మండలంలోని ఇటు కుళ్లపాడు గ్రామంలో ఎర్రచందనం అక్ర మరవాణాపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం ఎంతో విలువైన అటవీసంపద అని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అం దరిపై ఉందన్నారు. ఇటుకుళ్లపాడు బీట్ ఆఫీసర్ గోపాలక్రిష్ణ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రీభాయ్‌పూలేను ఆదర్శంగా తీసుకోవాలి...ఘనంగా జయంతి

బద్వేలు టౌన్, జనవరి 3 : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయిపూ లేనని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పూలే ఆశయసాధన సమితి చైర్మన్ గురుమూర్తి అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతిని బుధ వారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీవిద్య ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుం దని, సావిత్రీభాయ్ విద్యనేర్చుకొని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేసింద న్నారు. స్త్రీల అభివృద్ధికోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలన్నారు. మొల్ల సాహి తీపీఠం అధ్యక్షుడు గానుగపెంట హనుమంత రావు, వైసీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోపాల స్వామియాదవ్, ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ బీసీ రమణ, మహిళా అధ్యక్షురాలు నాగభూష ణమ్మ, బీజేపీ జిల్లాఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, బద్దెనకళాపీఠం కార్యదర్శి సాంబశివారెడ్డి పాల్గొన్నారు.


గోపవరంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు


సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సీపీఐ నాయకులు


విజేతకు బహుమతి అందజేస్తున్న నమూనా పాఠశాల ప్రిన్సిపాల్


బి.కోడూరులో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల మండలంలో..

పోరుమామిళ్ల, జనవరి 3 : మహిళా లోకానికి ఆదర్శజ్యోతి, దేశంలో తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రీబాయిపూలేనని సీపీఐ నాయకులు అబ్దుల్‌ఖాదర్ పేర్కొన్నారు. బుధ వారం సీపీఐ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా, మహిళలకు ఆవిద్యను అందించడంలో అనేక అవమానాలను ఓర్చి విద్యబోధించారన్నారు. అనంతరం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో ఏఐటీయూసి మండల కార్యదర్శి పిడుగు మస్తాన్, రవికుమార్, మహ మ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

గోపవరం మండలంలో...

గోపవరం, జనవరి 3 : జాతీయ మహిళా దినో త్సవాన్ని మండలంలోని కాలువపల్లె జిల్లాపరి షత్తు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తొలి తెలుగు మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్‌పూలే చిత్రప టానికి పూలమాలలువేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు వీరజయలక్ష్మి, పాఠ శాల ఉపాధ్యాయులు పీవీ క్రిష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, విద్యాసాగర్, ప్రసాద్, బాబు, సుధారాణి, అనీ షాబేగం పాల్గొన్నారు.

కాశినాయన మండలంలో..

కాశినాయన, జనవరి 3 : సావిత్రీబాయిపూ లేను నేటి బాలికలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నమూనా పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలాదేవి పిలుపునిచ్చారు. బుధవారం సావిత్రీబాయిపూలే 187వ జయం తిని పురస్కరించుకొని మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో నర్సాపురం నమూనా పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ ఆధు నిక భారతదేశ చరిత్రలో ధ్రువతార సావిత్రీభా య్‌పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు వక్తృ త్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారెడ్డి, జోజయ్య, నారాయ ణరెడ్డి, విజయరామిరెడ్డి, నమూనా పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బాలిరెడ్డి, ఆయాపాఠశా లల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బి.కోడూరు మండలంలో..

బి.కోడూరు, జనవరి 3 : మండల పరిధిలోని ఐత్రంపేట జిల్లాపరిషత్తు హైస్కూలు, కస్తూ ర్బాగాంధీ పాఠశాలల్లో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సావిత్రీ బాయిపూలే ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళా ఉపాధ్యా యులకు శాలువాలతో సత్కరించారు. కార్యక్ర మంలో రమణమూర్తి, బాబూరావు, జయరా మయ్య, జేమ్స్, విజయరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే జన్మభూమి

బి.కోడూరు, జనవరి 3 : పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ బోరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తంగెడుపల్లెలో ఉపసర్పంచ్ సుందరరావు అధ్యక్షతన ఎంపీడీఓ మల్లయ్య ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సీల్దార్ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి శ్మశానం లేదని, ఆ స్థలాన్ని పరిశీలించాని... స్థలాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. 6 కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందించారు. అలాగే ప్రతి ఇంటికి విద్యుత్తు బిల్లులు అధి కంగా వస్తున్నాయని, ఒక్కొక్క ఇంటికి రూ.10వేల నుంచి 30వేల వరకు అధికంగా వస్తున్నాయని, వీటిపై విద్యుత్తు అధికారులు దృష్టిపెట్టి అధిక బిల్లు రాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి తాలూకా స్పెషల్ ఆఫీసర్, ఎంఈఓ, ఏపీఎం సుజాత, ఏపీఓ నాగిరెడ్డి, ఏఓ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీహెచ్ ఓ నరసింహారెడ్డి, అంగన్వాడీ సూపర్‌వైజర్ పార్వతి, అధికారులు పాల్గొన్నారు.


చంద్రన్నకానుకలను అందిస్తున్న ఎంపీపీ పద్మావతి, అధికారులు

ప్రభుత్వ ఫలాలు అందించేందుకే జన్మభూమి

కాశినాయన, జనవరి 3 : అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే దుకే జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ రాజేష్, ఉదయసంతోష్, ఎంపీడీఓ సృజన్‌కు మార్‌లు పేర్కొన్నారు. బుధవారం మండలం లోని సావిశెట్టిపల్లె, రంపాడు గ్రామాల్లో సర్పంచ్ శ్రీనివాసులు, ఖుద్రాలక్ష్మీదేవిల అధ్యక్ష తన 5వ విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. గ్రామసభల్లో మొత్తం 37 అర్జీలు ప్రజల నుంచి వివిధ సమ స్యలపై అందాయి. రంపాడు గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంఈఓ బాలఓబయ్య, ఏపీఎం ఆంజనే యులు, డీటీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ కార్యాల సూపర్నెండెంట్ ఆంజ్రయ్య, ఏపీఓ చంద్రశే ఖర్, ఆర్‌ఐ శ్రీనివాసులు, ఎంపీఐఓ శ్రీనివాసు లరెడ్డి, టీడీపీ నాయకులు క్రిష్ణారెడ్డి, పలు పురు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా రితేష్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, జనవరి 3 : మాజీ మంత్రి, దివంగత బిజివేముల వీరారెడ్డి మనవడు, యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధ వారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో అభిమానులు, టీడీపీ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కేక్‌ను కట్‌చేసి అభిమా నులకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువనేత రితేష్‌కుమార్ రెడ్డి ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ వారి ఆదరాభి మానాలు పొందుతున్నారన్నారు. భవిష్యత్‌లో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకో వాలని ఆకాంక్షించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీదేవి, శ్రీలక్ష్మీవిద్యారణ్య హైస్కూలు కరెస్పాండెంట్ గాజులపల్లె శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బా రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి, టీడీపీ మండల నాయకుడు గోడి రమణారెడ్డి, సర్పంచ్ రమణారెడ్డి, టీడీపీ బి.కోడూరు మండల అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సాదికారి రంతు, కేవీసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఏపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పోరుమామిళ్ల, జనవరి 3 : ఏపీయూఎస్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జయరాములు ఆవిష్కరించారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రూపొం దించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలు, చరిత్ర, విలువలు, దేశభక్తిని, దైవభక్తిని ప్రాధాన్యతను తెలియజేస్తూ, ఉపాధ్యా యులకు ఎనలేని సేవలు అందిస్తున్న సంస్థ ఏపీయూఎస్ అన్నా రు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు కల్లూరి రామక్రిష్ణారెడ్డి, శెట్యం చెన్నయ్య, గురుమూర్తి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో శాంతి ర్యాలీ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి సర్కిల్‌లో మానవ హారం ఏర్పాటు చేశారు. జీవనజ్యోతి, ఆదిత్య పాఠశాలల విద్యార్థులు, గౌరీశంకర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం నూతన సభ్యులు ప్రమాణస్వీకారం చైర్మన్‌గా కళావతి, కోచైర్మన్‌గా గాజులపల్లి రామచంద్రుడు, అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి పుష్పరాజ్, కోశాధికారి లక్షుమన్న, డైరెక్టర్లుగా శ్రీధర్, రామిరెడ్డిలు ప్రమాణం చేశారు. వైకుంఠ రథాన్ని సమకూర్చిన మధుకర్‌రెడ్డి, వాహనషెడ్డును నిర్మించిన డాక్టర్ కిశోర్‌లను ఘనంగా సత్కరించారు.

ఉక్కు ఫ్యాక్టరీతో యువతకు బంగారు భవిష్యత్తు : సీఎం హామీ



ప్రొద్దుటూరు రూరల్, జనవరి 3: ఉక్కు ఫ్యాక్టరీ వస్తుందని, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని సీఎం చంద్రబాబు తనతో చెప్పారని స్టీల్‌ప్లాంట్ సాధన సమితి అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ప్రవీణ్ విలేకరులకు ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఐదవ విడత జన్మభూమి కార్యక్రమానికి పులివెందుల విచ్చేసిన సీఎంను కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో త్వరితగతిన ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తే జిల్లాలో యువత, రాయలసీమలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభించి రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలవవుతుందని విన్నవించినట్లు చెప్పారు.

ప్రజలను మభ్యపెట్టడానికే జన్మభూమి సభలు

» రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేయకనే ప్రచారం » 5, 6 వార్డులో వైసీపీ కౌన్సిలర్ల నిలదీత

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3: పేదల ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామంటూ అబద్దాలు ప్రచారం చేసుకోవడానికి ప్రజలను మభ్యపెట్టడానికి జన్మభూమి సభలు నిర్వహించుకోవడం టీడీపీ ప్రభుత్వానికి సిగ్గుచేటు అనిపించడం లేదా అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మురళీధర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక 5వ వార్డులోని పీడబ్ల్యూ కార్యాలయ ఆవరణలో జన్మభూమి మావూరు సభ ఏర్పాటు చేశారు. వార్డు కౌన్సిలర్, ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి జన్మభూమి సభలో వేదికపై కూర్చోకుండా వేదిక ముందు కింద కూర్చొని నల్లకండువాతో నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల పించన్లు మంజూరు చేసి పించన్ల పండుగను జరుపుతున్నామంటూ అబద్ధపు ప్రచారాలు చేసుకుంటుందన్నారు. రేషన్‌కార్డులు, పించన్లు ఒక్కటికూడా కొత్తవి జన్మభూమి సభలో పంపిణీ చేయకుండా ప్రజలను మభ్యపెట్టుతున్నదన్నారు. దీంతో కమిషనర్ శేషన్న గురువారం మంత్రి ఆదినారాయణరెడ్డి చేతుల మీదుగా 77 మందితో పాటు మరో 149 మందికి కలిపి 226 పించన్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో మురళీ జన్మభూమి సభ నుంచి బాయ్‌కాట్ చేసి వెళ్లిపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ లింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఇన్‌ఛార్జి చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఇ.వి.సుధాకర్‌రెడ్డిలు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



7, 8 వార్డులో జన్మభూమి సభలో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న

పేదలకు అందని వైద్యం

- కౌన్సిలర్ యామిని

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని పేదల పట్ల చాలా వివక్ష, చిన్నచూపు ప్రదర్శిస్తున్నారని 6వ వార్డు కౌన్సిలర్ యామిని విమర్శించారు. బుధవారం 6వ వార్డులోని సరస్వతి విద్యామందరింలో జరిగిన జన్మభూమి సభలో ఆమె వైద్య అధికారులను నిలదీశారు. దీంతో వైద్య అధికారులు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



పుష్పాలంకరణలో భగవాన్ రమణమహర్షి

భక్తిశ్రద్ధలతో రమణమహర్షి జయంతి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: భగవాన్ రమణమహర్షి 138వ జయంతి వేడుకలను బుధవారం రమణమహర్షి హైస్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు వెంకటరమణ, కరస్పాండెంట్ కె.ఎస్.ఆచారి, హెడ్మాస్టర్ రవిప్రకాష్, సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ డీఈవో

ఘనంగా పూలే జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని డిప్యూటీ డీఈవో కుందవరం శ్యామలమ్మ పేర్కొన్నారు. హోమస్‌పేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డీఈవో శ్యామలమ్మ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైనప్పుడే అభివృద్ధి సాధ్యమని భావించి మహిళలకు విద్యాబోధన చేశారన్నారు. అనంతరం యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను డిప్యూటీ డీఈవో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ పట్టణాధ్యక్షుడు సుందరం, కార్యదర్శి సుబ్బరాజు, ఉపేంద్ర, పాఠశాల హెడ్మాస్టర్ రవీంద్రుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుతీరు టీడీపీకే సాధ్యం

రాజుపాళెం, జనవరి 3: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద ప్రజలకు వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నారని మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పగిడాల, మదిరేపల్లె గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ, పక్కాగృహాలు, రైతు రథం ట్రాక్టర్లు తదితర పథకాలు సకాలంలో అందజేయడంతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. పగిడాల గ్రామంలో ఏడీఏ వెంకటసుబ్బయ్య, ఏవో అమర్‌నాథ్‌రెడ్డికి పూలమాలలు వేసి ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌జ్ఞానమూర్తి, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, జడ్పీటీసీ మంజుల, సర్పంచ్ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ పత్రాలు అందిస్తున్న మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు కిరణ్

చిన్న, మధ్యతరహా పెట్టుబడులపై అవగాహన



5వ వార్డు జన్మభూమి సభలో కింద కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: చిన్న, మధ్యతరహా పెట్టుబడుల ప్రాధాన్యత అన్న అంశంపై వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సెబీ ఆర్థిక విశ్లేషకుడు బి.రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చిన్న, మధ్యతరహా ఆర్థిక ప్రణాళికలను ఎంపిక చేసుకుని అమలు చేయడం వలన వారి భవిష్యత్తుకు బంగారుబాట అవుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పెట్టుబడుల వలన వివిధ రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించి అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాబాజీ, ఎంబీఏ, హెచ్‌వోడీ డాక్టర్ హరికిషన్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

9న సీపీఎస్ రద్దుకు తాలూకా కేంద్రాల్లో ధర్నా



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 3: 2004 అక్టోబరు 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ 9వ తేదీ తాలూకా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో ఉద్యోగ , ఉపాధ్యాయుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగుల జీతాల నుంచి తీసుకున్న మొత్తం నిధులకు జవాబుదారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గురవయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణయ్య, మల్లికార్జునరెడ్డి, ఖాదర్‌బాష, చెంచిరెడ్డి, చంద్రశేఖర్, వరప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల ఆత్మగౌరవం మరుగుదొడ్డి నిర్మాణంలోనే

» ఇంటింటికి కుళాయిలు, గ్యాస్ కనెక్షన్లు » జన్మభూమి సభలో కమిషనర్ శేషన్న

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3: ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకుని స్త్రీల ఆత్మగౌరవం కాపాడాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సంజీవనగర్‌లోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో 7, 8 వార్డులకు జన్మభూమి-మావూరు సభలు కౌన్సిలర్లు భ్రమరాంబ, గంగాదేవిల అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికి ఇంటింటికి తాగునీరు అందించడానికి కుళాయిలు మంజూరు చేయనుందన్నారు. మహిళలు వంట ఇంటి కష్టాలు తీర్చడానికి దీపం పథకం ద్వారా రూ.వెయ్యికే గ్యాస్ కనెక్షన్ అందజేస్తున్నదన్నారు. ప్రభుత్వం రేషన్‌కార్డు, పెన్షన్లు, ఇంటి స్థలాలు మాత్రమే కాకుండా విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి కల్పనల దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని జీవితాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు చేశారు. కుట్టుమిషన్లు, చంద్రన్నబీమా, బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ శివగురుమూర్తి, డీఈ రాజేష్, టీడీపీ వార్డు ఇన్‌ఛార్జిలు చెన్నయ్య, యేసుదాసు, ఐసీడీఎస్, విద్యుత్తు, వైద్య, పశుసంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

అక్షర కిరణం సావిత్రీభాయి పూలే

రాయచోటిటౌన్, జనవరి 3: భారతదేశం మొదట ఉపాధ్యాయురాలైన సావిత్రీభాయిపూలే సామాజిక విప్లవ కారిణిగా, విద్యాకిరణంగా భారత సమాజం కీర్తించవచ్చునని ప్రజా సంఘాల నాయకులు, రొటేరియన్లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.


ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


గ్రామసభలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న నాయకులు

రాయచోటిటౌన్, జనవరి 3: ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని కొత్తపల్లె ఉర్దూ స్కూల్‌లో 4, 5, 6, 7, 8 వార్డులకు సంబంధించిన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. జన్మభూమి ద్వారా అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. అనంతరం టీడీపీ నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందన్నారు. పేదలందరికీ పక్కా గృహాలు, పింఛన్‌లు, రేషన్‌కార్డులు ఇవ్వడమే చంద్రన్న లక్ష్యమన్నారు. అర్హులకు రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నసిబున్‌ఖానం, వైస్ చైర్మన్ ఇందాదుల్లా, కోఆప్షన్ సభ్యుడు సల్లావుద్దీన్, కౌన్సిలర్లు ఆనందరెడ్డి, సహదేవ, అమర్‌నాథ్, రషీద్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు నసీబ్‌జాన్, జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మస్తాన్‌బీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హుస్సేన్, కమిషనర్ శివప్రసాద్‌రాజు, డీఈ సుబ్రమణ్యం, మెప్మా అధికారి బాబా, టీడీపీ నాయకులు ఖాదర్‌వలి, ఇర్షాద్‌అలీఖాన్, మన్నేరు రామాంజినేయులు, వాటర్ కిశోర్, సాయిరాంరాజు, అఫ్రోజ్, ఫారూక్, మైనుద్దీన్, మహబూబ్‌అలీఖాన్ యూసుబ్‌ఖాన్, డీలర్ ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ పక్షపాతి చంద్రబాబు

ముస్లిం మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల్లో సీఎం సభ ముగిసిన అనంతరం అక్కడ రాయచోటి నుంచి సీఎం సభకు వెళ్లిన 30 మంది మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లను, రామాపురం మండలానికి చెందిన 50 మంది బాలికలకు సైకిళ్లను అందజేశారు. ముస్లిం మైనార్టీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, మైనార్టీ సంస్థ అధ్యక్షుడు జమీర్ అహమ్మద్, డీపీవో ఖాదర్‌బాషా, 9వ వార్డు అధ్యక్షుడు మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీభాయి పూలే జీవితం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

సంబేపల్లె, జనవరి 3: భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జీవితం మహిళాలోకానికే ఆదర్శమని పెద్దజంగంపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సావిత్రీభాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహిళల కోసం పాఠశాలలను స్థాపించిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అన్నారు. ఆమె సాంఘిక దురాచాలపై, బాల్యవివాహం, స్త్రీవిద్య, వితంతువుల శిరోమండనం తదితర సమస్యలపై పోరాటాలు చేసిందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాధ రెడ్డి, చక్రపాణి, సుమంత్‌సేన్, చంద్రయ్య, నాగరాజు, నాజర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించాలి

రాయచోటిటౌన్, జనవరి 3: ప్రతి ఒక్కరూ బాలికా విద్యను ప్రోత్సహించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. సావిత్రీభాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నేడు ప్రభుత్వం బాలికలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యతో పాటు రెసిడెన్షియల్, వృత్తి నైపుణ్య విద్యను కూడా ఉచితంగా అందించాలన్నారు. సావిత్రిభాయి పూలే బాల్యం నుండే స్త్రీవిద్యా ఆవశ్యకతను గుర్తించి 52 పాఠశాలలను స్థాపించడంతో పాటు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా అందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.


ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

సామాజిక చైతన్యానికి ప్రతీక సావిత్రీభాయి పూలే


ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, జనవరి 3: సామాజిక చైతన్యానికి సావిత్రీభాయి పూలే ప్రతీక అని అదనపు జూనియర్ సివిల్‌జడ్జి మానస పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మాసాపేటలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీ సాధికారిత, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రీభాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భారత ప్రభుత్వం సావిత్రిభాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు రూపుమాపాలంటే విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. మూఢనమ్మకాలు నిర్మూలించడానికి, స్త్రీల హక్కులు అమలుకు ప్రతి స్త్రీ విద్యావంతులు కావాలన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయనీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుగవాసి సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, నరసింహులు, లక్ష్మి నారాయణ, నాగన్న, జగదీష్, శ్రీనివాసులు, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

▸▸ ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

రాయచోటిటౌన్, జనవరి 3: విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో బుధవారం స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట విద్యుత్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు సుబ్రమణ్యంరాజు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక పిలుపు మేరకు ఉద్యమాలు మరింత ఉధృతం చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను దశలవారిగా ట్రాన్స్‌కోలో విలీనం చేయడంతో పాటు మరణించిన కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పీస్ రేటు రద్దు చేయాలని, సర్వీస్ అవుట్‌సోర్సింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూఈసీడబ్ల్యూ డివిజనల్ అధ్యక్షుడు రెడ్డినాగభూషణం, జిల్లా వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, రవి, రెడ్డెప్ప, శ్రీనివాసులనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ట్రాన్స్‌కో డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యుత్ కార్మికులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


సంక్రాంతి కానుకలను అందజేస్తున్న దృశ్యం

గాలివీడు, జనవరి 3: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తున్నదని నూలివీడు ఎంపీటీసీ సభ్యురాలు పొట్లి పార్వతమ్మ పేర్కొన్నది. బుధవారం నూలివీడు పంచాయతీలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జన్మభూమిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు అరుణమ్మ, ధనలక్ష్మి, రామచంద్రారెడ్డి, జయరామిరెడ్డి, షబ్బీర్‌బాషా, క్రిష్ణాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు కోసం ఐక్యపోరాటాలు అవసరం

రాయచోటిటౌన్, జనవరి 3: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలంటే ఐక్యపోరాటాలు అవసరమని ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లంతా పాత పెన్షన్ సాధన సమితిగా ఏర్పడి సమావేశం నిర్వహించారు. ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ పెన్షన్ సాధన కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు కోరుతూ ఈనెల 9వ తేదీన అన్ని నియోజకవర్గాల్లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

ముఖ్యమంత్రి సభకు తరలిన ముస్లిం మైనార్టీలు


తరలివెళుతున్న ముస్లిం మైనార్టీ మహిళలు

రాయచోటిటౌన్, జనవరి 3: ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కుట్టుశిక్షణ పొందిన 30 మంది ముస్లిం మైనార్టీ మహిళలు మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సభకు తరలివెళ్లారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పులివెందులలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మేరకు రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఎం చేతుల మీదుగా కుట్టుమిషన్లు పొందేందుకు మహిళలు తరలివెళ్లారు.

సమస్యలను తీర్చేందుకే 'జన్మభూమి'

రాయచోటిరూరల్, జనవరి 3: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామంలో టీడీపీ జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ చిట్టెమ్మ, సైకం రమేష్ రెడ్డి, సర్పంచ్ బసయ్య పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

రాయచోటి

ప్రసాద్	: 2 కంట్రీస్
గౌతమ్	: హలో
సాయి	: ఎంసీఏ
సోనీరాజ్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ

సవరణ సంఘం ఏర్పాటు పై స్పందించాలి

కడప, ఎర్రముక్కపల్లె, జనవరి 3 : పీఆర్‌సీ అరియర్స్ , 11వ వేతన సంఘం ఏర్పాటు పై ప్రభుత్వం స్పందించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగంగిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టీయూ భవన్‌లో బుధవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రామకృష్ణారెడ్డి, నాయకుడు సి.ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు ఆదర్శం సావిత్రిభాయిపూలే

కడప వైవీయూ, జనవరి 3 ః మహిళలకు ఆదర్శం సావిత్రిభాయిపూలే అని ప్రతిమహిళ పూలే అడుగుజాడల్లో నడవాలని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అత్తిపల్లి రామచందార్రెడ్డి అన్నారు. బుధవారం వైవీయూలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వీసీ రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే స్త్రీ అభివృద్ధికి నిమ్నవర్గాల అభివృద్ధికి బాలికల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమలో ఎంబీఏ విభాగం అధ్యాపకుడు డాక్టర్ గంగయ్య, తెలుగువిభాగం అధ్యాపకురాలు డాక్టర్ వినోదిని, అధ్యాపకులు రామక్రిష్ణారెడ్డి, నజీర్ అహ్మద్, చంద్రమతి, శంకర్, సుభాష్‌చంద్ర, రామబ్రహ్మం, ఇతర విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగయ్య, వైస్ ప్రెసిడెంట్ రాజకుళాయప్ప,జనరల్ సెక్రటరీ హరిక్రిష్ణ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

కడప మారుతీనగర్, జనవరి 3 ః పీడిత, తాడిత వర్గాలకు విద్యాబుద్ధులు నేర్పిన భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిభాయి పూలే ఖ్యాతిగాంచారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా, నగర అధ్యక్షులు లింగమూర్తి, గోవిందు నాగరాజు కొనియాడారు. సావిత్రిభాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వి.నారాయణమ్మ, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, ఉపాధ్యక్షుడు శివయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, నాయకులు వెంకటరమణ, పురుషోత్తం యాదవ్ పాల్గొన్నారు.

బహుజన సంక్షేమ సమితి ఆధ్వర్యంలో...

అణగారిన వర్గాలకు విద్యను అందించిన గొప్ప మానవతావాది సావిత్రిభాయి పూలే అని బహుజన సంక్షేమ సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇ.లక్ష్మీదేవి అన్నారు. బుధవారం స్థానిక పాలెంపాపయ్యవీధిలోని ఆ పార్టీ కార్యాలయంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు బాలవీరప్ప, కిరణ్, సుబ్బమ్మ, మస్తానమ్మ, బీబీజాన్, సుమ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ నాయకులు

సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బీఎస్‌పీ జిల్లా కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి హాజరై సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఓబయ్య, నగర అధ్యక్షులు దేవా, నాయకులు ప్రశాంత్, రాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే ఆశయాలను సాధిద్దాం

కడప, రవీంద్రనగర్ జనవరి 3 : దేశంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని సావిత్రిబాయి పూలే బాటలో నడిచి ఆమె ఆశయాలను సాధించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా కార్యదర్శి పి.భరత్, విద్యార్థినులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఐటీఐ సర్కిల్ వద్ద గల గంగాభవానీ జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిభాయి జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుశీల, సాత్విక్, మహేష్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయిపూలే అందరికీ ఆదర్శం

కడప స్పోర్ట్స్, జనవరి 3 ః భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలే అని, ఆమె అందరికీ ఆదర్శప్రాయమని బ్లడ్ టు లీవ్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు పట్టిపోగుల పవన్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని గుంతబజారులో రాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో డీబీఎంఐసీ సంస్థ అధ్యక్షుడు మాదినేని నిత్య ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ పత్తి విష్ణురాయల్, డీబీఎంఐసీ సభ్యులు శివజ్యోతి, సాయి, సురేంద్ర, రాస్ టీచర్లు లలిత, పద్మావతి, చంద్రకళ, వరలక్ష్మి, జయశ్రీ పాల్గొన్నారు.

వైవీయూలో...

కడప వైవీయూ, జనవరి 3 ః మహిళలకు విద్యాబుద్ధులు నేర్పి వారి ఔన్నత్యానికి ఎనలేని కృషి చేసిన సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శమని రాయలసీమ విద్యార్థి వేదిక నగర కన్వీనర్ జగదీష్ అన్నారు. కడప నగరంలోని బాలికల వసతిగృహంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో గంగరాజు, విద్యార్థినులు పాల్గొని సావిత్రభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిభాయి

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 3 : భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిభాయిపూలే అని గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠవాల ప్రధానోపాధ్యాయురాలు సత్యసుజాతమ్మ తెలిపారు. కడప నగరం గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో సావిత్రిభాయిపూటే జయంతి వేడుకలను యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆరోగ్యమేరి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెమ్ముమియ్యాపేట జెడ్పీహెచ్ఎస్‌లో...

కడప నగరం చెమ్ముమియ్యాపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.విజయారెడ్డి, ఎస్‌వీ.సుబ్బారాజు, రామ్మూర్తి, వాణి, మేరి, బాబు, చిన్నయ్య, గణేష్ పాల్గొన్నారు.

పద్మామానసిక పురావాస కేంద్రంలో...

కడప నగరం పద్మామానసిక పునరావాస కేంద్రంలో టీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అలాగే వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎన్.రాజు, ఏపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు జయవర్ధన్, ఎస్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్, టీ ఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణా పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే ఆదర్శనీయురాలు

కడప, కలెక్టరేట్ జనవరి 3 : దేశ తొలి మహిళా టీచర్ అణగారిన ప్రజలకు విద్య నందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రిభాయిపూలే ఆదర్శనీయురాలని క్రాంతి మహిళా హక్కుల సంఘం అధ్యక్షురాలు సుజాతరెడ్డి కొనియాడారు. బిల్టప్ దగ్గర ఆ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే 187 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు భార్గవి, దిలీప్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



చెమ్ముమియ్యాపేటలో..



పూలమాల వేస్తున్న చంద్రమౌళి...







మాట్లాడుతున్న వైవీయూ వీసీ రామచంద్రారెడ్డి, రాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లకు సన్మానం, గాంధీనగర్ స్కూల్ సావిత్రిభాయిపూలేకు నివాళులు

ఉద్యోగాలు ఇచ్చేందుకు

ప్రభుత్వం సుముఖం



రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం పలుకుతున్న క్వాలిఫైడ్ అభ్యర్థులు

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 3 : డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిరాం ప్రసాద్ పేర్కొన్నారు. కడప నగరం జడ్పీ ఆవరణలో బుధవారం 1998డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ ఉద్యోగులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీని పై అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనవకూడదని చెప్పారు. ప్రభుత్వం మానతా దృక్పథంతోనే ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వాలిఫైడ్ అభ్యర్థులు లక్ష్మీపతి, చంద్ర, రంగస్వామితోపాటు పలువురు పాల్గొన్నారు.

దాడి చేసిన కేసులో ఆరుగురి అరెస్టు

కడప, క్రైం జనవరి 3 : కడప నగరం ఓంశాంతి నగర్‌కు చెందిన సుమలత పై దాడి చేసిన కేసులో బుధవారం ఆరుగురిని వై జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు చిన్నచౌకు ఎస్ఐ మోహన్ తెలిపారు. ఓంశాంతినగర్‌కు చెందిన వెంకటరమణారెడ్డి, సుమలత ఉన్న ఇంటిని కొనుగోలు చేశాడు. ఇంటిని ఖాళీ చేసే విషయంలో వీరి మధ్యమనస్పర్థలు ఉండేవి. ఈ నెల 1వ తేదీన సుమలత పై వెంకటరమణారెడ్డి ఆయన బంధువులు పెండ్లిమర్రికి చెందిన నాగేంద్రారెడ్డి , గోవర్ధన్‌రెడ్డి, శివరామిరెడ్డి, నల్లపురెడ్డి, మోహన్ దాడిచేసి గాయపరిచినట్లు తెలిపారు. ఈ కేసులోవారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సినిమా గైడ్

కడప సినిమాలు

మురళి	: ఒక్క క్షణం
రవి	: హలో
సుధ	: ఆక్సిజన్
ప్రతాప్	: 2 కంట్రీస్
అమీర్	: టైగర్ జిందా హై
రమేష్	: మళ్లీ రావా
తాహర్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ
అప్సర	: రాజుగారిగది-2
రాజా	: ప్రాజెక్ట్-2
ఎస్ఆర్	: ఎంసీఏ

మైదుకూరు
నియోజకవర్గం

మైదుకూరు - దువ్వూరు- ఖాజీపేట

ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేయాలి

దువ్వూరు, జనవరి 3 : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల విద్యాశాఖాధికారి సుబ్బరాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో మైక్రో ప్లానింగ్ అంశంపై అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల అభివృద్ధికి కావాల్సిన విషయాలను పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరామయ్య, అహల్యాబాయి, వీరారెడ్డి, రంగ శైలజ పాల్గొన్నారు.

పూత పూయని శనగ.... ఆందోళనలో రైతన్న


పూత లేకుండా పచ్చగా ఉన్న శనగపంట

చాపాడు, జనవరి 3 : ఆరుగాలం శ్రమించే రైతన్నకు కష్టాలు, నష్టాలు తప్ప ఆదాయం మిగలడంలేదు. చేసిన శ్రమ వృధాగా పోతోంది. ఏ పైరు సాగు చేసినా వారికి అచ్చిరావడంలేదు. ఒకపైరు దెబ్బతింటే మరోదశలోనైనా ఆదాయం మిగులుతుందిలే అనుకున్న రైతాంగానికి నిరాశ మిగులుతోంది. ఖరీఫ్ సాగు సీజన్‌లో వ్యవసాయ ఫిల్టర్ల కింద సాగు చేసిన వరి పైరుకు పలు రకాల పురుగులు ఆశించి వందల ఎకరాల్లో నాశనం చేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ ఇప్పుడు శనగ రైతులకు పొగమంచు శాపంగా మారింది. రబీ సీజన్‌లో సాగుచేసిన శనగ పైరు పొగ మంచుతో దెబ్బతింది. శనగ పైరు చూసేందుకు పచ్చగా ఉంది. కానీ పూత, పిందె కాయలేదని రైతులు వాపోతున్నారు.

మండలంలోని రేపల్లె, తప్పెట ఓబాయపల్లె, చియ్యపాడు, చాపాడు, గుంతచియ్యపాడు, మడూరు, ఇంకా కొన్ని గ్రామాల పరిధిలో సుమారు 1500 ఎకరాల్లో సాగు చేశారు. ఇందులో సుమారు 600 ఎకరాల్లో శనగ పూత, పిందె కాయలేదు. శనగ సాగు చేసి సుమారు రెండు నెలలు. ఇప్పటికి శనగ ముదిరి చివరి దశకు చేరింది. కానీ ఇంకాపూతే పూయలేదు. అక్కడక్కడ కొద్దిగా పూత పూసింది. అరకొరగా ఉన్నప్పటికి బుడ్డలు లొట్టలుగా తయారయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూసేందుకు పైరు పచ్చగా ఉండి పైన పటారం, లోన లొటారం అన్నట్లు పైరు పరిస్థితి ఉంది. దీంతో దిగుబడి శూన్యమని చెప్పవచ్చు. ఇంకా రెండు వారాల్లో శనగ పీకాల్సి ఉంది. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో శనగలు రైతులకు పంపిణీ చేసింది. విత్తనపు శనగలు బాగున్నప్పటికీ వాతావరణం అనుకూలించనందువలన దెబ్బతింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం శనగకు పంటల బీమా వర్తింపచేసి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

మాపై దాడులు చేస్తున్నారు

» పోలీసులకు లోకాయపల్లె దళితుల ఫిర్యాదు

మైదుకూరు, జనవరి 3 : అగ్ర కులాలకు చెందిన కొందరు తమపై మూడు రోజులుగా దాడులు చేస్తున్నారంటూ మండలంలోని లోకాయపల్లెకు చెందిన కొంతమంది దళితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దశెట్టిపల్లెకు చెందిన బుడ్డయ్య, వెంకట రమణ, సురేంద్ర, భాగ్యనగరానికి చెందిన జయరాం, నాగసానిపల్లెకు చెందిన సుధా తదితరులు వచ్చి కొడుతూ కులం పేరుతో దూషిస్తున్నారని, ఇళ్లపై వచ్చి ఆడవారు అని చూడకుండా అసభ్యపదజాలంతో ఊరు విడిచి వెళ్లాలంటూ కారణం చెప్పకుండా దాడి చేస్తున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

గ్రామాన్ని సందర్శించిన సీఐటీయూ, దళిత సంఘాల నాయకులు : దళితులపై దాడులు చేస్తున్నారనే అంశంపై దళిత సంఘాల నాయకులు బుధవారం లోకాయపల్లెకు చెరుకొని విచారించారు. మీ అందరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సందర్శించిన వారిలో సునీల్, శివకుమార్,సుబ్బరాయుడు, రాజ తదితరులున్నారు.

సంక్షిప్తం


కార్యదర్శిని సన్మానిస్తున్న అధికారులు

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

ఖాజీపేట, జనవరి 3: మండలంలోని శమల్లపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్‌ఏ రజాక్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వచ్చిన అధికారులు అక్కడి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉత్తమ సేవలను గుర్తించి గ్రామస్థులు, సర్పంచు వెంకటరామిరెడ్డి సంయుక్తంగా కార్యదర్శిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీకి రజాక్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీని అభివృద్ధివైపు నడిపిస్తున్నారన్నారు. అందుకోసం ఆయనను సన్మానిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీ రమణతో పాటు మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

చాపాడు, జనవరి 3 : మండలంలోని లక్ష్మీపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పాఠశాల హెడ్మాస్టర్ నరహరిశర్మ, గైడ్ టీచర్ శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకుని ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు. సమాజం అభివృద్ధిలో మహిళలు కూడా కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

దువ్వూరు, జనవరి 3: ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు దోహదపడుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐ.బయనపల్లె, క్రిష్ణంపల్లె గ్రామంలో జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొంటారని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేయాలన్నారు. అనంతరం కృష్ణంపల్లె గ్రామంలో తహసీల్దారు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. 33 మంది అర్జీలు అందజేశారు. 16 మంది రేషన్‌కార్డులకు, పింఛన్లు, పక్కాగృహాలకు 16 మంది అర్జీలు అందజేశారు. గ్రామంలో శ్మశానంకు స్థలం కేటాయించాలని ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకుసామూకి శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్బరాయుడు, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీడీవో రమణారెడ్డి, ఆయా మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు


జన్మభూమి గ్రామసభలో మాట్లాడుత్ను రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి

ఖాజీపేట, జనవరి 3 : రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నారా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెముళ్ళపల్లె, పుల్లూరు గ్రామాలలో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. చెముళ్లపల్లె జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ ఫలాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంతో పాటు ఆయా పండుగలకు కానుకలు అందించి ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు. అనంతరం అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోకి అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపడం మంచి కార్యక్రమం అన్నారు. అనంతరం వారు రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రెడ్యం అరుణ, పులతాహిరున్నీషా, రెడ్యం వెంకట్రామిరెడ్డి, రెడ్యం నారాయణరెడ్డి, ప్రత్యేక అధికారి సూర్యప్రకాష్ రావు, ఎంపీడీవో వెంకటరమణ, తహశీల్దార్ బి.పార్వతి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఈఓ ప్రసాద్, వెటర్నరీ అధికారి సురేష్ రెడ్డి, ఏఓ టి.నరసింహారెడ్డి, ఈవోఆర్డీ రాధాక్రిష్ణవేణి పాల్గొన్నారు.

జనవరి 3ను ఉపాధ్యాయురాలి దినోత్సవంగా ప్రకటించాలి


మైదుకూరులో ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినులు

మైదుకూరు, జనవరి 3 : మహిళా తొలి ఉపా ధ్యాయురాలు సావిత్రీభాయ్‌పూలే జయంతి సందర్భంగా జనవరి 3న మహిళా ఉపా.ధ్యాయురాళ్ల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవికు మార్ డిమాండ్ చేశారు. సావిత్రీభాయ్‌పూలే జయంతి సందర్భంగా బుధవారం పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి మండల విద్యాధికారి పద్మలత, హైస్కూలు, ఉర్దూస్కూల్ ప్రధానోపా.ధ్యాయురాళ్లు వెంకట లక్షుమ్మ, మీనాక్షికుమారీలు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలసి ఆమె చిత్రపటం చేతపట్టి పట్టణంలోని ప్రధాన రహదారులపై 'బాలికా మహిళా విద్యారక్షణ' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయ్ 18ఏళ్ల వయ స్సులోనే ఉపాధ్యాయురాలిగా విద్యనేర్పి ధీర వనితగా అందరి మహిళలు, బాలికలకు విద్యను అందుబాటులో ఉంచిందని కొని యాడారు. ఆమె చేసిన సేవలను భావితరాల వారికి గుర్తుగా మహిళా ఉపాధ్యాయురాలి దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటిం చాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రాయ ప్పరాజు, సత్తార్ ఫైజీ, అబ్దుల్ కలాం, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, దేవి, విజయేశ్వరి, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

దోమలతోనే ప్రాణాంతక వ్యాధులు

ఎర్రగుంట్ల, జనవరి 3: దోమలతోనే ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని వాటి పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎర్రగుంట్ల నగర పంచాయతీ వీధుల్లో బుధవారం ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. దోమలను ముఖ్యంగా చిన్నపిల్లల దరి చేరనీయకండని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమ, ఎన్ఎస్ఎస్ అధికారి ఓబుళరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



మైసూరాను కలిసిన జువారి, ఐసీఎల్ కార్మికులు

ఎర్రగుంట్ల, జనవరి 3: మాజీ మంత్రి డాక్టర్ ఎంవీ మైసూరారెడ్డిని జువారి, ఐసీఎల్ కార్మికులు, నాయకులు బుధవారం రాణీవనంలోని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైసూరాను గజమాలతో సత్కరించి, కేక్‌ను కట్ చేయించారు. ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, కమలాపురం మండలానికి చెందిన ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

ఎర్రగుంట్ల, జనవరి 3: మండల పరిషత్ పాఠశాల మెయిన్‌లో మహిళా ఉపాధ్యాయ వేడుకలను బుధవారం హెచ్ఎం కె.సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు స్వర్ణలత, లీలావతమ్మ, సర్వేశ్వరిలను ఘనంగా సన్మానించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అని ఆమెను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని హెచ్ఎం సుబ్బిరెడ్డి పిలుపునిచ్చారు.

నిరుద్యోగ మహిళలకు ఉద్యోగావకాశం

ముద్దనూరు, జనవరి 3: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు వెలుగు ఏపీఎం భాగ్యమ్మ, జేఆర్‌పీ వెంకటసుబ్బమ్మ తెలిపారు. శ్రీసిటీలోని రైజింగ్ స్టార్ మొబైల్స్ ప్రవేటు కంపెనీలో ఉద్యోగ అవకాశం ఉన్నట్లు తెలిపారు. 19 నుంచి 26 సంవత్సరాలలోపు వయస్సు కల్గి ఉండాలని, పదోతరగతి, ఇంటర్, డీగ్రీ చదివిన వారు అర్హులన్నారు. కడప తిరుపతి రోడ్డులోని జెఎంజే కళాశాల సమీపంలోని టీటీడీసీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, రేషన్, ఆధార్ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకురావాలని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి









సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, విద్యార్థుల ర్యాలీ, పొట్టిపాడులో రుణమాఫీ పత్రాలు, చిన్నదండ్లూరులో సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచి, తహసీల్దార్, సూపర్‌వైజర్

జమ్మలమడుగు రూరల్, జనవరి 3: గ్రామాల్లో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని జమ్మలమడుగు తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పొన్నతోట, పి.బొమ్మేపల్లె గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు రేషన్‌కార్డులు, గృహాలు మంజూరు చేయాలని, భూముల సమస్యలు, రోడ్లు తదితర వాటికి సంబంధించి అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శివశంకర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ రషీద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ తిరుపతయ్య, అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంపై ర్యాలీ

పట్టణంలోని స్టేట్‌బ్యాంకు వీధిలో బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టర్ కొండారెడ్డి, హుస్సేన్‌పీరా, దస్తగిరిరెడ్డి, లక్ష్మిరెడ్డి, పాల్గొన్నారు.

కొండాపురంలో

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని వేదికగా ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. మండలంలోని వెంకయ్యకాల్వ, పొట్టిపాడు, లావనూరు గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం ఎక్కువగా అర్జీలు వచ్చాయని, అదేవిధంగా మండలానికి అదనంగా జన్మభూమిలో నోడల్ ఆఫీసర్ కోటా కింద వందకార్డులను మంజూరు చేసిందని తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అమర్‌నాథరెడ్డి, ఎంఈఓ ఓబులేసు, ఏఓ చెన్నారెడ్డి, డాక్టర్ కవిత, మాజీ సర్పంచు ప్రతాప్‌రెడ్డి, లావనూరు ఎంపీటీసీ పక్కీరమ్మ, జడ్పీటీసీ సుబ్బలక్షుమ్మ, టీడీపీ నాయకులు నారాయణ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

మంత్రి సోదరుడు శివనారాయణరెడ్డి చేతుల మీదుగా కొండాపురంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు పేదలు కూడా పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రతి ఏడాది చంద్రన్న కానుకలు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ సుబ్రమణ్యం, గండ్లూరు శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో

ప్రభుత్వం పెద్దఎత్తున చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కొండన్న ప్రజలను కోరారు. మండల పరిధిలోని పపాయపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ సరోజమ్మ అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న పథకాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. సమావేశంలో అంగన్వాడీ సూపర్‌వైజర్, కార్యకర్తలు, గర్భిణీలకు సీమంతం నిర్వహించి చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో ఏఈలు కమాల్ సాహెబ్, వీరారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, పశువైద్య అధికారి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, హౌసింగ్ వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ బలరాం, ఇతర అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దారు

అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులకు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు దైవాదీనం పేర్కొన్నారు. మండల పరిధిలోని భీమగుండం గ్రామంలో బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు ప్రత్యేకంగా అందించే ఆహారాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యాధికారి సురేష్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్ర ఓబుళరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బలక్షుమ్మ, వీఆర్వో పుల్లయ్య, వెలుగు సీసీ పద్మావతి, పశువైద్య అధికారి భరత్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే సీఎం చంద్రబాబు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎర్రగుంట్ల నగర పంచాయతీ చైర్మన్ హెచ్.ముసలయ్య, కమిషనర్ టి.ఎన్.విజయసింహారెడ్డిలు పేర్కొన్నారు. ఎర్రగుంట్ల నగర పంచాయతీలో 4, 5, 6, వార్డు కౌన్సిల్స్ సంబంధించిన జన్మభూమి కార్యక్రమం బుధవారం కొట్టంబడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు రానివారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పాఠశాలకు ప్రహరీని నిర్మించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నలుగురు గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కె.శివకుమారి తెలిపారు. ఇల్లూరులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో రెండు ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, ఒకసారి పవర్ పోతే ఎంతకీ రాదని ప్రజలు ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని కోరారు. వాటర్ షెడ్స్ కింద గ్రామాన్ని చేర్చాలని రైతులు కోరారు. గ్రామ బంగారురెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో పశువైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, చిలమకూరు వైద్యాధికారి సురేష్మా, వెలుగు ఏపీఎం అపర్ణ, ఏఈపీర్ లక్ష్మినారాయణరెడ్డి, కార్యదర్శి విజయలక్ష్మి, ఐసీడీయస్ సూపర్‌వైజర్ షంషాద్ పాల్గొన్నారు.

చిన్నదండ్లూరులో

చిన్నదండ్లూరులో జన్మభూమి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. తహసీల్దార్ బి.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలను స్క్రీన్‌పై చూపిస్తూ ప్రజలకు వివరించారు. అలాగే చెక్కభజన, బ్యాండుమేళాలు అలరించాయి. చంద్రన్న సంక్రాంతి కానుకను తహసీల్దార్ పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సీమంతం కార్యక్రమంలో చీరెలను పంపిణీ చేసి ఆశీర్వదించారు. సర్పంచి నల్లపురెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ మాచనూరు లక్ష్మిదేవి, ఏఈ హౌసింగ్ బాలిరెడ్డి, ఎంఈవో బాలశౌరమ్మ, సూపరిండెంట్ ఎస్.సూర్యనారాయణరెడ్డి, సర్వేయర్ గురుశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు లక్ష్యమని జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వద్దిరాల, ముద్రపంది పంచాయతీల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి సబిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామగోవిందు, ఎంపీడీవో నారాయణరెడ్డి, తహసీల్దారు షేక్ మొహిద్దీన్, హౌసింగ్ ఏఈ బ్రహ్మానందరెడ్డి, ఉపాధి హామీ ఏపీవో వెంకటసుబ్బయ్య, వెలుగు ఏపీఎం వెంకటరమణ, తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

ముద్దనూరులో

మండల పరిధి తిమ్మాపురం, చింతకుంట గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మనోహర్‌రాజు, తహసీల్దారు రమ రెండు బృందాలుగా ఏర్పడి జన్మభూమి కార్యక్రమం ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. చింతకుంట గ్రామంలో 53 దరఖాస్తులు, తిమ్మాపురం గ్రామంలో 57 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో, మండల ప్రత్యేకాధికారి ఇన్నయరెడ్డి డాక్టర్ సృజన, ఎంపీడీఓ సూపరింటెండెంట్ రమణయ్య, పశువైద్యాధికారి నారాయణరెడ్డి, ఎంపీటీసీ గురువాంజనమ్మ పాల్గొన్నారు.







జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న చైర్మన్, అధికారులు, కౌన్సిలర్స్, జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీడీవో, చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న మంత్రి సోదరుడు

పులివెందుల

ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ట్రిపుల్ఐటీ టీంం

వేంపల్లె, జనవరి 3: సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ జట్టు ఎంపికైంది. 11వ తేదీ వరకు విశాఖలోని ఆంధ్రాయూనివర్సిటీలో క్రికెట్ పోటీలు జరగనున్నాయని, ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ నుంచి క్రికెట్ జట్టు పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లిందని ఫిజికల్ డైరెక్టర్ శంషాద్‌బేగం తెలిపారు.



ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్, ఏఓ

భవన నిర్మాణాలకు రూ. 2కోట్లు

» జిల్లాలో గ్రంథాలయాలకు మహర్దశ » జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

వేంపల్లె, జనవరి 3: జిల్లాలో గ్రంథాలయ భవనాల నిర్మాణం కోసం ఈ ఏడాది రూ. 2కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆ శాఖ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె శాఖా గ్రంథాలయాన్ని బుధవారం తనిఖీ చేసిన ఆయన రికార్డులు పరిశీలించారు. లైబ్రేరియన్ అబ్దుల్ షుకూర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మంజూరైన నిధులతో మైదుకూరు గ్రంథాలయ భవనం కోసం రూ. 25లక్షలు, బొజ్జావారిపల్లె, ఓబుళవారిపల్లెకు రూ. 10లక్షలు, పెండ్లిమర్రి, కన్నెలూరు, చిట్వేలి, దువ్వూరు, చాపాడుకు రూ. 8లక్షల చొప్పున మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ నెలాఖరులోపు పూర్తవుతాయన్నారు. జమ్మలమడుగులో రూ. 48లక్షలతో, రాజంపేటలో రూ. 40లక్షలతో భవన నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మరమ్మతు కోసం రూ. 36లక్షలు మంజూరైందని, పలు గ్రంథాలయాల్లో మరమ్మతు కోసం రూ. 1.50లక్షల చొప్పున విడుదల చేశామన్నారు. పులివెందులలో భవనానికి రూ. 50లక్షలు, ప్రొద్దుటూరులో రూ. 40లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామన్నారు. 56 గ్రంథాలయాలు ఉండగా 113 మంది రెగ్యులర్ సిబ్బంది ఉండాల్సి ఉందని, 54 మంది సిబ్బంది ప్రస్తుతం ఉన్నాయని, 59 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కార్యదర్శి తెలిపారు. ఔట్‌సోర్సింగ్ పద్దతిలో 22 మంది పనిచేస్తున్నారన్నారు. జిల్లాలో 52 బుక్ డిపాజిట్ సెంటర్లు మాత్రమే పనిచేస్తున్నాయని, ఆయా గ్రామాల్లో అవసరమైతే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీల నుంచి గ్రంథాలయసెస్ రూ. 3.80కోట్లు రావాల్సి ఉందని, వసూలు కోసం నోటీసులు ఇచ్చామన్నారు. ఈ ఏడాది కొత్తపుస్తకాల కొనుగోలుకు రూ. 30లక్షలు మంజూరైందని, కమిటీ ద్వారా చర్చించి కొనుగోలు చేస్తామన్నారు. ఫర్నీచర్‌కు, కంప్యూటర్ కొనుగోలుకు రూ. 10లక్షలు విడుదలైందన్నారు. మొదటి సారిగా కడప ప్రధాన కార్యాలయంలోని లైబ్రరీలో ఇంటర్‌నెట్ సదుపాయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మార్చిలోగా ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు రూ. 5చొప్పున నామినల్ చార్జీలను పాఠకుల నుంచి ఇంటర్నెట్ చార్జీలను వసూలు చేస్తామన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి

ప్రతి మహిళ సావిత్రీభాయి పూలే కావాలి



జడ్పీ బాలికల హైస్కూల్లో కేక్ కట్‌చేస్తున్న ఎంఈఓ ప్రభావతి, మహిళా ఉపాధ్యాయులు

చక్రాయపేట, జనవరి 3: సావిత్రీభాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన గ్రంథాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సావిత్రీభాయీ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1885లో సావిత్రీభాయి పూలే పాఠశాలను స్థాపించారని, మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఆమె నాడు అంటరానివారని, విద్యకు దూరంగా ఉండాలని ఎందరో ఆమెను వేధించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, లైబ్రేరియర్ ఇబ్రహీం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గంగాధర్‌రెడ్డి, నారాయణ, సుధారాణి, సోమశేఖర్ పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె, జనవరి 3: సమాజంలో స్త్రీ, పురుషులంతా సమానమేనని భావనతో మహిళలను చైతన్య పరిచిన మహనీయురాలు సావిత్రీభాయి పూలే అని బీసీ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గూడూరు రామచంద్ర పేర్కొన్నారు. బాలికా విద్య ప్రాధాన్యత గురించి సమాజానికి చాటి చెప్పిన ఘనత ఆమోదమన్నారు. బాల్య వివాహాలను రూపు మాపేందుకు కృషిచేశారని, విద్యద్వారానే మహిళల అభ్యున్నతి సాధ్యమవుతుందని మహిళల్లో నూరిపోసేందుకు కృషి చేశారని తెలిపారు. బీసీ నేతలు డాక్టర్ సుబ్రహ్మణ్యం, నవీన్‌వర్మ, శ్రీనివాసులు, పుల్లన్న, నారాయణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్‌లో సావిత్రీ భాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ ప్రభావతి, హెచ్ఎం రమాదేవి, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు శ్రీనివాసులు, కరిముల్లా, కేశవులు, యూటీఎఫ్ నేతలు గోపీనాథ్, అక్బర్, మహిళా ఉపాధ్యాయులు ఉషారాణి, శ్రీలత, సరళాదేవి, పీఈటీ జయప్రద, పాల్గొన్నారు.



వేంపల్లెలో సావిత్రీభాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నేతలు

పులివెందులలో...

పులివెందుల టౌన్, జనవరి 3: సావిత్రీభాయీ పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివిజన్ కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ సావిత్రీభాయీ పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలన్నారు. ఆమె చేసిన సమాజసేవ, సంఘసంస్కరణలు,సాంఘిక దురాచారాలపై పోరాటం, మహిళా అభ్యున్నతి గురించి వివరించారు. అనంతర వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామలక్షుమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న గఫూర్

సీఎం సభకు భారీగా తరలిన టీడీపీ శ్రేణులు

వేంపల్లె, జనవరి 3: ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పులివెందుల పర్యటనకు వివిధ ప్రాంతాల నుంచి నేతలు, కార్యకర్తలు , అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. ఇందులో భాగంగా వేంపల్లె మండలం నుంచి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు తరలివెళ్లాయి. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. సుమారు వందకుపైగా సుమోలు, జీపులు ఇతర వాహనాల్లో వెళ్లగా, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు ప్రత్యేక బస్సులు బయలుదేరి వెళ్లారు. శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీఎం సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడంతో భారీగా జనం తరలివెళ్లారు. సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు షబ్బీర్, గ్రంథాలయ మాజీ ఛైర్మన్లు మునిరెడ్డి, బాలస్వామిరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి, దేవస్థాన ఛైర్మన్ ఎద్దల కొండ్రాయుడు, గండి ఛైర్మన్ రాజారావు, మార్కెట్ యార్డు వైస్‌ఛైర్మన్ దొంతు సుబ్బారావు, బీసీ కార్యదర్శి పివి రమణ, రామకృష్ణారెడ్డి, కత్తలూరు మల్లి, వి చంద్రారెడ్డి, గోటూరు నాగభూషణం, కుమ్మరాంపల్లె భాస్కర్‌రెడ్డి, తిప్పారెడ్డి, జేడీ నాగసుబ్బారెడ్డి, గిడ్డంగివారిపల్లె సుధాకర్‌రెడ్డి, వేముల అంకిరెడ్డి, చాగలేరు భాస్కర్‌రెడ్డి, బ్రహ్మయ్య, ఓబుళరెడ్డియాదవ్ ఉన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పులివెందుల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రిని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి, వేంపల్లె సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి పింఛన్ల విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం అర్హులైన వారు 3600మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

లింగాల మండలం నుంచి...

లింగాల, జనవరి 3: బుధవారం పులివెందుల ధ్యాన్‌చాంద్ క్రీడామైదానంలో జరిగిన జన్మభూమికి మండలం నుంచి ప్రజలు, టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఒక్కో పంచాయతీకి ఒక్కో ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. ఈ సభకు మండలం నుంచి ఉదయం 11 గంటలకే సీఎం చంద్రబాబునాయుడు పాల్గొనే సభకు పెద్దఎత్తున వచ్చారు.

వెలిగల్లు నీటి కోసం ముఖ్యమంత్రికి వినతి

చక్రాయపేట, జనవరి 3: వెనుకబడిన ప్రాంతం, కరువుపీడిత ప్రాంతం చక్రాయపేట మండలానికి వెలిగల్లు నీరు తెప్పించాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు 10వేల రైతుల సంతకాలతో బీజేపీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతం చక్రాయపేట మండలం. వర్షాలు వస్తేనే పంటలు అని, మా మండలం పైప్రాంతంలోని పాపాఘ్ని నదిపై వెలిగల్లు ప్రాజెక్టు కట్టారు, ఫలితంగా మాకు నీళ్లు లేకుండా పోయాయి. చక్రాయపేటకు నీళ్లు ఇవ్వాలని కోరారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

వేంపల్లె, జనవరి 3: ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక గండి బైపాస్‌రోడ్డులో మూడు రోజులు రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ధ్యానంపై శిక్షణ జరుగుతోంది. ఈ సందర్భంగా ధ్యానం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేస్తూనే ధ్యానం చేసే విధానం గురించి వివరించారు. ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, బైరిశెట్టి కృష్ణ, శ్రీరాములు, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



ధ్యానం చేస్తున్న స్థానిక ప్రజలు

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: సప్తగిరి ఎల్ఎల్‌బి
లక్ష్మీ	: ఒక్క క్షణం
శ్రీనివాస	: గృహం
సుజాత	: హలో
వేంపల్లె	
తిరుమల	: బాహుబలి - 2
వెంకటేశ్వర	: రాజుగారి గది - 2
నూర్జహాన్	: ఆక్సిజన్

జన్మభూమిలో పరిశుభ్రత పై అవగాహన


కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కడప, స్పోర్ట్స్ జనవరి 3 : ప్రభుత్వ పురుషుల కళాశాల విద్యార్థులు జన్మభూమిలో ఆరోగ్యం-ఆనందం పై అవగాహన కలిగించారు. బుధవారం సీకే దిన్నె మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో జన్మభూమి జరుగుతున్న సమయంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుబ్బ నరసయ్య, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ నీలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సమస్యలకు పరిష్కారం లేదా..?

సమస్యలవలయంలో వికలాంగుల కాలనీ

కడప క్రైం, జనవరి 3 : సమస్యలకు నిలయంగా వికలాంగుల కాలనీ నిలుస్తోంది. ఈ ప్రాంతంలో మురుగు కాల్వలు సక్రమంగా లేక నీరంతా ఇళ్ల ముందు, రోడ్లపై నిల్వ ఉంటుంది. చిన్నపాటి వర్షం పడినా అంతే మోకాలు లోతు నీరు నిలబడక తప్పడంలేదు. గుంతలు, మిట్టలు రోడ్లపై స్థానికులు వెళ్లేందుకు జంకుతున్నారు. కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలకు పైగా అయినప్పటికీ ఈ ప్రాంతంలో సరైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. ఇక పారిశుధ్య సమస్య కూడా ఈ ప్రాంతంలో తీవ్రంగా ఉంటుంది. నగర శివార్లు కావడంతో చెత్తను సేకరించే కార్మికులు ప్రాంతాలకు రావడంలేదంటూ స్థానికులు అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డంగా ఇళ్ల నిర్మాణాలు చేపడితే మరో పక్క విద్యుత్ స్తంభాలు రోడ్ల మధ్యనే దర్శనమిస్తున్నాయి. అండర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కొన్ని చోట్ల మ్యాన్‌హోల్ రోడ్డు మధ్యలో అడుగు ఎత్తులో ఉన్నాయి. ఎవరైనా వాహనదారుడు ఆ దారిలో వెళ్లేటప్పుడు ఆదమరిస్తే అంతే. ప్రమాదానికి గురి కాక తప్పదు. మురుగు కాల్వలు సక్రమంగా లేకపోవడం, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడంతో వికలాంగుల కాలనీ దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. కొన్ని స్థలాలు ఖాళీలుగా ఉండడంతో కంపచెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. కాలనీలో ఎక్కువ శాతం పేదలు ఉండడంతో తమ కాలనీ అభివృద్ధికి నోచుకోవడంలేదంటూ స్థానికులు చెప్పుకొస్తున్నారు. తమ ప్రాంతాల్లో మురుగుకాల్వలు నిర్మించి, సీసీ రోడ్లు వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.


వీధిలో నిల్వ ఉన్న మురుగునీరు


అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డు

మాపై దాడులు చేస్తున్నారు

» పోలీసులకు లోకాయపల్లె దళితుల ఫిర్యాదు

మైదుకూరు, జనవరి 3 : అగ్ర కులాలకు చెందిన కొందరు తమపై మూడు రోజులుగా దాడులు చేస్తున్నారంటూ మండలంలోని లోకాయపల్లెకు చెందిన కొంతమంది దళితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెద్దశెట్టిపల్లెకు చెందిన బుడ్డయ్య, వెంకట రమణ, సురేంద్ర, భాగ్యనగరానికి చెందిన జయరాం, నాగసానిపల్లెకు చెందిన సుధా తదితరులు వచ్చి కొడుతూ కులం పేరుతో దూషిస్తున్నారని, ఇళ్లపై వచ్చి ఆడవారు అని చూడకుండా అసభ్యపదజాలంతో ఊరు విడిచి వెళ్లాలంటూ కారణం చెప్పకుండా దాడి చేస్తున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

గ్రామాన్ని సందర్శించిన సీఐటీయూ, దళిత సంఘాల నాయకులు : దళితులపై దాడులు చేస్తున్నారనే అంశంపై దళిత సంఘాల నాయకులు బుధవారం లోకాయపల్లెకు చెరుకొని విచారించారు. మీ అందరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సందర్శించిన వారిలో సునీల్, శివకుమార్,సుబ్బరాయుడు, రాజ తదితరులున్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉద్యోగావకాశం

ముద్దనూరు, జనవరి 3: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ మిషన్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు వెలుగు ఏపీఎం భాగ్యమ్మ, జేఆర్‌పీ వెంకటసుబ్బమ్మ తెలిపారు. శ్రీసిటీలోని రైజింగ్ స్టార్ మొబైల్స్ ప్రవేటు కంపెనీలో ఉద్యోగ అవకాశం ఉన్నట్లు తెలిపారు. 19 నుంచి 26 సంవత్సరాలలోపు వయస్సు కల్గి ఉండాలని, పదోతరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు అర్హులన్నారు. కడప తిరుపతి రోడ్డులోని జెఎంజె కళాశాల సమీపంలోని టీటీడీసీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, రేషన్, ఆధార్ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకురావాలని తెలిపారు.

మైసూరాను కలిసిన జువారి, ఐసీఎల్ కార్మికులు


కేక్ కట్ చేస్తున్న మైసూరారెడ్డి

ఎర్రగుంట్ల, జనవరి 3: మాజీ మంత్రి డాక్టర్ ఎంవీ మైసూరారెడ్డిని జువారి, ఐసీఎల్ కార్మికులు, నాయకులు బుధవారం రాణీవనంలోని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైసూరాను గజమాలతో సత్కరించి, కేకను కట్ చేయించారు. ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె, కమలాపురం మండలానికి చెందిన ప్రముఖులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 3 : ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కడప కార్పొరేషన్ పరిధిలో 2,12,21,32,42 డివిజన్లలో జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. రెండో డివిజన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలనతో ప్రభుత్వం ప్రజా సమస్యలు తెలుసుకుంటోందన్నారు. 5వ విడత ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని వివరించారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సుభాన్‌బాష, నాయకులు బాలక్రిష్ణయాదవ్, మల్లేష్, కార్పొరేటర్ లేవాకు రమాదేవి, అడిషనల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, డీఈ జి.శ్రీనివాసులరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్

ప్రజల వద్దకే పాలన - రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ అహ్మద్

ప్రజల వద్దకే అధికారులు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి - మావూరు కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ అహ్మద్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్‌లో మంగళవారం ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

సామూహిక సీమంతాలు...బాలింతలకు, గర్భిణులకు సామూహిక సీమ ంతం కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సుశీలమ్మ గర్భిణులకు పూలు, పండ్లు అందజేసి సీమంతానికి జరగాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పాల్గొని ఆశీర్వదించారు. ఐసీడీఎస్ అధికారులు, నాయకులు జయరాం, డీఈ పి.తులసీకుమార్ పాల్గొన్నారు.

21వడివిజన్‌లో... కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి - మావూరు కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్ సెక్రటరీ చెన్నూరు డీఈ ఎం.శ్రీనివాసులు, వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ ఐస్‌క్రీం రవి పాల్గొన్నారు.

32వ డివిజన్‌లో... కార్పొరేటర్ మహ్మద్ అన్వర్ ఆలీ అధ్యక్షతన జన్మభూమి -మావూరు కార్యక్రమం జరిగింది.కార్పొరేషన్ ఈఈ దౌలా, టౌన్‌ప్లానింగ్ అధికారి ఆసిఫ్ పాల్గొన్నారు.

42వ డివిజన్‌లో...

42వ డివిజన్‌లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, నాయకులు సుభాన్‌బాష, మల్లేష్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చల్లారాజశేఖర్, టీడీపీ నాయకులు మల్లేష్, ఎంఈ చెన్నకేశవరెడ్డి, ఈఈ కరీముల్లా పాల్గొన్నారు.

పేదలకు వరం చంద్రన్న సంక్రాంతి కానుక

కడప, ఐటీఐసర్కిల్. జనవరి - 3 : రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కనుక వరం లాంటిదని తిరుమల ఆసుపత్రి పరిపాలన అధికారి మంచాల మారుతీతేజ అన్నారు. రవీంద్రనగర్‌లో గల 97వ చౌకదుకాణంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ పెంచలనరసింహ, పెంచలమ్మ, కేజీరాయుడు పాల్గొన్నారు.




పింఛన్ అందజేస్తున్న ఉర్దూ అకాడమీ చైర్మన్, రేషన్‌కార్డు అందజేస్తున్న కార్పొరేటర్ విజయలక్ష్మి, సీమంతం చేస్తున్నడిప్యూటీ కమిషనర్ సుశీలమ్మ



ఘనంగా పూలే జయంతి వేడుకలు

జమ్మలమడుగు, జనవరి 3: నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. బీజేపీ నాయకుడు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం...మున్సిపల్ చైర్మన్

మైదుకూరు, జనవరి 3 : మైదుకూరు పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మన్ రంగసింహ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి మాఊరులో భాగంగా రెండవ రోజు బుధవారం మూడువార్డుల్లో గ్రామసభలు నిర్వహించారు. 4వ వార్డు కౌన్సిలర్ రత్నాలు ఆధ్వర్యంలో రాయప్పగారిపల్లె, 5వ వార్డు కౌన్సిలర్ రెహ్మాతూన్ గైర్హాజరు కావడంతో కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో, 6 వార్డు కౌన్సిలర్ కెజిగిని ఆధ్వర్యంలో కొత్తకొట్టాలులో గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ రంగసింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పట్టణ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వచ్చేలా చేస్తున్నారన్నారు. అధికారులు ప్రజల వద్దేకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. కోటి రూపాయలతో సీసీ రోడ్లు వేపిస్తున్నామని, అడిగిన వారందరికీ పింఛన్లు ఇచ్చేలా చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మూడు గ్రామ సభల్లో అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలను అందచేశారు. ఈ గ్రామసభల్లో రేషన్ కార్డులు, పింఛన్లు, గృహాల కొరకు మొత్తం 206 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరసింహులు, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీవీ సుధాకర్, నాయకులు కోనా సుబ్బరావు, ఐతాబాబు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




మైదుకూరులో కొత్త రేషన్ కార్డులు అందచేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మైదుకూరు రాయప్పగారిపల్లెలో పాల్గొన్న ప్రజలు

సంక్షిప్తం



జన్మభూమి కార్యక్రమంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

ఆనందం...ఆరోగ్యం

ఖాజీపేట, జనవరి 3 : జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా చెముళ్లపల్లెలో వైద్య సిబ్బంది ఆనందం, ఆరోగ్యం, కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఆ గ్రామాలలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి సెల్వియా మాట్లాడుతూ ఆరోగ్యంగా వుంటేనే ఆనందంగా వుంటారని, ఇందుకోసం ప్రతి మనిషి పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు ఎమ్.రామయ్య, శివశంకర్‌రెడ్డి, యోగీశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యుత్ కార్మికులు

సమస్యలు పరిష్కరించక పోతే సమ్మె తప్పదు

మైదుకూరు, జనవరి 3 : విద్యుత్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించక పోతే సమ్మె చేయక తప్పదని జిల్లా విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పట్టణంలోని డీఈఈ కార్యాలయం వద్ద బుధవారం కార్మికులతో కలసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో ఇచ్చే విధంగా ఇక్కడ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, పనికితగ్గ వేతనం ఇవ్వాలని, కార్మిక భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో పలుమార్లు ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, ఈశ్వరయ్య, కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

సాఫీగా జన్మభూమి కార్యక్రమం

చాపాడు, జనవరి 3 : మండలంలోని లక్ష్మీపేట, భద్రిపల్లె గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమం సాఫీగా జరిగింది. లక్ష్మీపేట గ్రామ సభలో వీరనారాయణమ్మ అనే మహిళ తనకు అధికారులు పింఛను ఇవ్వలేదని బోరుమని ఏడ్చింది. తాను వితంతువు అయినప్పటికీ జన్మభూమి కమిటీ సభ్యులు తనకు పింఛను ఇచ్చేందుకు సహకరించలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. తనకు ఒక కాలు సక్రమంగా పనిచేయనందున సరిగ్గా నడవలేకున్నానని తన జీవనం కష్టంగా ఉందని అధికారులకు మొరపెట్టుకుంది. ఇందుకు స్పందించి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి తప్పకుండా పింఛను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ రుణమాఫీ రాని రైతులు వారి పేర్లను తమ దృష్టికి తేవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రైతులకు బాండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాంకు అధికారులు రుణమాఫీకి సహకరించడంలేదని రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు. తహసీల్దారు పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ, సబ్సిడీ రుణాలు, చంద్రన్న బీమా, పసుపుకుంకుమ వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అలా నిర్మించుకోని రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు తొలగిస్తామని హెచ్చరించారు. వెలుగు ఏపీఎం శ్రీహరి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సర్పంచులు సుమలత, చందాపార్వతి, ఎంపీటీసీలు పద్మావతమ్మ, జ్ఞానమ్మ, డ్వాక్రా మహిళలకు చెక్కులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాందాసు, ఈవోపీఆర్డీ వెంకటసుబ్బారెడ్డి, ఏఈవో సంతోషిణి, పశువైద్య అధికారులు గీతాప్రియ, శిరీష, లక్షుమయ్య, మండల తెలుగుయువత అధ్యక్షుడు నారపురెడ్డి, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు వీరశేఖర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సుదర్శన్, బీసీసెల్ అధ్యక్షుడు నాగరాజు, టీడీపీ నాయకులు వీరశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న షంషాద్‌బేగం

మహిళల ఆత్మగౌరవం కాపాడుదాం

మైదుకూరు రూరల్, జనవరి 3 : గ్రామంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించి, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుదామని మైదుకూరు తహసీల్దార్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలో జీ.వి.సత్రంలో చెత్త నుంచి సంపదను తీసే డంపింగ్ యార్డు వద్ద బుధవారం ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ జన్మభూమి ఐదవ విడత కార్యక్రమం ఇక్కడ పెట్టడానికి కారణం ఇక్కడకు వచ్చిన కొంత మంది అయినా తడి, పొడి చెత్తల ఆవశ్యకత గురించి తెలుసుకుంటారనే ఉద్దేశ్యంతోనే అని తెలియచేశారు. మన ఇంటి నుంచి బయట పారవేసే వ్యర్థాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయశాఖ అధికారి లక్ష్మణ్‌కుమార్ సేంద్రీయ ఎరువులు, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాల గురించి తెలియచేశారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తడి,పొడి చెత్త నుంచి సంపదను తీయవచ్చుని తెలిపారు. పంచాయతీలోని గ్రామస్తులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సేకరించే వాహనాలలో లేదా డస్ట్‌బిన్‌లలో మాత్రమే వేయాలని తెలిపారు. దేవాదాయశాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. మద్యాహ్నం నుంచి 50ఎళ్ల నిండిన వృద్ధుల చేత స్లో వాక్, విద్యార్థులతో ఆట, పాటలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో జిల్లా టీ.డీ.పీ కార్యదర్శి షేక్.సలీంబాష, ఇన్‌చార్జ్ ఎం.పీ.డీ.ఓ రామానుజం, మండల విద్యాశాఖ అధికారిణి పద్మలత, ఫారెస్ట్ బీట్ అధికారి మనుసుచరిత, హౌసింగ్ అధికారి శ్రీను, సర్పంచ్ షేక్.షంషాద్‌బేగం, చిన్‌రెడ్డి.లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలను ప్రసవించిన మహిళకు బేబి కిట్ అందిస్తున్న తహసీల్దార్

'ప్రభుత్వ ప్రచారం కోసమే జన్మభూమి'

పోరుమామిళ్ల, జనవరి 3 : ప్రభుత్వం చేపట్టిన మా ఊరు - జన్మభూమి కార్యక్రమంతో ప్రజలకు ఒరిగిందేమీలేదని, కేవలం ప్రభుత్వం ప్రచారం కోసం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తూ మమ అనిపించుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అక్కలరెడ్డిపల్లె, దమ్మనపల్లె పంచాయతీల్లో మాఊరు జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో 450 పెన్షన్లు నమోదు అయితే ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదన్నారు. అక్కలరెడ్డిపల్లెలో 11మందికి మాత్రమే రేషన్‌కార్డులు ఇచ్చారన్నారు. అనంతరం రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రజలను చైతన్యవంతం చేసి మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు కృషి చేసిన మాజీ ఎంపీటీసీ బాలగురివిరెడ్డి, టీడీపీ నాయకులు జయరాంగౌడ్‌లను సన్మానించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. దమ్మనపల్లెలో తహసీల్దార్ శేషారాంసింగ్ చంద్రన్నకానుకలను, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి, వ్యవసాయాధికారి రామాంజులరెడ్డి, సీడీపీఓ హైమావతి, దమ్మనపల్లె సర్పంచ్ సోమిశెట్టి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అక్కలరెడ్డిపల్లెలో రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

ఘనంగా పూలే జయంతి వేడుకలు



జమ్మలమడుగు, జనవరి 3: నగర పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు, న్యాయవాది సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మోదీ ఫొటో లేకపోవడం బాధాకరం

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం ముద్రించి పంపిణీ చేస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కరపత్రంలో దేశప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడం బాధాకరమని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రాఘవేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4041 పట్టణాల్లో పరిశుభ్రతను పరిశీలించి ర్యాంకులు ఇచ్చేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2018ని ప్రవేశపెట్టిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన కరపత్రంలో మాత్రం మోదీ ఫొటో పెట్టరని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకూడదన్నారు. సమావేశంలో బీజేవైఎం నాయకులు సురేష్, గౌరీశంకర్‌లు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

జమ్మలమడుగు రూరల్, జనవరి 3 : ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేటట్లు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి పి.ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని 3, 4 వార్డులకు సంబంధించి 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడుతూ జమ్మలమడుగులో ఇన్‌కంట్యాక్స్ కట్టేవారు సైతం తెల్లకార్డు తీసుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీ చేసిన తర్వాత బాగా అభివృద్ధి చెందిందన్నారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాలు, రైతులకు పనిముట్లు, ప్రజలకు వైద్యం, ఆరోగ్యశ్రీ, ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి బాలింతలకు, గర్భవతులకు, పిల్లలకు ప్రభుత్వ పథకాలు అందేటట్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించాలన్నారు. ప్రస్తుతం రైతులకు ఆందోళన తప్పిందన్నారు. ప్రతిఒక్కరూ శుభ్రంగా ఉండాలని, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. ఫిబ్రవరి నెలలో తమ ట్రస్టు కింద 9, 10 తరగతుల విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్ అందజేస్తామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకను వేదికపై లబ్ధిదారులకు అందజేశారు. జమ్మలమడుగులో మీసేవా కేంద్రాల్లో ఆధార్‌కు సంబంధించి రెండు నెలలుగా పనిచేయడంలేదని జన్మభూమి కార్యక్రమం సభలో ప్రజలు అధికారులకు చెప్పలేక గుసగుసలాడారు. ఇప్పటికైనా జమ్మలమడుగు ఆర్డీవో తనిఖీలు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, చైర్‌పర్సన్ తులసి, కమిషనర్ లక్ష్మిరాజ్యం, హెడ్మాస్టర్ వేదవతి, డాక్టర్ సుజాత, డీఈ వేణుగోపాల్, ఆర్ఐ వరదకిశోర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

సంక్షిప్తం



ఆదమరిస్తే ఆస్పత్రికే

జమ్మలమడుగు రూరల్, జనవరి 3: జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండు నాన్‌స్టాప్ బస్సులు ప్రొద్దుటూరువైపు వెళ్లే మలుపులో డ్రైనేజీ కాలువ నిండిదుర్గంధం వెలజల్లుతోందని. కాలువపై కప్పురాళ్లు లేవు. కాలువ నిండి వ్యర్థపదార్థాలు రోడ్డు పైకి వచ్చాయి. స్థానికులు మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి తెలిపినా సమస్య పరిష్కారం కాలేదని, వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదం జరిగి ఆస్పత్రికి వెళ్లాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మహిళలకు స్ఫూర్తి సావిత్రిబాయి పూలే

జమ్మలమడుగు రూరల్, జనవరి 3 : ఉపాధ్యాయ వృత్తిలో మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా నిలిచిందని బీసీ మహాసభ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బడిగించల చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని విజ్ఞాన్ స్కూలులో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఆచారి, కంబం చిన్న రమణయ్య, పాములేటి, సుబ్రమణ్యం, శంకరయ్య, ప్రదీప్ పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

జమ్మలమడుగు, జనవరి 3: ఈ నెల 13వ తేదీ సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా శనివారం ముగ్గుల పోటీలు కన్నెలూరులో నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామానికి చెందని నిర్వాహకులు తెలిపారు. వంటల పోటీలు, మ్యూజికల్ చైర్స్, వెల్‌బేబీషో, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 10వ తేదీ లోపు ప్రాథమిక పాఠశాల, కన్నెలూరులో పేర్లు నమోదు చేసుకోవాలని సంబందిత విధివిధానాలు, షరతులు కమిటీవారు తెలియజేస్తారన్నారు.

చిత్రావతి నదికి నీరు : మంత్రి హామీ



మంత్రి దేవినేనికి రామసుబ్బారెడ్డితో కలిసి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కొండాపురం, జనవరి 3: గండికోట నుంచి సీబీఆర్‌కు వెళ్తున్న నీటిని గొడ్డుమర్రి చెరువు నుంచి చిత్రావతి నదిలోకి విడుదల చేసేందుకు మంత్రి దేవినేని ఉమ హామీ ఇచ్చినట్లు చిత్రావతి నది పరివాహక ప్రాంతపు రైతులు తెలిపారు. వీరంతా పులివెందులలో బుధవారం శాసనమండలి విప్ రామసుబ్బారెడ్డితో కలిసి మంత్రిని కలిశారు. నీళ్ల లేక మండలంలోని చిత్రావతి నది పరివాహక ప్రాంతంలోని యనమలచింతల, బురుజుపల్లె, చవ్వనాగయ్యపల్లె, పొటిపాడు తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యంగా చీనీ చెట్లకు నీరందించి ఆదుకోవాలని మంత్రిని కోరారు. తక్షణమే మంత్రి స్పందించి 0.75 టియంసి ల నీటిని వారం రోజుల్లో చిత్రావతి నదిలోకి విడుదల చేసేందుకు అంగీకరించారని రైతులు తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ రెడ్డి, తిమ్మాపురం మాజీ సర్పంచ్ బాబు రెడ్డి, యనమల చింతల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న వివేకానందసేవా సంస్థ సభ్యులు

ఎర్రగుంట్ల, జనవరి 3: సేవే పరమార్థంగా భావించి స్వామి వివేకానంద సమాజసేవలో పాల్గొన్నారని కడప రామక్రిష్ణమఠం స్వామిజి సుక్రుతానంద పేర్కొన్నారు. ఎర్రగుంట్ల శ్రీ రామక్రిష్ణా సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. క్రీ.శే.కొత్తపు చైతన్యకుమార్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని అతని తల్లిదండ్రులు కె.రామ్మోహన్‌రెడ్డి, కళావతమ్మలు కూడా రక్తదానం చేశారు. 200 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 20 పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కడప రామక్రిష్ణ ఆశ్రమం స్వామిజీ సుక్రుతానంద, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర భాషాపోధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ స్వామిజి సమాజ శ్రేయస్సు దృష్టి పెట్టుకుని చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవే పరమార్థంగా భావించి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.

కాంట్రాక్టు కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

భారీ ర్యాలీ -బైఠాయింపు

ఎర్రగుంట్ల, జనవరి 3: ఏపీ జెన్‌కో, డిస్కం, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీయల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను భేషరతుగా పర్మనెంట్ చేయాలని ఆర్టీపీపీలో బుధవారం కాంట్రాక్టు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ ఆధ్వర్యంలో 15 రోజులుగా వారు ఆర్టీపీపీలో వివిధరూపాల్లో ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆర్టీపీపీలోని ఉద్యోగ యూనియన్లు ఏఐటీయూసీ, సీఐటీయూ, వైయస్ఆర్, 1535, పవర్ ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపారు. మహేశ్వరరెడి కొండయ్య, చౌడయ్య, రామక్రిష్ణారెడ్డి, పుల్లారెడ్డి, సుబ్బిరెడ్డి తదితరులు ప్రసంగించారు. భవిష్యత్తు కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని, ప్రభుత్వం దృష్టికి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరుతామన్నారు. కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ నారాయణ రెడ్డి, చీఫ్ కోఆర్డినేటర్ సాంబశివారెడ్డి, దేవగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్టీపీపీ న్యూగేటు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కాలనీ గేటు, ఫౌంటేన్ వద్ద నుంచి పవర్ ప్లాంటు గేటుకు చేరుకుంది. అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు.

ఇతర జిల్లాల వేరుశనగ కడపకు తరలింపు

- జిల్లాలో గోడౌన్లు లేక కొనుగోళ్లు బంద్
- ఆందోళనలో వేరుశనగ రైతులు

ప్రొద్దుటూరు పుట్టర్తి సర్కిల్, జనవరి 3: అనంతపురం, కర్నూలు జిల్లాలకు చెందిన వేరుశనగకాయలను కడప జిల్లాలోని వేర్‌హౌస్ గోడౌన్లలో నింపడంతో జిల్లాలోని వేరుశనగ కాయలను నిల్వ పెట్టడానికి ఖాళీలేక కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ అధికారులు నిలిపివేశారు. వేరుశనగ రైతులకు కనీస మద్దతు ధరను కల్పించడానికి మార్క్‌ఫెడ్ జిల్లాలో కడప, ఎర్రగుంట్ల, రాయచోటిలలో కొనుగోలు కేంద్రాలను తెరిచారు. క్వింటాళ్లు రూ.4,450తో రైతుల నుంచి కొనుగోళ్లు ప్రారంభించారు. వీటి నిల్వకు ప్రొద్దుటూరు కానపల్లెలోని స్టేట్‌వేర్‌హౌస్, గోడౌన్లను లీజుకు తీసుకున్నారు. ఇందులో జిల్లాలోని రైతుల నుంచి కొనుగోలు చేసిన 11,578 బస్తాల వేరుశనగ కాయలను నిల్వ చేశారు. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కొనుగోలు చేసిన 42,500 బస్తాలను జిల్లాకు తీసుకువచ్చి ఇక్కడ నిల్వ చేశారు. దీంతో జిల్లాలోని గోడౌన్లలో జాగా కరువైంది. దీంతో జిల్లాలోని వేరుశనగ సాగు రైతులు ఆందోళన చెందుతున్నారు. నవంబరులోనే వేరుశనగ పంట చేతికొచ్చినా ఇప్పటి వరకు అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

జేఎన్టీయూలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి

పులివెందుల టౌన్, జనవరి 3: జేఎన్టీయూలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషిచేస్తామని అనంతపురం జేఎన్టీయూ వైస్‌చాన్సెలర్ శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. బుధవారం జేఎన్టీయూ కళాశాలను తనిఖీ చేసి అధ్యాపకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావున ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే మంచి ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ప్రిన్సిపాల్ గోవిందరాజులు, వైస్‌ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగిన జన్మభూమి





పూలంగళ్ల సర్కిల్‌లో టీడీపీ నేతల సందడి వాతావరణం, కవాతు కర్రలతో ర్యాలీ నిర్వహిస్తున్న పులివెందుల వాసులు

పులివెందుల టౌన్, జనవరి 3: పులివెందులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరైన జన్మభూమి గ్రామసభ ప్రశాంతంగా సాగింది. బుధవారం మధ్యాహ్నం 2:30గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబురాకతో గ్రామసభ ప్రారంభమైంది. ముందుగా ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం నోడల్ అధికారి నాగన్న వార్డుకు సంబంధించిన అర్జీలను, సమస్యలను ముఖ్యమంత్రికి సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆర్థిక పరమైనవి, ఆర్థికేతర సమస్యలు ఏమేమి ఉన్నాయో పరిశీలించాలన్నారు. ఆర్థిక సమస్యలంటే రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు తదితరవి వస్తాయన్నారు. ఆర్థికేతర సమస్యలంటే ఎప్పటి నుంచో ఒకరి అధీనంలో సాగులో ఉన్న భూమి పట్టాకోసం, సర్టిఫికెట్ కోసం వచ్చిన దరఖాస్తులు వస్తాయన్నారు. ఈ రెండింటినీ ప్రత్యేకంగా అధికారులు ప్రభుత్వానికి పంపించాలన్నారు. ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం టెక్నాలజీ కూడా వాడుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీలో ప్రస్తుతం 2వేల పింఛన్లు వస్తున్నాయని, మరో 1600 మంజూరు చేయాలని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యంపై, గ్రామ పరిశుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు ఆనాడే అన్నారన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలమన్నారు. ఈ గ్రామసభలో ముఖ్యంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజానీకానికి సందేశమిస్తున్నామన్నారు.



ర్యాలీలో అభివాదం చేస్తూ సభకు బయలుదేరిన తూగుట్ల మధుసూదన్‌రెడ్డి

డ్వాక్రా సంఘాలు నేను ఏర్పాటు చేసినవేనన్నారు. వారి అభివృద్ధి కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ఇప్పటికే రెండు విడతలు రూ. 6వేలు వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. మరో రూ. 4వేలు త్వరలో జమచేస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి కింద మంజూరైన నిధుల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో చీనీ, దానిమ్మతోటల రైతులు సన్మానం చేశారు. చీనీతోటల రైతులు చీనీకాయలతోను, దానిమ్మతోటల రైతులు దానిమ్మకాయలతోను గజమాల చేసి ఆయనకు వేశారు. ఈ సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ నాగరాజు తన 2 ఎకరాల భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం ముఖ్యమంత్రికి అందించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ పేదల ఇళ్లస్థలాల కోసం ఇలా దాతలు ముందుకొచ్చి భూములు అప్పగిస్తే పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విలేకరులు ఇళ్లస్థలాలు ఇప్పించాలని కోరడంతో ఇళ్లస్థలాలు, ఇళ్లు ఇస్తామన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో 2వేల మంది యువకులతో పట్టణంలో ర్యాలీగా గ్రామసభకు తరలివెళ్లారు. పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాష, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు నల్లగారి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. దీంతో పట్టణంలో టీడీపీ నేతల సందడి వాతావరణం కన్పించింది. గ్రామసభలో టీడీపీ నాయకత్వ శిక్షణా శిబిర డైరెక్టర్ రామగోపాల్ రెడ్డి, పట్టణ సమస్యలపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, దేవినేని ఉమ, ఎమ్మెల్యేలు మేడా మల్లికార్జునరెడ్డి, జయరాములు, ఎమ్మెల్సీలు బీటెక్ రవి, రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, రమేష్‌రెడ్డి, వీరశివారెడ్డి, బ్రహ్మయ్య, పౌర సరఫరాల శాఖ ఛైర్మన్ లింగారెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి (వాసు), పుట్టా సుధాకర్‌యాదవ్, విశ్వనాథనాయుడు, కడప టీడీపీ నేత దుర్గాప్రసాద్, పీరయ్య, జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, జేడీఏ ఠాకూర్‌నాయక్, తహసీల్దార్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, ఆర్‌జేడీ ప్రతాప్‌రెడ్డి, డీటీసీ బసిరెడ్డి, డీఈఓ శైలజ, జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ, ఏఎస్పీ కృష్ణారావు, హేమాద్రిరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కొమ్మెర హరినాథ్, అన్నారెడ్డి ప్రసాదరెడ్డి, అన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి, పుచ్చాప్రసాదరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, ఖాసీం వల్లి, ఆలయ కమిటీ ఛైర్మన్లు ఉన్నతి కృష్ణారెడ్డి, గంగాధర్‌రెడ్డి, మహబూబ్‌బాష, భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గంలోని అభిమానులు, కార్యకర్తలు, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ అభిమానులు బైకు ర్యాలీ

పట్టణంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు పర్యటన సందర్భంగా బైకు ర్యాలీ చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచే మధ్యాహ్నం 1 గంట వరకు బైకు ర్యాలీ కడప రోడ్డు నుంచి, ఆర్టీసీ బస్టాండ్ పూలంగళ్ల మీదుగా పాత జూనియర్ కళాశాల సమీపంలోని నాలుగు రోడ్ల వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. బైకులకు టీడీపీ జండాలు ఏర్పాటుచేసుకుని పాల్గొన్నారు. మరికొందరు బైకులకు సైలెన్సర్లు తీసి పెద్దపెద్ద శబ్దాలు చేసుకుంటూ పట్టణంలో ప్రధాన వీధుల్లో తిరిగారు. వేంపల్లె, వేముల మండలాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు ఆర్టీసీ బస్టాండ్ నుంచి సభ స్థలం వరకు ర్యాలీగా వెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు పట్టణ శివార్లలో ఉన్న రింగురోడ్డు నుంచి ర్యాలీ చేపట్టారు. అభిమానులు, కార్యకర్తలు డప్పులతో చిందులేసుకుంటూ పట్టణ వీధుల గుండా సభాస్థలికి వెళ్లారు.



మరో వైపున బైకు ర్యాలీ

వేతనాలు ఇవ్వకుంటే పనులు చేయలేం

» పంచాయతీ సిబ్బంది మొర



వినతిపత్రం ద్వారా మొరపెట్టుకుంటున్న పంచాయతీ కార్మికులు

వేంపల్లె, జనవరి 3: ఆరు నెలలుగా వేతనాలు రాక ఇళ్లు గడవని పరిస్థితి ఉందని, వేతనాలు ఇవ్వకపోతే పనిచేయలేమని పంచాయతీ కార్మికులు మొరపెట్టుకున్నారు. మేజర్ పంచాయతీలో పనిచేసే నీటిసరఫరా, ఎలక్ట్రికల్, ఆఫీసు సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది బుధవారం పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మిప్రసన్నకుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆరు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వేతనాలు ఇవ్వాలని ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వడంలో జాప్యం చేస్తూ పోతే ఇక పనులు చేయలేమని, విధులను బహిష్కరిస్తామని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఇదే విషయాన్ని ఈఓ నాగభూషణంరెడ్డి దృష్టికి సిబ్బంది తీసుకెళ్లారు.

వెంటనే వేతనాలు ఇవ్వాలి : సర్పంచు

పంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి ఈఓ నాగభూషణంరెడ్డికి సూచించారు. పంచాయతీ కార్మికులు విధులు నిర్వహించలేమని మొరపెట్టుకున్న విషయాన్ని ఉపసర్పంచు మునీర్ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ఈఓకు ఫోన్ చేసి మాట్లాడారు. వేతనాలు ఇవ్వాలని ఆదేశించారు. నాలుగు నెలల వేతనం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈఓ తెలియజేశారు. వేతనాలు అడుగుతున్న సిబ్బంది పన్ను వసూళ్లలో కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఈఓ సిబ్బందికి సూచించారు.

జన్మభూమిలో విద్యపై అవగాహన సదస్సు

చక్రాయపేట, జనవరి 3 : 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమానికి ప్రతిరోజు 2గంటల నుంచి 5 గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రిన్సిపల్ శంకరయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటుచేశారు. గండికొవ్వూరు గ్రామంలో విద్యపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి తిరిగి గ్రామంలోని విద్యార్థులకు జన్మభూమి కార్యక్రమాలు, వాటి ఆచరణలతో పాటు వివిధ కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.



పులివెందుల సమస్యలపై సీఎంకు వినతిపత్రం అందిస్తున్న రామగోపాల్‌రెడ్డి

లింగాల సభలో నృత్యం చేసిన చిన్నారులతో ముఖ్యమంత్రి



ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

పెండ్లిమర్రి, జనవరి 3: సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా బుధవారం నందిమండలం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కళావతి సావిత్రీబాయిపూలే గొప్పతనాన్ని వివరించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మను సన్మానించారు.



మహిళా ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న హెచ్‌ఎం

సంక్షిప్తం

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



జేసీబీతో గుంతను పూడ్చుతున్న దృశ్యం

వల్లూరు, జనవరి 3: మండల పరిధిలోని జంగంపల్లె, పైడికాల్వ, మాచిరెడ్డిపల్లె, పాపాఘ్నినది వద్ద, అలాగే కొట్లూరు, పుష్పగిరి పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఇక మీదట ఇసుకను అక్రమంగా, దొంగతనంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నది పరివాహక ప్రాంతాల్లో జేసీబీలతో గుంతలు తీయించారు. వీటిని కూడా ఎవరైనా పూడ్చడానికి ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు పెట్టి, ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టుకు లేదా కలెక్టరుకు అప్పగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కి సికెదిన్నె విద్యార్థిని

సికెదిన్నె జనవరి 3: సైన్స్‌ఫేర్‌లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన సికెదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వనజ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ తెలిపారు. పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని రూపొందించిన వాటర్ లెవల్ ఇండికేటర్ అలారమ్ అంశం ద్వారా మోటార్ ద్వారా వాటర్ ట్యాంకులోకి వచ్చేనీరు ట్యాంకు నిండిన తరువాత వృథాగా పోవు సమయంలో అలారం మోగించడం ద్వారా నీటి వృథాను అరికట్టుట అనే అంశంలో విద్యార్థిని ప్రతిభకు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. విద్యార్థినికి సహకారం అందించిన ఉపాధ్యాయులు రామచంద్రయ్య, మురళీమోహన్, వెంకటసుబ్బయ్య, నాగిరెడ్డిలను విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాలెంమహేష్ బాబు, ఉపాధ్యాయులు రవికుమార్, సుబ్బరాయుడు, నజీమున్నిషా, రుద్రమూర్తియాదవ్ , కేదారనాద్, శ్రీధర్ మూర్తి, శైలజ, ప్రత్యూష, శ్రీలక్ష్మి, శోభారాణి, పద్మరాజు, సుబ్బరత్నమ్మ, శ్రీవాణి, హరి, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు
అందించడమే ప్రభుత్వ ధ్యేయం

కమలాపురం, జనవరి 3: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయమని ఎంపీపీ రోళ్ల సులేఖ, మండల పర్యవేక్షణాధికారి సోమసుందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నచెప్పలి, యల్లారెడ్డిపల్లె పంచాయతీల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేర్వేరుగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశ్యంతోనే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుతం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, పెన్షన్లు కూడా త్వరలోనే అందిస్తారన్నారు. చిన్నచెప్పలిలో తహశీల్దారు రామ్మోహన్ తో కూడిన బృందం, యల్లారెడ్డిపల్లెలో ఎంపీడీవో విజయభాస్కర్, మండల పర్యవేక్షణాధికారి సోమసుందరరెడ్డి బృందం వేర్వేరుగా గ్రామసభలు నిర్వహించారు. చిన్నచెప్పలిలో అభివృద్ధి పనుల విషయంలోనూ, పలు ప్రజా సమస్యలపై పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. యల్లారెడ్డిపల్లెలో పొదుపు సంఘం మహిళలు తమకు పసుపు కుంకుమ డబ్బులు అందలేదని ఫిర్యాదు చేశారు. యల్లారెడ్డిపల్లెలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ సులేఖ, సర్పంచ్ రాజేశ్వరి చేతుల మీదుగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. పశు వైద్య సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. చిన్నచెప్పలి సర్పంచ్ చిన్ని, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతంలో ఎంపీపీ, సర్పంచ్ తదితరులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం	9912317979
కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	6281076621
పెండ్లిమర్రి	9550811311
వీఎన్‌పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

రోడ్డు ప్రమాదంలో నలుగురిని కోల్పోవడం బాధాకరం

మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

పెండ్లిమర్రి జనవరి 3: నూతన సంవత్సరం రోజున రోడ్డు ప్రమాదంలో నలుగురిని కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి తెలిపారు. ఇందిరానగర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలను బుధవారం ఆయన పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి పది వేలు, గాయపడ్డ ఇద్దరి కుటుంబాలకు ఐదువేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట టీడీపీ నేతలు సింగం సుధాకర్‌రెడ్డి, ఎరుకులరెడ్డి, నాగరాజురెడ్డి, సూర్యప్రతాప్, సొగలపల్లె నాగసుబ్బారెడ్డి, తంగేడుపల్లె సుబ్బారెడ్డి, బాలగంగిరెడ్డి, చంద్రా, బ్రహ్మం, పంగా చంద్రశేకర్, రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.



మృతుల కుటుంబానికి నగదును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

ఎట్టకేలకు ఉపకార వేతనాలు మంజూరు

వల్లూరు, జనవరి 3: 2016-17కు సంబంధించిన ఉపకార వేతనాలు ఎట్టకేలకు మంజూరయ్యాయి. మొత్తం 1168 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 993 మందికి మంజూరైనట్లు ఏపీయం శైలజ తెలిపారు. ఇందులో భాగంగా వల్లూరుకు 223, ఆదినిమ్మాయపల్లె 37, దిగువపల్లె 73, పైడికాల్వ 80, పెద్దపుత్త 72, అంబవరం 29, గోటూరు 61, కొప్పోలు 64, కొట్లూరు 106, లేబాక 86, తోల్లగంగనపల్లె 58, తప్పెట్ల 59 మందికి మంజూరైనట్లు తెలిపారు. మిగతా వారికి కూడా కొన్ని ఆన్‌లైన్‌లో సమస్యలున్నాయని, మలివిడతలో అందేటట్లు చూస్తామని ఏపీయం శైలజ తెలిపారు.

సమాజ శ్రేయస్సుకు
ఆడ బిడ్డల ఆరోగ్యం ఎంతో ముఖ్యం

» కడప మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ.శివారెడ్డి

చెన్నూరు జనవరి 3: ఆడ బిడ్డల ఆరోగ్యం సమాజశ్రేయస్సుకు ఎంతో ముఖ్యమని కడప మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ.శివారెడ్డి అన్నారు. మండలంలోని బలసింగాయపల్లె గ్రామంలో బుధవారం జరిగిన రెండో రోజు జన్మభూమి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడారు. ప్రతి ఇల్లు ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అలాగే సమాజం అనాథ కాకుండా ఉండాలంటే ఆడబిడ్డలు ఉండాలన్నారు. కె.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు అయిన చంద్రబాబు పాలనలో ప్రతి గ్రామం ఆదర్శంగా మారాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్‌బీ, నోడల్ ఆఫీసర్ పెంచలయ్య, ఏఓ రమేష్‌రెడ్డి, ఈవోఆర్‌డీ పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పద్మావతి, ఎంఈవో కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరు బలసింగాయపల్లెలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ.శివారెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వల్లూరు, జనవరి 3: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం పైడికాల్వ గ్రామ పంచాయతీలో జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందజేస్తున్నారని పేర్కొన్నారు. డీఎల్‌పీవో అపూర్వసుందరి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి నివేదికలు చదివి వినిపించారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే దిగువపల్లెలో సర్పంచ్ హరికేశవరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు మహాలక్ష్మి, ఏడీ చంద్రశేఖర్, విద్య, వైద్య అంగన్‌వాడీ, సాక్షరభారత్, ఉపాధి, వెలుగు సిబ్బంది, జన్మభూమి కమిటీ సభ్యులు, పైడికాల్వ వాసు, కమలాకర్‌రెడ్డి, కిరణ్, ప్రజలు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పైడికాల్వ, దిగువపల్లె, వల్లూరు గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.



పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

మహిళల ఆత్మగౌరవానికి మరుగుదొడ్లు

సికెదిన్నె: మహిళల ఆత్మగౌరవం పెంచడం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం చేపడుతోందని జెడ్పీటీసీ వెంకటసుబ్బమ్మ తెలిపారు. మండలంలోని బుగ్గలపల్లె పంచాయతీ నాగిరెడ్డిపల్లె పాఠశాలలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

కార్యక్రమంలో ప్రత్యేకాధికారి చాన్‌బాషా, ఎంపీడీవో రాచంద్రారెడ్డి, డీటీ అనురాధ, ఎంఈవో నాగమునిరెడ్డి, ఇతర అధికారులు, టీడీపీ మండల ఇన్‌చార్జ్ టీవీ కృష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బాస్కరరెడ్డి, నాగేంద్ర, చలపతి, తదితరులు పాల్గొన్నారు.



గర్భవతులకు శ్రీమంతం నిర్వహిస్తున్న వెంకటసుబ్బమ్మ తదితరులు

సినిమా గ్రౌండ్

కమలాపురం	
ప్రదీప్	: హలో

చెన్నూరు	
కృష్ణ	: జవాన్